సెప్టెంబర్, 2018

# స్థానిక పాలన



## గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 01 సంచిక: 02 పేజీలు: 68




దృష్టి లోపాలను నివారిద్దాం- ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం




72వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15, 2018న టిఎస్ఐఆర్‌డి ఆధ్వర్యంలో రూపొందించబడిన ఇ-స్థానిక పాలన మాసపత్రికను ఆవిష్కరిస్తున్న టిఎస్ఐఆర్‌డి ముఖ్యకార్యనిర్వహణాధికారి శ్రీమతి పౌసమి బసు, ఐఏఎస్



టిఎస్ఐఆర్‌డిలో జరిగిన మహిళా కిసాన్ స్వసస్తీకరణ పర్యోజన్ శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న సెర్ప్ మరియు టిఎస్ఐఆర్‌డి ముఖ్యకార్యనిర్వహణాధికారి శ్రీమతి పౌసమి బసు, ఐఏఎస్



72వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టిఎస్ఐఆర్‌డిలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న టిఎస్ఐఆర్‌డి ముఖ్యకార్యనిర్వహణాధికారి శ్రీమతి పౌసమి బసు, ఐఏఎస్

# టి.ఎస్.ఐ.ఆర్.డి

**TSIRD**






సంపుటి : 01 సంచిక : 02

సెప్టెంబర్ 2018



ఎడిటర్

**పౌసమి బసు**, ఐ.ఏ.ఎస్.

సిఇఒ, టిఎస్ఐఆర్డి

ఎడిటోరియల్ బోర్డు

**ఇ.ఆర్. బి. నరేంద్రనాథ్ రావు**

**జి. జయపాల్‌రెడ్డి**

**ఇ.ఎస్. నాయక్**

**బి. శేషాద్రి**

**ఎస్. రామకృష్ణ**

**కె. మాధురి**

**జి.వాణి**

**డా॥ జి. ఆంజనేయులు**

**కె. యాదయ్య**

**ఎ.నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్, ఎడిటింగ్, డిజైనింగ్

**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, టిఎస్ఐఆర్డి మరియు నవతెలంగాణ ప్రింటర్స్ ప్రైవేట్ లిమిటెడ్**

హైదరాబాద్



Online Publications

**టిఎస్ఐఆర్డి**

రాజేంద్రనగర్

హైదరాబాద్ - 500 030

తెలంగాణ, ఇండియా.

ఫోన్ : 040 - 24018656

ఫ్యాక్స్ : 040 - 24017005

E-mail:editorsthanikapalana@gmail.com

Website: www.tsird.gov.in



ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికిగాని, టిఎస్ఐఆర్డికిగాని చెందినవిగా భావించనక్కరలేదు


# విషయ సూచిక


| | | |
|---|---|---|
| గ్రామీణాభివృద్ధి శిక్షణా కార్యక్రమాల నిర్వహణలో తెలంగాణ టి.యస్.ఐ.ఆర్.డి. కి జాతీయ స్థాయి అవార్డు | - | 5 |
| టిఎస్ఐఆర్డి లో 72వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వాహణ | - | 6 |
| కేరళ రాష్ట్ర వరద బాధితుల సహాయార్థం టి.ఎస్.ఐ.ఆర్.డి.లో "బ్యాక్ టు హోమ్ కిట్స్" | - | 7 |
| నూతన పంచాయతీ రాజ్ చట్టం - 2018 మరియు సెక్షన్ 113 ప్రకారం భూమి అభివృద్ధి మరియు లేఅవుట్ తయారు చేయుటకు నియమాలు | - | 8 |
| నూతన తెలంగాణ పంచాయతీరాజ్ చట్టము - 2018 మరియు ఇప్పటి వరకు ఉన్నటువంటి పంచాయతీరాజ్ చట్టం 1994 మధ్య వ్యత్యాసము - ముఖ్య మార్పులు | - | 12 |
| స్వచ్ఛతే పరమావధి | - | 13 |
| ప్రజా ఆర్థిక నిర్వాహణ వ్యవస్థ | - | 15 |
| ఫసల్ భీమా రైతులకు ధీమా ! | - | 16 |
| కేసిఆర్ కిట్ | - | 19 |
| పబ్లిక్ ఫైనాన్స్ మానేజ్‌మెంట్ సిస్టం | - | 21 |
| తెలంగాణ రైతన్నలకు పంట పెట్టుబడి సాయం "రైతుబంధు" | - | 25 |
| నూతన పంచాయతీ రాజ్ చట్టం మేరకు పంచాయతీ రాజ్ విధులు, బాధ్యతలు | - | 29 |
| శక్తి సంరక్షణ చేద్దాం - భవిష్యత్తరాలను కాపాడుదాం | - | 35 |
| జాతీయత - జాతీయ పతాకం | - | 40 |
| తెలంగాణ హరితహారం క్రింద మొక్కలు నాటుట మరియు నాటిన మొక్కలను సంరక్షించుకొనుటకు కొన్ని సూచనలు | - | 42 |
| తెలంగాణ గ్రామీణాభివృద్ధికి పెద్దపీట | - | 45 |
| మహిళ గ్రామ సభల ఆవశ్యకత | - | 47 |
| తెలంగాణ కంటి వెలుగు | - | 51 |
| పేదల ఆరోగ్య భీమా ఆయుష్మాన్ భారత్ | - | 53 |
| రైతు భీమా తెలంగాణ రైతన్నకు ధీమా | - | 55 |
| ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమం | - | 59 |
| బేర్‌ఫుట్ సాంకేతిక నిపుణుల వ్యవస్థ | - | 61 |

# ముందుమాట

వ్యవసాయాభివృద్ధి మరియు ఆరోగ్య పరిరక్షణ ఈ రెండు అంశాలు గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పనకు, పేదరిక నిర్మూలనకు చివరగా రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడటంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

ఈ మాసపు ఇ-స్థానిక పాలనలో “రైతు బంధు”, “రైతు భీమా” మరియు “కంటి వెలుగు” లాంటి విశిష్ట పథకాల గూర్చి వివరించడం జరిగింది.

కంటి వెలుగు పథకాన్ని 72వ స్వాతంత్ర్య దినం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ॥ చంద్రశేఖర్ రావు గారు మెదక్ జిల్లాలోని మల్లాపూర్ గ్రామమునందు ప్రాంరంభించారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్ధేశ్యం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి సాధారణ కంటి జబ్బుల పై అవగాహణ కల్పించడంతో పాటు నియంత్రణ చర్యలు చేపట్టడం, సకాలంలో చర్యలు చేపట్టడం ద్వారా తీవ్రమైన కంటి వ్యాధులను నివారించడం.

పర్యావరణం పై ఆధారపడకుండా పర్యావరణంతో కలిసి ముందుకుపోతే అనుకున్న అభివృద్ధి సాధించగలమని టి.ఎస్.ఐ.ఆర్.డి నమ్ముతూ ఉంది. తదనుగుణంగా ఈ సంచికలో ఇటువంటి వివిధ అంశాలు ప్రచురించడం జరిగింది. మున్ముందు కూడా గ్రామీణ ప్రాంతాలలో ఆచరించే మంచి పద్దతులను సేకరించి అందరి లాభం కోసం ప్రచురించాలని ఆశిస్తాను.

ఈ సంచికకు విషయాలు అందజేసి ప్రచురణకు సహకరించిన ప్రతి ఒక్కరికి అలాగే వివిధ అంశాలను క్రోడీకరించుటకు సహకరించిన అందరికి ధన్యవాదములు.

(పౌసమి బసు)

# గ్రామీణాభివృద్ధి శిక్షణా కార్యక్రమాల నిర్వహణలో తెలంగాణ టి.యస్.ఐ.ఆర్.డి. కి జాతీయ స్థాయి అవార్డు

కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ 2017–2018 వ సం॥లో వివిధ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థలకు అవార్డులు ప్రకటించింది. ఇందులో భాగంగా అత్యధిక శిక్షణా కార్యక్రమాలతో శిక్షణార్థులకు శిక్షణ అందజేసిన తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థకు ఉత్తమ అవార్డు ప్రకటించడం జరిగింది.

ఈ కార్యక్రమం జాతీయ స్థాయిలో ఈ నెల 11వ తేదీన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శిక్షణా కార్యక్రమాల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టి.యస్.ఐ.ఆర్.డి. ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీమతి పౌసమి బసు, ఐ.ఏ.యస్. గారికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు శ్రీ నరేంద్రసింగ్ తోమర్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది.




కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నరేంద్రసింగ్ తోమర్ వారి నుండి అవార్డు అందుకుంటున్న టి.యస్.ఐ.ఆర్.డి. ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీమతి పౌసమి బసు, ఐ.ఏ.యస్.



# టిఎస్ఐఆర్‌డి లో ఘనంగా 72వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వాహణ

తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టిఎస్ఐఆర్‌డి)లో 72వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. టిఎస్ఐఆర్‌డి ముఖ్య నిర్వాహణాధికారి శ్రీమతి పౌసమి బసు ఐఏఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీమతి పౌసమి బసు ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్యం సాధించుకొని 100 సంవత్సరాల చేరువలో ఉన్నామని గుర్తుచేశారు. టిఎస్ఐఆర్‌డి లో పనిచేసే సిబ్బంది శిక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచుకొని నూతనంగా సమర్థవంతంగా శిక్షణలను అందించుటకు కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా టిఎస్ఐఆర్‌డి తలపెట్టిన ప్లాస్టిక్ నిషేదం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్ళాలని పనిచేస్తున్న కార్యక్రమాన్ని పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని మంచి ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య పనిచేయుటకు వీలు కల్పించుకోవాలని సూచించారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా సంపూర్ణ పారిశుధ్యం సాధించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. అదే విధంగా ఎవరికి కెటాయించిన పనిని వారు ఎంతో ఇష్టంగా, నిబద్ధతతో పూర్తి చేయాలని అలా ప్రతి ఒక్కరు పని చేసినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధిలో ముందుకెళ్ళుందని చూసించారు.

అనంతరం ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ శ్రీ ఇ.ఆర్.బి.నరేంద్రనాథ్ రావు టిఎస్ఐఆర్‌డి తలపెట్టిన టిఎస్ఐఆర్‌డి లో భాగంగా మనం అనేక కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తున్నామని తెలియజేశారు. ఈ మధ్య కాలంలో మన ముఖ్య కార్యనిర్వాణాధికారి గారు అనేక నూతన సాంకేతిక కార్యక్రమాలను టిఎస్ఐఆర్‌డి లో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా వచ్చిన మార్పులను సాంకేతికతను ఆకళింపు జేసుకొని ప్రతి ఒక్క ఉద్యోగి ముందుకు పోవాలని ఈ సందర్భంగా సూచించారు.

అనంతరం టిఎస్ఐఆర్‌డి ప్రచరిస్తున్న స్థానిక పాలన మాస పత్రికను ఆన్‌లైన్ మాసపత్రిక(ఇ-స్థానిక పాలన) రూపంలో టిఎస్ఐఆర్‌డి ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీమతి పౌసమి బసు ఐ.ఏ.ఎస్. ప్రారంభించడం జరిగింది.

ఈ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో టిఎస్ఐఆర్‌డి డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి వాణి, డిప్యూటీ డైరెక్టర్ (ట్రైనింగ్) శ్రీ జి. జయపాల రెడ్డి, పరిపాలనాధికారి శ్రీ జి. ఆంజనేయులు, సెంటర్ హెడ్స్ శ్రీ ఇ.ఎస్.నాయక్, శ్రీ బి.శేషాద్రి, శ్రీమతి కుసుమ మాధురి, శ్రీ రామకృష్ణ, శ్రీ కె.యాదయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు ఇతర సిబ్బంది, పిల్లలు పాల్గొని విజయవంతం చేశారు.






# కేరళ రాష్ట్ర వరద బాధితుల సహాయార్థం టి.ఎస్.ఐ.ఆర్.డి.లో "బ్యాక్ టు హోమ్ కిట్స్"

కేరళ రాష్ట్రంలో ఇటీవల సంబంవించిన వరదల కారణంగా నిరాశ్రుతులైన వారిని ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టి.ఎస్.ఐ.ఆర్.డి) మరియు టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ విద్యార్థుల సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టి.ఎస్.ఐ.ఆర్.డి)లో ఒక వస్తు సమీకరణ కేంద్రము టి.ఎస్.ఐ.ఆర్.డి. ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీమతి పౌసమి బసు ఐ.ఏ.ఎస్. గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

టి.ఎస్.ఐ.ఆర్.డి. ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీమతి పౌసమి బసు ఐ.ఏ.ఎస్. వారు హైదరాబాద్ సమీపంలోని మహబూబ్ నగర్, కరీంనగర్, వరంగల్ (అర్బన్) యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, సంగారెడ్డి, నల్లగొండ జిల్లా కలెక్టర్లతో పాటు గ్రేటర్ హైదరాబాద్, వాణిజ్య పన్నుల శాఖ అబిడ్స్, సెర్ప్ మరియు ఇతర ప్రైవేటు సంస్థల అధికారులతో సంప్రదించి వారి ద్వారా పై జిల్లాల నుండి నిత్యవసర సామాగ్రిని సేకరించి ఒక "బ్యాక్ టు హోమ్" అనే కిట్‌ను తయారు చేయడం జరిగింది. ఈ విధంగా మొత్తం 5000 కిట్లు తయారు చేయడం జరిగింది. ఈ కిట్‌లో 5కేజీల బియ్యం, 2కేజీల కందిపప్పు, మందులు, దుస్తులు, తినుబండారాలు వంట సామాగ్రి మొదలగు 28 రకాల నిత్యవసర వస్తువులు ఉంచడం జరిగింది. ఈ విధంగా తయారు చేసిన 5000 కిట్లను ప్రత్యేక రవాణా సదుపాయం ద్వారా కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. అదే విధంగా అనంతరం ఇతరత్రా సేకరించిన వస్తువులను, సామాగ్రిని సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే వారిని సంప్రదించి రైల్వే పార్సిల్ ద్వారా కేరళ ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. ఈ మొత్తం కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించి విశేషంగా కృషి చేసిన కలెక్టర్లు శ్రీ రోనాల్డ్ రోస్ ఐ.ఏ.ఎస్. మహబూబ్ నగర్, శ్రీమతి అనితా రామచంద్రన్ ఐ.ఏ.ఎస్. యాదాద్రి భువనగిరి, అప్పటి వరంగల్(అర్బన్) కలెక్టర్ శ్రీమతి అమ్రాపాలి ఐ.ఏ.ఎస్., అప్పటి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ వాసం వెంకటేశ్వర్లు ఐ.ఏ.ఎస్., శ్రీ సురేంద్ర మోహన్ ఐ.ఏ.ఎస్. సూర్యాపేట, శ్రీ గౌరవ్ ఉప్పల్ ఐ.ఏ.ఎస్. నల్లగొండ జిల్లా వారికి అభినందనలు

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టి.ఎస్.ఐ.ఆర్.డి) తరపున సంస్థలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది తమ వంతుగా కొంత మొత్తం విరాళంగా సేకరించి కేరళ వరద బాధితుల సహాయార్థం అందించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టి.ఎస్.ఐ.ఆర్.డి)లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్నంతటిని టి.ఎస్.ఐ.ఆర్.డి. జాయింట్ డైరెక్టర్ శ్రీ బి. నరేంద్రనాథ్ రావు, పరిపాలనాధికారి శ్రీ డా॥ జి.అంజనేయులు పర్యవేక్షించగా టి.ఎస్.ఐ.ఆర్.డి. సెంటర్ హెడ్స్ మరియు ఇతర సిబ్బంది వివిధ జిల్లాల నుంచి వచ్చిన వాలంటర్లు వారి యొక్క సహాయ సహకారాలు అందించారు.

**ఇ.ఆర్.బి.నరేంద్రనాథ్ రావు**
జాయింట్ డైరెక్టర్, టి.ఎస్.ఐ.ఆర్.డి.








# నూతన పంచాయతీ రాజ్ చట్టం-2018 మరియు సెక్షన్ 113 ప్రకారము భూమి అభివృద్ధి మరియు లేఅవుట్ తయారు చేయుటకు నియమాలు

1. భవన నిర్మాణ స్థలముగా భూములను అమ్మునపుడు లే అవుట్ చేయుట మరియు వీధి లేక రోడ్డు ఏర్పాటు చేయుట యజమాని లేదా అభివృద్ధిదారుల (భవన నిర్మాణదారు) బాధ్యతగా ఉండవలెను.
2. భవన నిర్మాణ ప్రయోజనముల కొరకు అట్టి భూమి వినియోగించుటకు లేక అమ్ముటకై లేఅవుట్ చేయుటకు ఉద్దేశిస్తున్న ఏదైనా వ్యవసాయ భూమి యజమాని లేదా భవన నిర్మాణదారు, తెలంగాణ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనముల కొరకు మార్పిడి) చట్టము, 2006 క్రింద సమర్ధ ప్రాధికారి నుండి వ్యవసాయ భూమిని వ్యవసాయేతర వినియోగమునకు మార్పిడి చేసిన తరువాత మాత్రమే సాంకేతిక మంజూరు ప్రాధికారికి ఒక ప్రతిని సమర్పిస్తూ గ్రామపంచాయతీకి దరఖాస్తు చేసుకొనవలెను.
3. (ఎ). గ్రామపంచాయతీ, ప్రతిపాదన అందినప్పటి నుండి ఏడు దినములలోపుగా అట్టి ప్రతిపాదనలను, సాంకేతిక ఆమోదం కొరకు సాంకేతిక మంజూరు ప్రాధికారి సంస్థకు పంపించవలెను. అయితే గ్రామపంచాయతీ ఏడు దినముల లోపల ప్రతిపాదనను పంపుటకు విఫలమైన యెడల అది సాంకేతిక మంజూరు ప్రాధికారికి పంపినట్లుగా భావించబడవలెను.

   (బి). సాంకేతిక మంజూరీ ప్రాధికారి సంస్థ, ముప్ఫై (30) దినముల లోపల ఉమ్మడి స్థలము, రోడ్ల గ్రామపంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుటకు అదనంగా, లేఅవుట్‌లో చేపట్టవలసిన రోడ్లను వేయడం, మురుగు కాలువలు, త్రాగునీరు మరియు వీధి దీపములను సమకూర్చడం వంటి కార్యకలాపములను నిర్వర్తించుటకై ముప్ఫై (30) దినముల లోపల యజమాని మరియు భవన నిర్మాణ దారునికి తెలియజేయవలెను.

   (సి) యజమాని లేక భవన నిర్మాణ దారునిచే, ఖండము (బి)లో పేర్కొనినటువంటి వాటిని నెరవేర్చినట్లు సమర్పించబడిన పాటింపు లేఖపై సాంకేతిక మంజూరు ప్రాధికారి, ప్రతిపాదన లేఅవుట్ తనిఖీ చేయవలెను: మరియు

   (i) సదరు అవసరములన్నింటిని నెరవేర్చిన యెడల ముప్ఫై (30) దినముల లోపల తుది మంజూరు ఇవ్వవలెను. లేదా

   (ii) సదరు అవసరములను నెరవేర్చని పక్షములో ముప్ఫై (30) దినముల లోపల లేఅవుట్ దరఖాస్తును ముప్ఫై (30) దినముల లోపల తిరస్కరించవలెను. (డి) సాంకేతిక మంజూరీ ప్రాధికార సంస్థ నుండి ఏడు దినములలోపుగా అందిన సమాచారముపై,

**గ్రామపంచాయతీ :-**

   (i) ఆమోదమును ఇవ్వవలెను

   (ii) దరఖాస్తును తిరస్కరించిన విషయమును విహితపరచిన రీతిలో యజమాని లేదా స్వాధీన దారుకు తెలియ పరచవలెను.

4. ప్రభుత్వము, దరఖాస్తుల త్వరిత పరిష్కారము కొరకు వివిధ దశలలో లేఅవుట్ ఆమోదమునకై ఆన్‌లైన్ దరఖాస్తు మరియు కాలావధి సమయమును ఉద్దేశించు సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటు చేయవలెను.
5. సాంకేతిక మంజూరీ ప్రాధికార సంస్థ సంబంధిత అధికారులు, విహితపరచిన కాలావధిలోపుగా ఆమోదమును ఇచ్చుటలో విఫలమైనపుడు క్రమశిక్షణా చర్యకు గురి అగుదురు మరియు పదోన్నతి నిలిపి వేయడంతో పాటు విహితపరచబడినట్టి ఫెనాల్టీ విధించబడును.
6. గ్రామపంచాయతీ మంజూరీ చేసిన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావ్యవధి లోపల మంజూరైన లేఅవుట్ లన్నింటిని అమలు జరుపవలెను. మంజూరైన లేఅవుట్‌ను విహిత పరచబడినట్టి కాలావ్యవధి లోపల అమలు జరుపని యెడల, అవి చెల్లకుండా పోవును.

7. యజమాని లేక భవన నిర్మాణదారు అభివృద్ధి పనులను నిర్వర్తించుటకు పూచీకత్తుగా విక్రయించదగిన భూమిలో పదిహేను (15) శాతమును గ్రామపంచాయతీకి తనఖా పెట్టవలెను మరియు విహితపరచిన కాలావ్యవధిలో ఇతర షరతులను పాటించవలెను. ఆ విధంగా పాటించనిచో, తనఖా పెట్టబడిన ప్లాట్లను విక్రయించుటకు మరియు అభివృద్ధి పనులను పూర్తి చేయుట వలన ఆర్జించిన మొత్తమును వినియోగించుటకొనుటకు గ్రామపంచాయతీకి అధికారం కలిగిఉండును. అటువంటి సందర్భాలలో యజమాని లేదా భవన నిర్మాణ దారును బ్లాక్‌లిస్టులో పెట్టవలెను మరియు రాష్ట్ర మొత్తంలో ఏవైనా అభివృద్ధి పనులను చేపట్టులకు వారిని అనుమతించకూడదు.

8. భవన నిర్మాణ ప్రయోజనముల నిమిత్తం ఆమోదించబడిన లేఅవుట్ భాగము కానట్టి లేఅవుట్‌లోని ఏ భూభాగాన్ని భవన ఏ యజమాని లేదా భవన నిర్మాణదారుడు విక్రయించరాదు.
అయితే భవనం కలిగి ఉన్న గ్రామ కంఠములోని స్థలం ప్లాట్లకు ఇది వర్తించదు.

9. ఆమోదించబడిన లేఅవుట్‌లో ప్రజా ప్రయోజనం కొరకు నిర్ధారించి విడిగా ఉంచిన ఏదైనా భూ భాగమును భవన నిర్మాణ ప్రయోజనముల నిమిత్తం విక్రయించు యజమాని లేదా భవన నిర్మాణదారు, అభియోగము జరుపబడి మూడు (3) సం॥ల కాలావధి వరకు కారావాసంతో శిక్షింపబడును.

10. సాంకేతిక మంజూరీ ప్రాధికారి ఆమోదం లేకుండా ఏదైనా లేఅవుట్‌ను మంజూరు చేసినచో, ఈ చట్టపు 275వ పరిచ్ఛేదము క్రింద గ్రామపంచాయతీ దానిని రద్దుచేయుటకు పాత్రుడగును.

11. 2018 మార్చి ముప్పై ఒకటవ తేదీ నాటికి ఉన్నటువంటి అధికార మరియు అనధికార లేఅవుట్‌లకు సంబంధించి నిబంధనలు ఈ క్రింది విధముగా ఉన్నాయి.
(ఎ). ఈ చట్టము ప్రారంభమునకు ముందు గ్రామపంచాయతీలో ఉన్నటువంటి అన్ని లేఅవుట్లను ఈ చట్టము ప్రారంభమైన మూడు మాసముల లోపల గ్రామపంచాయతీ అధిసూచించవలెను, ప్రచురింపచేయవలెను.
(బి). ఉపగ్రహ మ్యాపులను అనుసరించి సంబంధిత సాంకేతిక మంజూరీ ప్రాధికార సంస్థ, స్థలమును భౌతికంగా తనిఖీ చేయవలెను మరియు లేఅవుట్‌ల వివిధ శ్రేణులను వర్గీకరించవలెను.
(సి). ఈ విషయములో చేయబడిన నియమములననుసరించి ప్రతి యొక శ్రేణిలోని తదుపరి చర్యను ఈ క్రింది విధంగా నిర్ధిష్టపరచవలెను.

| క్ర.స | శ్రేణి | చర్య |
|---|---|---|
| 1. | సమర్థ ప్రాధికారిచే ఆమోదించబడి, ఎటువంటి అతిక్రమణలు లేకుండా పనులు పూర్తయిన లేఅవుట్లు | భవన అనుమతులు ఇవ్వవచ్చును |
| 2. | ప్రాధికారిచే ఆమోదించబడి, పనులు ప్రారంభించబడని లేఅవుట్లు | నిర్ధేశిత సమయములోపల పనులు పూర్తి చేయుటకు అనుమతించవచ్చును |
| 3. | సమర్థ ప్రాధికారిచే ఆమోదించబడి, అయితే రెండు సంవత్సరములు ముగిసిన తరువాత గతించిన లేఅవుట్లు | నియమముల క్రింద పునరుద్ధరణకు పరిశీలించవచ్చును. |
| 4. | సమర్థ ప్రాధికారిచే ఆమోదించబడి, పనులు ప్రారంభించ బడి, పూర్తికాని మరియు అతిక్రమణలున్నట్లు కనుగొన్న లేఅవుట్లు | |
| | (ఎ) ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేయనివి | యజమాని/భవన నిర్మాణదారు వాటిని ఏర్పాటు చేయవలెను, విఫలమైనచో సంబంధితులు అంచనా వేసినట్లుగా అట్టి సౌకర్యాల ఖర్చుకు మూడు రెట్లు విలువను గ్రామపంచాయతీకి చెల్లించవలెను. |
| | (బి) రోడ్డు వెడల్పు లేక ఉమ్మడి స్థలములో అతిక్రమణ | అదే లేఅవుటులో రిజిష్టరు చేయని ప్లాట్ల నుండి ప్రత్యామ్నాయ భూమి ఏర్పాటు లేదా భూమి ఏర్పాటు చేయలేనిచో, ఆ భూమికి ఉన్న భూమి మార్కెటు విలువకు ఐదు రెట్లు విలువను గ్రామపంచాయతీకి చెల్లించవలెను. |
| 5. | అనధికార లేఅవుట్లపై పూర్తయిన పనులు | ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేయనిచో యజమాని లేదా భవన నిర్మాణదారు వాటిని ఏర్పాటు చేయవలెను. రోడ్డు లేదా ఉమ్మడి |

| | | |
|---|---|---|
| | | స్థలములోని అతిక్రమణకు అదే లేఅవుట్‌లో రిజిష్టరుచేయని ప్లాట్ల నుండి ప్రత్యామ్నాయ భూమిగా ఏర్పాటు. ఆ విధంగా భూమి ఏర్పాటు చేయలేనిచో, దానికి బదులుగా ఆ రోజున ఉన్న మార్కెట్ విలువకు పదిరెట్ల విలువను గ్రామపంచాయతీకి చెల్లించవలెను. |
| 6. | అనధికార లేఅవుట్లలో పనులు ప్రారంభించి, పూర్తికానివి. | ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేయనిచో యజమాని లేదా భవన నిర్మాణదారు వాటిని ఏర్పాటు చేయవలెను. రోడ్డు లేదా ఉమ్మడి స్థలములోని అతిక్రమణకు అదే లేఅవుట్‌లో రిజిష్టరుచేయని ప్లాట్ల నుండి ప్రత్యామ్నాయ భూమిని ఏర్పాటు చేయవలెను. ఆ విధంగా భూమి ఏర్పాటు చేయలేనిచో, దానికి బదులుగా ఆ రోజున ఉన్న మార్కెట్ విలువకు పదిరెట్ల విలువను గ్రామపంచాయతీకి చెల్లించవలెను. |
| 7. | సమర్ధ ప్రాధికారిచే మంజూరు చేయబడని మరియు పనులు ప్రారంభించని లేఅవుట్లు | క్రమబద్ధీకరించకూడదు. |

(డి). ఏదైనా లేఅవుటు క్రమబద్ధీకరణ, సంబంధిత సాంకేతిక మంజూరీ ప్రాధికార సంస్థచే మాత్రమే చేయబడవలెను.




**తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం -2018 మరియు సెక్షన్ 114 ప్రకారము భవన నిర్మాణ అనుమతులను ఆమోదించుట :-**

1. భవన నిర్మాణ స్థలములకు లేదా భవనము నిర్మాణం లేదా పునర్నిర్మాణములకు ఉపయోగించుటకు సంబంధించి, ఈ చట్టం క్రింద చేయబడిన ఏవైనా నియమములు లేదా ఉప విధుల నిబంధనల ప్రకారం తప్ప, గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పంచాయతీ పరిధిలోని భూమిలోని ఏ భాగమును భవన నిర్మాణమునకైన స్థలముగా ఉపయోగించరాదు, మరియు ఏ భవనమును నిర్మించరాదు లేక పునర్నిర్మించరాదు మరియు ప్రస్తుతమున్న భవనమునకు ఎటువంటి చేర్పులు లేక మార్పులు చేయరాదు.

2. ప్రభుత్వము, దరఖాస్తుల త్వరిత పరిష్కారము కొరకు వివిధ దశలలో భవన నిర్మాణ అనుమతులకై ఆన్‌లైన్ దరఖాస్తు మరియు కాలా వ్యవధి, సమయమును ఉద్దేశించు సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటు చేయవలెను.

3. దరఖాస్తు చేసిన తేదీ నుండి పదిహేను దినముల లోపల, దరఖాస్తుకు విహిత పరచబడినట్టి చెల్లదగిన అవసరమైన పత్రములన్నింటిని జతపరచినట్లయితే, భవన నిర్మాణ అనుమతులను మంజూరు చేయవలెను. 300చ॥ మీ స్థల విస్తీర్ణమునకు క్రింది అంతస్తుతో పాటు రెండు అంతస్తులతో 10 మీ. ఎత్తు వరకు మాత్రమే ఉన్న నివాస భవనములన్నింటికి గ్రామపంచాయతీ అనుమతించవలెను.

   అయితే, దరఖాస్తుతో పాటు సమర్పించబడిన పత్రములను పంచాయతీ కార్యదర్శి అవి అందిన ఇరవై నాలుగు గంటల లోపల తనిఖీ చేసి, అవసరమైన అన్ని పత్రములు సమర్పించబడినట్లుగా ధృవీకరించవలెను. అయితే, భవన నిర్మాణ దరఖాస్తుకు అవసరమైన పత్రములన్నింటిని జతపరచనట్లైతే, అట్టి దరఖాస్తుపై వ్రాతపూర్వకమైన కారణములను తెలియజేస్తూ విహితపరచినట్టి ఏడు దినముల లోపల దాని దరఖాస్తుదారునికి వాపసు చేయవలెను.

   అంతేకాక, పదిహేను దినముల లోపల దరఖాస్తుపూ కార్యనిర్వహణ ప్రాధికారి ఒక నిర్ణయం తీసుకొనకపోయిన యెడల, విహితపరచినట్టి రీతిలో చెల్లదగిన అన్ని పత్రములను సంబంధిత గ్రామపంచాయతీకి సమర్పించినచో ఆమోదం ఇచ్చినట్లుగా భావించబడవలెను.

4. ఉపపరిచ్ఛేదము (3)లో నిర్దిష్టపరచినవి కానట్టి ఇతర భవనముల అనుమతులన్ని సంబంధిత సాంకేతిక మంజూరీ ప్రాధికార సంస్థ ఇవ్వవలెను. అయితే సాంకేతిక మంజూరు ప్రాధికారికి ఒక ప్రతిని సమర్పిస్తూ అదే దానికి దరఖాస్తును విహిత పరచబడినట్టి ప్రతిరూపములో గ్రామపంచాయతీకి సమర్పించవలెను. గ్రామపంచాయతీ అవి అందిన ఏడు దినముల లోపల ప్రతిపాదనలను సాంకేతిక ఆమోదం నిమిత్తం సాంకేతిక మంజూరీ ప్రాధికారికి పంపవలెను. అయితే, గ్రామపంచాయతీ ఏడు దినముల లోపల ప్రతిపాదనను పంపుటలో విఫలమయినట్లయితే దానిని సాంకేతిక మంజూరీ ప్రాధికారికి పంపబడునట్లుగా భావించవలెను.

   అయితే, పదిహేను దినముల లోపల దరఖాస్తుపై ఒక నిర్ణయం తీసుకొనక పోయిన యెడల, విహితపరచినట్టి రీతిలో చెల్లదగిన అన్ని పత్రములను సంబంధిత సాంకేతిక మంజూరీ ప్రాధికార సంస్థకు సమర్పించినచో, ఆమోదము ఇచ్చినట్లుగా భావించవలెను.

5. ఆ ప్రాంతంలో భవన నిర్మాణ మరియు లేఅవుట్ల అనుమతికి సంబంధించి సాంకేతిక మంజూరీ ప్రాధికారిచే వసూలు చేయబడిన మొత్తములో, ప్రభుత్వము విహితపరచినట్టి ఒక భాగపు మొత్తమును సంబంధిత గ్రామపంచాయతీకి చెల్లించవలెను.

6. తెలంగాణ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనముల కొరకు మార్పిడి) చట్టము, 2006 క్రింద సమర్ధ ప్రాధికారిచే వ్యవసాయేతర వినియోగం కొరకు మార్పిడి చేయనట్టి ఏదేని భూభాగంలో ఎటువంటి భవన నిర్మాణమునకు అనుమతించరాదు. ఈ విషయంలో ఏదైనా అతిక్రమణను కనుగొన్నట్లయితే, గ్రామపంచాయతీ, ఈ చట్టము క్రింద చర్య తీసుకొనుటకు బాధ్యత వహించవలెను.

7. ఆమోదిత లేఅవుట్ల క్రిందికి రానటువంటి ఏ భూభాగమునకు ఎటువంటి భవన నిర్మాణ అనుమతినీయరాదు. అయితే ప్రభుత్వం, కొన్ని భవనములకు సాంకేతిక ఆమోదం నుండి మినహాయింపు నీయవచ్చును. అయితే ఇంకనూ, రహదారుల లేక ప్రధాన రోడ్లకు ఆనుకొని గ్రామకంఠము లేక క్షేత్ర భవనములు లేక పారిశ్రామిక మరియు నివాసేతర భవనములుగా అధిసూచించబడి ప్రస్తుతం పరిష్కరించబడిన ప్రాంతముల క్రిందకు వచ్చు భవనములు, గృహములను అవసరమైన లేఅవుట్ ఛార్జీలను చెల్లించుటకు లోబడి, ఆమోదిత లేఅవుటు నిబంధనల నుండి మినహాయించబడును.

8. గ్రామపంచాయతీ ప్రాంతంలో ఏదైనా అనధికార భవనము లేక అనుమతించబడిన భవన నిర్మాణ ప్లానులో ఏదైనా అతిక్రమణను కనుగొన్నచో లేక ఈ విషయంలో చేయబడిన ఏవైనా నియమములకు విరుద్ధంగా ఏదైనా అనుమతిని మంజూరు చేసినచో, 275వ పరిచ్ఛేదము క్రింద గ్రామపంచాయతీ దానిని రద్దు చేయుటకు బాధ్యత వహించవలెను.

**(నూతన పంచాయతీరాజ్ చట్టం, 2018 ననుసరించి లేఅవుట్ మరియు భవన నిర్మాణ నిబంధనలు జారీచేయబడనందున కొత్త నిబంధనలు వచ్చే వరకు చట్టంలో చర్చించని అంశాలకు పాత నిబంధనలే వర్తించును.)**

**– డా॥ జి. ఆంజనేయులు,**
పరిపాలనాధికారి, టిఎస్ఐఆర్డి

# నూతన తెలంగాణ పంచాయతీరాజ్ చట్టము - 2018 మరియు ఇప్పటి వరకు ఉన్నటువంటి పంచాయతీరాజ్ చట్టం 1994 మధ్య వ్యత్యాసము - ముఖ్య మార్పులు

**పంచాయతీరాజ్ చట్టం 1994**

**I. తీర్మాణములు - పరిచ్ఛేదము - 38**

- తీర్మాణములు అధ్యక్షుడి సంతకము, అధ్యక్షుడు వ్రాయవలెను లేదా నిర్దేశించబడిన వ్యక్తి వ్రాయవలెను
- పరిచ్ఛేదము 246 ప్రకారము కార్యనిర్వహణాధికారి /మండల పరిషత్ అధికారి /ముఖ్యకార్యనిర్వహణాధికారి ద్వారా పంపబడిన తీర్మాణము రద్దు చేయు అధికారము ప్రభుత్వమునకు గలదు.
- తీర్మాణమును సస్పెండ్ చేయు అధికారము కలెక్టర్ గారికి కలదు

**II. గ్రామపంచాయతీ విధులు, బాధ్యతలు - పరిచ్ఛేదము - 45 / 46**

1. తప్పక చేయవలసిన విధులు (12)
2. చట్టబద్ధముగా చేయవలసినవి (27)

**పంచాయతీరాజ్ చట్టం 1994**

**III. పన్నులు - పరిచ్ఛేదము - 61 - స్వంతవనరులు - గ్రామపంచాయతీ నిధులు**

1. ఇంటిపన్ను, ప్రకటనల పన్ను
   - కొలగారము లేక కాటా రుసుము
   - ప్రత్యేక పన్నులు

**2. ఐచ్ఛికముగా విధించే పన్నులు:**

**3. గ్రాంటులు**

**4. కేటాయించు వనరులు (అసైన్ రెవిన్యూ)**

1. వృత్తి పన్ను
2. స్టాంపుడ్యూటీ పై సర్‌చార్జి
3. వినోదపు పన్ను
4. రెవిన్యూ వారు వసూలు చేయు నీటి తీరువా పన్ను
5. ఖనిజ వనరులపై సీనరేజు రుసుము
6. మెజిస్ట్రీరియల్ ఫైన్స్

**IV. గ్రామపంచాయతీ నిధి - పరిచ్ఛేదము - 74**

గ్రామపంచాయతీ నిధి నుండి చెక్కు ద్వారా డ్రా చేయు అధికారము సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి సంయుక్త సంతకముతో విత్ డ్రా చేయబడును.

**తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018**

**I. తీర్మాణములు -పరిచ్ఛేదము - 47**

- తీర్మాణములు పంచాయతీ కార్యదర్శి వ్రాయవలెను.
- హాజరు అయిన అందరు సభ్యులు / అధ్యక్షుడు సంతకము చేయవలెను
- తీర్మాణమును సస్పెండ్ చేయు అధికారము కలెక్టర్ గారికి కలదు

**II. గ్రామపంచాయతీ విధులు, బాధ్యతలు - పరిచ్ఛేదము - 52**

- గ్రామపంచాయతీ విధులు, బాధ్యతలు:

1. పారిశుద్ధ్యము సక్రమముగా
2. చెట్లు నాటుట నిర్వర్తించుట
3. వీధి దీపాల నిర్వహణ
4. పన్నులు పన్నేతరములు వసూలు

(4) చట్టములో అప్పగించిన విధులను నిర్వర్తించుటలో గ్రామపంచాయతీ విఫలమైనప్పుడు చట్టం నిబంధనల క్రింద గ్రామపంచాయతీ మొత్తము చర్యకు గురి అగును. (అనగా పూర్తి గ్రామపంచాయతీ కమిటీని రద్దు చేయు అధికారము ప్రభుత్వమునకు కలదు.

**విధులు:**

1. ప్రజాసౌకర్యాలు / ఆరోగ్యము
2. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక
3. సామాజిక ఆస్తుల పరిరక్షణ
4. సామాజిక సాధికారత (సోషల్ ఎంపవర్‌మెంట్)
5. రికార్డుల నిర్వహణ
6. జనన మరణముల మరియు వివాహముల రిజిస్ట్రేషన్
7. లేఅవుట్లు ఆమోదము భవనముల అనుమతులు

**తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018**

**III. పన్నులు - పరిచ్ఛేదము - 64**

1. ఇంటిపన్ను, ప్రకటనల పన్ను
   - కొలగారము లేక కాటా రుసుము
   - ప్రత్యేక పన్నులు
2. **ఐచ్ఛికముగా విధించే పన్నులు**
3. **గ్రాంటులు**

**4.కేటాయించు వనరులు (అసైన్‌రెవిన్యూ) మినహాయించబడినవి. అన్నియూ మినహాయించబడినవి.**

**IV. గ్రామపంచాయతీ నిధి - పరిచ్ఛేదము - 70**

గ్రామపంచాయతీ నిధి నుండి చెక్కు ద్వారా డ్రా చేయు అధికారము సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ సంయుక్త సంతకముతో విత్ డ్రా చేయబడును. మిగితా వివరాలు తరువాతి సంచికలో

**బి.లింబగిరిస్వామి**
డి.పి.ఓ (రి), ఎస్.ఆర్.పి,
సిడిపి&ఎ, టిఎస్ఐఆర్‌డి

ప్రకటనల పన్ను




# స్వచ్ఛతే పరమావధి

సులభరాసురక్షితరాఆత్మగౌరవం అనే నినాదంతో దేశంలోని ప్రతీ ఇంటింటికి మరుగుదొడ్డిని నిర్మించుకొని, వాడుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నాయి. ఒక్క అడుగు పరిశుభ్రత వైపు పయనిస్తూ స్వచ్ఛ భారత్‌ను నిర్మించుకోవాలని ప్రభుత్వాలు ప్రజలకు అవగాహనను కల్పిస్తూ బహిరంగ మలవిసర్జన లేని రాష్ట్రాలు, జిల్లాలు, గ్రామాలుగా తీర్చిదిద్దుతూ ముందుకు సాగుతున్నది. మరుగుదొడ్డి వాడకంతో గ్రామీణ, పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, ఆత్మగౌరవాన్ని కాపాడటం తద్వారా సంపూర్ణఆరోగ్య భారతావని నిర్మించడమే ధ్యేయంగా ప్రజలను సమాయత్తం చేస్తూబహిరంగ మలవిసర్జన లేని గ్రామాలుగా రూపుదిద్దు తున్నది. సాంఘీక దురాచారంగా మారిన బహిరంగ మలవిసర్జన గ్రామీణ ప్రజలకు శాపంగా మారి, పలు సమస్యలను సృష్టిస్తూ కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చే అమానవీయ సంఘటనలకు ఆలవాటుగా మారుతున్న సంఘటనలకు స్వస్తి పలకాలని ఇంటింటామరుగుదొడ్డి నిర్మించుకోవాలని, దాని ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రభుత్వాలు ప్రజలను కార్యోన్ముఖులనుచేస్తున్నాయి. మరుగుదొడ్డి వాడకం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ తద్వారా కలిగే అనర్ధాలను తగ్గిస్తూ ప్రతీ ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకొని, వాడుకోవాలని నగదు ప్రోత్సాహకాలను ఇస్తూ ప్రభుత్వం ప్రజలను ప్రోత్సహిస్తున్నది.

దేశానికి పట్టుకొమ్మలైన పల్లెల లోగిలిలో జీవన ప్రమాణాలు మెరుగుపరిచి, ఆత్మగౌరవాన్ని కాపాడాలన్న సదుద్దేశ్యంతో భారత ప్రభుత్వం 1986 లో కేంద్ర గ్రామీణ పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రజలే పారిశుద్ధ్య అవసరాన్ని గుర్తించి తగిన సమాచారాన్ని రూపొందించుకొని,మానవ వనరుల అభివృద్ధిని, సామర్ధ్యాన్ని పెంపొందించుకొనే విధంగా సంపూర్ణ పారిశుధ్య ఉద్యమాన్ని 1999 లో ప్రారంభించడం జరిగింది. తద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం కొరకు నగదు ప్రోత్సాహకాలను అందించడం జరుగుతున్నది. అనంతరం ఏప్రిల్ 2012 న నిర్మల్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం రూపొందించడం జరిగింది. గ్రామీణ ప్రజలందరికీ పారిశుధ్య కార్యక్రమాలను అమలు చేయడం, తద్వారా పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రజలందరికీ పారిశుధ్య సౌకర్యాన్ని త్వరితగతిన అందించి, నిర్మలమైన గ్రామాలను రూపొందించాలని నిర్మల్ భారత్ అభియాన్‌ను రూపొందించడం జరిగింది. ఇలా గత కొన్ని సంవత్సరాలుగా సంపూర్ణ పారిశుధ్యం వైపు దేశాన్ని మళ్ళించాలని, తద్వారా ఆరోగ్య భారతావని నిర్మించాలని కృషి చేస్తున్నా ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేక పోతున్నామని భావించిన మోదీ ప్రభుత్వం సంపూర్ణ పారిశుధ్య సౌకర్యాన్ని కల్పించి సంపూర్ణ స్వచ్ఛత దిశగా పయనించాలని అక్టోబర్ 2,2014న స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించడం జరిగింది. దేశంలో స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాలల్లో పారిశుధ్య కార్యక్రమాలను వేగవంతం చేసి గాంధీ 150 వ జన్మదినమైన అక్టోబర్ 2,2019 నాటికి స్వచ్ఛభారత్ ను సాకారం చేయాలని బహిరంగ మలవిసర్జన లేని రాష్ట్రాలుగా తీర్చిదిద్దాలని లక్ష్యాన్ని నిర్దేశించుకొన్నది.

స్వచ్ఛభారత్ సాకారంలో భాగంగా మొదటి మెట్టుగా భావించే వ్యక్తిగత కుటుంబ మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతూ ప్రజలను ప్రోత్సహిస్తున్నది. మరుగుదొడ్లు లేకపోవడం,బహిరంగ మల మూత్ర విసర్జన చేయడం తద్వారా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలపరిశుభ్రత లోపించి నీరు, ఆహారం కలుషితమయి అతిసారం, కలరా వంటి వ్యాధులు వ్యాపించి జనజీవనానికి భంగం కలిగిస్తూ అతలాకుతలం చేస్తున్నాయి. యునిసెఫ్ వారి అంచనాల ప్రకారం 2012 నాటికి దేశంలో సుమారు 626 మిలియన్ల మంది బహిరంగ మలవిసర్జన

చేస్తున్నారు. దేశ గ్రామీణ జనాభాలో 1981 నాటికి కేవలం ఒక్క శాతం మందికి మాత్రమే సంపూర్ణ పారిశుధ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేవి. 1991 నాటికి 11 శాతానికి, 2011నాటికి 22 శాతానికి పెరిగిందని అంచనా. ఇలాంటి పారిశుధ్య లేమిని రూపుమాపాలని స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమాన్ని రూపొందించిన ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం తో బహిరంగ మల విసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతూ స్వచ్ఛభారతం వైపు అడుగులు వేస్తున్నది. స్వచ్ఛభారత్ కార్యక్రమం ఆరంభం నుండి మే, 2017 నాటికి దేశ గ్రామీణ ప్రాంతాలల్లో పరిసరాల పరిశుభ్రత 42 శాతం నుండి 63 శాతానికి పెరిగిందని ఒక అంచనా. బహిరంగ మల విసర్జన రహితంగా మూడు రాష్ట్రాలను, 130 జిల్లాలను, లక్షా 90 వేల గ్రామాలను మే, 2017 నాటికి గుర్తించడం జరిగింది. అదేవిధంగా గ్రామీణ భారతంలో బహిరంగ మలవిసర్జన చేసే వారి సంఖ్య 550 మిలియన్ల నుంచి 350 మిలియన్లకు తగ్గిందని ఒక అంచనా. ఇటీవల వెలువడిన నివేదిక ప్రకారం దేశంలోని 230 జిల్లాల్లోని 2,73,755 గ్రామాలు బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగింది. ఇంకనూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలు, నగరాలుగా తీర్చిదిద్దడంలో అవిశ్రాంతంగా కృషి చేస్తూ,అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నాయి.

స్వచ్ఛభారత్ సాకారమే ధ్యేయంగా శ్రమిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరుగుదొడ్ల నిర్మాణమే కాకుండా ఘన,ద్రవ వ్యర్థాలను నిర్వహించడం, గ్రామాలు,పట్టణాలలో బహిరంగ మలవిసర్జన నిరోధించిపరిశుభ్రంగా ఉంచడం, శుభ్రత స్థాయిని పెంచడమే ధ్యేయంగా పలు కార్యక్రమాలను రూపొందిస్తున్నది. సుస్థిర పారిశుధ్య పద్ధతులను అనుసరించడం, ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించి ప్రజలను చైతన్య పరచడం, పర్యావరణానికి అనుకూలమైన, సురక్షితమైన, సుస్థిరమైన తగిన సాంకేతికత మరియు తక్కువ ఖర్చుతో కూడిన పారిశుధ్య విధానాలను ప్రోత్సహించడమే ధ్యేయంగా రూపొందించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం లక్ష్యాన్ని చేరే దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నది. గ్రామీణ ప్రాంతాలల్లో మరుగుదొడ్ల నిర్మాణమే కాకుండా వాటిని వినియోగించుకొనేలా మానసికంగా సంసిద్ధులను చేయాలి. మరుగుదొడ్ల వాడకంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం అత్యంత ఆవశ్యకము. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలను జాగృత పరిచి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి గ్రామపంచాయతీలను సమాయత్తం చేయాలి. అందుకు కావలసిన తగిన సహాయ, సహకారాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు అందించాలి. గ్రామ సీమల్లో స్వచ్ఛతను రూపొందించే వేదికలుగా గ్రామపంచాయతీలు తయారుకావాలి. పారిశుధ్య నిర్వహణ అనేది గ్రామపంచాయతీల ప్రధాన కర్తవ్యం కనుక సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా తీర్చిదిద్దడానికి గ్రామ పంచాయతీలు నడుం బిగించాలి. అందులో భాగంగా ప్రధానమైన మరుగుదొడ్డి నిర్మాణం, వాడకం తప్పని సరిచేయాలి. మరుగుదొడ్డి నిర్మించుకోని కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందించే సహాయ సహకారాలు నిలిపివేసేలా తగిన ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించు కొని అమలుపరచాలి. గ్రామంలోని ప్రజలు సంఘటితమయి స్వీయ నియంత్రణ విధానాలు రూపొందించుకుని, అమలు పరుస్తూ స్వచ్ఛతకు బాటలు వేయాలి. అప్పుడే గ్రామాల్లో స్వచ్ఛత వెల్లివిరుస్తుంది. అభద్రత, అమానవీయ సంఘటనలకు ఆస్కారమే లేని గ్రామోభ్యుదయం నిర్మితమవుతుంది. పచ్చని లోగిల్లతో నిగనిగలాడే పల్లెలు స్వచ్ఛతతో కళకళలాడుతూ ఆరోగ్య భారతావనిని నిర్మించాలి అప్పుడే నిజమైన స్వచ్ఛభారతం సాక్షాత్కరిస్తుంది. సంపూర్ణ స్వచ్ఛభారత్ క్రతువులో విద్యార్థులు, యువత, విద్యాధికులు, ఉద్యోగులు ఒక్కరేమిటి ప్రతీ ఒక్కరూ పాల్గని స్వచ్ఛత వైపు పరుగెడుతూ, పరుగెత్తిస్తూ సంపూర్ణ స్వచ్ఛభారత్ ని నిర్మించడమే పరమావధి కావాలి. అప్పుడే అమానవీయ సంఘటన లకు కళ్ళెం పడుతూ సంపూర్ణ ఆరోగ్య భారతావని నిర్మితమవుతుంది.

**ఎ.శ్యామ్ కుమార్**
విస్తరణాధికారి (పి.ఆర్&ఆర్.డి),
వరంగల్ అర్బన్ జిల్లా.






# ప్రజా ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (PFMS)

కేంద్ర ప్రభుత్వం నుండి నిధుల అందుకుంటున్న ఏజెన్సీలు తప్పనిసరిగా ప్రజా ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (PFMS) వ్యవస్థ నమోదు అవ్వడం తప్పనిసరి. ప్రస్తుతం అన్ని ఏజెన్సీలు నమోదు ప్రారంభ దశ (PFMS)లో ఉన్నాయి

**పరిచయము:**

ప్రజా ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (PFMS) కొత్త పథకం కాదు. నిజానికి ఈ ప్రణాళిక పథకం, కేంద్రీయ ఆర్థిక కార్య ప్రణాళిక పర్యవేక్ష వ్యవస్థగా (CPFMS) ప్రణాళిక సంస్థ 2008-2009 మార్గ నిర్దేశకంగా ప్రారంభదశ 4 రాష్ట్రాలలో MP, Bihar, Punjab & Mizoram లలో ప్రధానంగా పథకాలను ప్రవేశపెట్టుటకు గాను MGNREGS, NRHM, SSA & PMSY అనుసంధి కేంద్ర మరియు రాష్ట్ర పథకాలను 12వ ప్రణాళికలో ప్రణాళిక సంఘము మరియు ఆర్థిక మంత్రిత్వ శాఖ జతచేయడం జరిగినది.

డిసెంబర్, 2013 యూనియన్ క్యాబినెట్ వారు దేశంలో విస్తృతంగా PFMS ను రాష్ట్ర పథకాలలో 4 సం॥లు అనగా 2017 వరకు అమలు చేయుటకు నిర్ణయించడమైనది.

నాలుగు అంచల విధి, విధానాలను PFMS సంస్థ నిర్వహణకు యోచించడమైనది. అవి ఈ క్రింది విధంగా ఉంటాయి.

1. ప్రాజెక్టు ప్రారంభ కమిటీ, పారాకాష్ట స్థాయిలో
2. కేంద్రీయ ప్రాజెక్టు నిర్వహణ వరకు కేంద్ర ఆధ్వర్యములో చేయుటకు
3. రాష్ట్ర ప్రాజెక్టు నిర్వహణ వరకు రాష్ట్ర స్థాయిలో
4. జిల్లా ప్రాజెక్టు నిర్వహణ వరకు జిల్లా స్థాయిలో

ఆర్థిక ప్రజా నిర్వహణ వ్యవస్థ (PFMS) ను Controler General & Accounts జనరల్ (CGA) వారు ఆర్థిక మంత్రిత్వ శాఖ వారి ఉత్తర్వులలో ఒక భాగంగా దేశంలో సంస్కరించడమైనది.

కేంద్రీయ జవాబుదారి పథకాల యొక్క ఖర్చు ఆర్థిక సంఘ విడుదల నిధులకు క్రమబద్ధీకరణ లక్ష్యంగా PFMS ను అమలు చేయడమైనది. PFMS యొక్క ప్రధాన ప్రయోజనాలు ఈ క్రింది విధంగా తెలియజేయడమైనది.

1. సులభతరంగా నిధుల బదలాయింపును పరిశీలించుట
2. కాగిత రహిత నిధుల బదలాయింపు మరియు పరిశీలన
3. కేంద్ర మరియు రాష్ట్ర నుండి విడుదలయిన నిధులు ఏజన్సీలలో వినియోగ నిజ నిర్ధారణ సమయ పరిశీలన
4. నిధుల యొక్క వినియోగము మరియు చివరి లబ్ధిదారుల వలరకు వినియోగ నిర్ధారణ
5. నిధుల వినియోగము, చెల్లింపులలో పారదర్శకత మరియు చెల్లింపుల విలంభన మరియు నిధుల లభ్యతను నియంత్రించ వచ్చును.

**శ్రీమతి జి.వాణి,** డిప్యూటీ డైరెక్టర్ (అకౌంట్స్)
**శ్రీ కె. అశోక్ కుమార్,** అకౌటెంట్
టి.ఎస్.ఐ.ఆర్.డి

# ఫసల్ భీమా రైతులకు ధీమా !




దేశంలో వ్యవసాయము జూదంగా మారి రైతుల జీవితాలకు, ప్రాణాలకు సంకటంగా మారి ఏటేటా వ్యవసాయరంగం నుండి వైదొలగే రైతుల సంఖ్య అధికమవుతోంది. రైతుకు,రైతు పండించే పంటకు భీమా లేక ధీమా కల్పించకలేక పోతోంది. దేశంలో వ్యవసాయమే జీవనాధారంగా 263 మిలియన్ ప్రజలు వ్యవసాయరంగంపై ఆధారపడి ఉన్నారు. పనిచేసే జనాభాలో 54.6 శాతం జనాభాకు వ్యవసాయ రంగవే మూలాధారం. దేశ జనాభాలో 2/3 వంతు ప్రజలకు వ్యవసాయ రంగమే ఆధారముకాగా, స్థూల జాతీయోత్పత్తిలో 18 శాతము వాటాను కలిగి ఉంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన వ్యవసాయరంగము రైతులజీవితాలకు నేటికి భరోసాను కల్పించలేకపోతున్నది. అయోమయం, జూదాన్ని తలపించే వ్యవసాయరంగము భవిష్యత్తును సమున్నతంగా నిలబెట్టడానికి తద్వారా రైతుల పంటలకు, జీవితాలకు కొంగొత్త ధీమాకల్పించడానికి ప్రభుత్వం పూనుకున్నది.

అతివృష్టి లేదంటే అనావృష్టి, అంతా సవ్యంగా ఉంటే మార్కెట్ మాయాజాలంలో రైతు బందీకావటం, చివరికి చేతికొచ్చిన పంట అకాల వర్షాలకు కడగండ్ల పాలయి కన్నీళ్ళు మిగల్చడం లాంటి చర్యల వలన అనిశ్చితి నెలకొని భరోసాను కల్పించక, వ్యవసాయ రంగాన్ని త్యజించడం జరుగుతున్నది. రైతులు వ్యవసాయ రంగము నుండి వైదొలగడం నిత్యకృత్యంగా మారి భవిష్యత్తుపై నీలినీడలు కమ్ము కొంటున్నాయి. ఇలాంటి అనిశ్చితి పరిస్థితిని భగ్నం చేయడానికి ప్రభుత్వం కారుచీకట్లో కాంతి పుంజంలా రైతుల పంటలకు సమగ్ర భీమా సౌకర్యం కల్పిస్తూ, ధీమాను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం జనవరి13, 2016 న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన (పిఎమ్ఎఫ్‌బివై) పేరుతో రైతులకు పంటల భీమా పథకమును ప్రారంభించింది. గత పంటలభీమా పథకములోని లోపాలను సవరిస్తూ రైతుల జీవితాలకు ధీమా కల్పించే విధంగా నూతన పథకమునకు శ్రీకారం చుట్టడం జరిగినది. అతివృష్టి,అనావృష్టి, అకాల వర్షాలు, కరువు వంటి వాటి నుండి రైతును ఆర్థిక అనిశ్చితి నుంచి బయటపడే విధంగా రూపొందించడం జరిగినది. రైతులకు తక్కువ ప్రీమియంతో ఎక్కువ భీమాను చెల్లిస్తూ, భారీగా ప్రభుత్వ భాగస్వామ్యంతో పథకంను ప్రవేశపెట్టడం జరిగినది.

కేంద్ర ప్రభుత్వము గతములో ప్రవేశపెట్టిన జాతీయ వ్యవసాయ భీమా పథకము, ఆధునీకరించినవ్యవసాయ భీమా పథకము లాంటి పథకముల ద్వారా కేవలం 4 శాతము రబీ పంట, 11 శాతము ఖరీఫ్ పంటకు మాత్రమే భీమా కల్పించడము జరిగింది. నేటికీ దేశంలోని చాలా మంది రైతులకు పంటలభీమా గురించి ప్రాథమిక సమాచారముపై అవగాహన లేకపోగా వాటిని సద్వినియోగము చేసుకోవడము కష్టతరముగా మారింది. దానికి తోడు పంటల భీమా పదకములోని లోపాలు, ప్రీమియం రేట్లు ఎక్కువగా ఉండడము, భీమా లెక్కింపు విధానము అశాస్త్రీయముగా ఉండడము, భీమా చెల్లింపులల్లో తీవ్రమైన జాప్యము లాంటి అభివృద్ధి నిరోధక చర్యల మూలాన గత పథకాలు పడకేసినాయి. పాత పథకాల్లోని అస్తవ్యస్త విధానాలను ఆసాంతం తొలగించి ఆధునిక, నూతన విధి విధానాలతో రైతుల జీవితాలకు బంగారు బాటలు వేసే విధంగా ఈ పథకం రూపొందించడం జరిగింది. గత



పథకముల యందు భీమా ప్రీమియం 14 శాతంకాగా, కొన్ని పంటలు,ప్రాంతాల ముప్పును బట్టి 57 శాతంగా ప్రీమియం చెల్లించాల్సి వచ్చేది. కానీ పరిహారము మాత్రము 50 శాతం పైబడి పంట నష్టపోతే మాత్రమే దక్కేది. ఇలా గతములో కేవలం 19.44 హెక్టార్ల పంట భూమిలో కేవలం 25 శాతం మాత్రమే పంటలకు భీమా చేయడం జరిగింది. ఇలా పంటల భీమా అన్నదాతకు అకాల నష్టాన్ని పూరించేదిగా కాకుండా అడ్డుపడేదిగా ఉండడముతో ఈ నూతన పథకమునకు అంకురార్పణ జరిగినది.

దేశములో 19,440 కోట్ల హెక్టార్ల పంట భూమి ఉండగా, కేవలం 37 శాతం భూములకే నీటిపారుదల వసతి కలదు. మిగతా 63 శాతం భూమికి వర్షాధారమే దిక్కు. వర్షాధారిత సాగుభూమి అధికంగా ఉండడం, ఏటేటా వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వ్యవసాయం ఎదుగుబదుగు లేక క్షీణదశకు దగ్గరవుతున్న తరుణంలో పంటల భీమాతో రైతు లోకంలో ఆశలు చిగురించే విధంగా నూతన పథకము మొగ్గతొడిగింది. నూతన ప్రదానమంత్రి ఫసల్ భీమా యోజన యందు రబీలో ఆహారపంటలు, నూనెగింజల పంటలకు పంటవిలువలో 1.5 శాతము ప్రీమియం కాగా, ఖరీఫ్ లో 2 శాతము ప్రీమియం చెల్లించ వలసి ఉంటుంది. కూరగాయలు, పండ్లు, పూలతోటలు మొదలగు ఉద్యానపంటలు మరియు ప్రత్తి, జనుము లాంటి వాణిజ్య పంటలకు ఏ కాలములోనైనా పంట విలువలో 5 శాతం ప్రీమియం చెల్లించ వలసి ఉంటుంది. భీమా సంస్థ మరియు ప్రభుత్వము నిర్ణయించిన ప్రీమియంలో రైతులు చెల్లించిన ప్రీమియం పోను మిగతా మొత్తమును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు సమానముగా భరించవలసి ఉంటుంది. నోటిఫై చేసిన ఏ పంట అయినా ప్రకృతి వైపరీత్యాలు, చీడ పీడల కారణంగా దెబ్బతిన్నప్పుడు రైతులకు భీమా, విత్త మద్దతు అందించడం, రైతుల ఆదాయాల్లో స్థిరత్వం సాధించడం ద్వారా వ్యవసాయంలోకొనసాగే విధంగా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, నవకల్పనలు,ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించే విధంగా రైతులను ప్రోత్సహించడం మరియు వ్యవసాయ రంగానికి పరపతి ప్రవాహం ఉండే విదంగా చూడాలనే ప్రధాన లక్ష్యాలుగా ఫసల్ భీమా యోజనను ప్రవేశపెట్టడం జరిగినది.

నూతన భీమా పథకము ప్రకారం రైతు నారుపోసి నష్టపోయినా, పంటవేసిన 15 రోజులకు నష్టం సంభవించినా, పొలంలోని పైరుకు నష్టం జరిగినా, కోత కోసిన తదనంతరం పంటకు నష్టం ఏర్పడినా, అతివృష్టి సంభవించి పంట ముంపుకు గురి అయినా, అనావృష్టి కారణంగా పంట వేయలేని పరిస్థితులుఏర్పడినా, ప్రకృతి ప్రకోపానికి గురి అయి పంట నష్టం సంభవించినా పంటకు కావలసిన దుక్కిదున్నిన ఖర్చులు నుండి మొదలుకొని అన్ని రకాల ఖర్చులకు భీమా వర్తించడం నూతన పంటల భీమా ప్రత్యేకత. గతములో 50 శాతము పంట నష్టపోతేనే పరిహారము నోచుకునేది కానీ నేడది 33 శాతము లేదా అంతకు తక్కువగా పంట నష్టము సంభవించినా భీమా పరిహారము లభించడము విశేషము. పంట నష్టముకు సంబంధించిన ప్రాథమిక



సమాచారము చేరగానే తొలుత 25 శాతము నష్ట పరిహారమును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరుగుతుంది. మిగిలిన నష్టపరిహారమును పూర్తి సమాచారము చేరగానే చెల్లించడం జరుగుతుంది. ఇలా పంట నష్టపరిహారములో సంభవించే జాప్యాన్ని నివారించడము, రైతుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి, ఆర్థిక భరోసా కల్పించే విధముగా నూతన పథకమును రూపొందించడం జరిగినది. నష్ట పరిహారమును ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము, రిమోట్ సెన్సింగ్ ఉపయోగించి శాస్త్రీయ బద్ధముగా, ఖచ్చితమైన విధానముతో లెక్కింపుచేసి జాప్యాన్ని నివారిస్తూ, అత్యంత త్వరగా పరిహారమును అందచేయడం జరుగుతుంది. అంతే కాకుండా స్మార్ట్‌ఫోన్‌లు, డ్రోన్‌లు వంటి వాటి సహాయముతో అధికారులు కానీ, రైతులు కానీ, ఎవరైనా పంటనష్టముకు సంబంధించిన ఫోటోలు పంపించినా పరిగణనలోకి తీసుకోవడము జరుగుతుంది. ఇలా విత్తు విత్తిన దగ్గర నుండి కోత కోసి పంట చేతికందే వరకు ఆసాంతం పంటనష్టము సంభవించినా పంటల భీమాను పొందే సదుపాయం కలదు. ఇలా సమగ్రమైన పంటల భీమా పథకము 2016 ఖరీఫ్ సీజన్ నుంచే అమలులోకి వచ్చింది. అందుకు గాను 17,600 కోట్లు ఖర్చు అవుతుందని ప్రభుత్వము అంచనా వేసింది. ఈ పథకాన్ని సం॥రంలో పంట విస్తీర్ణంలో 30 శాతంనకు వర్తింప చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకొని బడ్జెట్ లో తగు మొత్తం కేటాయించడం జరిగింది. ఇలా ఆధునిక సాంకేతికతో, పంటలకు ఆసాంతము సంపూర్తిగా భీమా కల్పిస్తూ దేశ రైతుల బ్రతుకులకు, భవిష్యత్‌కు భరోసానిస్తూ అమలులోకి వచ్చిన ఫసల్ భీమా ఆచరణలో వేసే అడుగులే ఫలితాలకు గీటురాయి. వ్యవసాయ రంగంలో సమగ్రమైన, ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందిస్తూ, శాస్త్రీయ విదానాలను అమలు చేస్తూ, పంటల ఉత్పత్తులు రైతులకు లాభదాయకంగా మార్చగలిగిన రోజే రైతు ఆనందంగా ఉంటాడని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ అభిప్రాయపడ్డట్లు, 2022 నాటికిదేశ రైతుల ఆదాయము రెట్టింపు అయ్యే విధముగా చేయాలని ప్రధాని మోదీ సంకల్పించినట్లు జరగాలంటే ఇలాంటి మరెన్నో నూతన పథకములు వ్యవసాయరంగ మనుగడకు, రైతుల ఆదాయ భద్రతకు, దేశ ఆహారభద్రతకు ఎంతో అవసరము. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ పథకమును సక్రమముగా అమలుచేస్తేనే రైతుల జీవితాలకు భీమా కల్పించడమే కాకుండా, దేశ అభివృద్ధికి దోహదపడుతుంది.

**ఎ.చక్రపాణి**
హన్మకొండ,
వరంగల్ అర్బన్ జిల్లా.



# గర్భిణీ స్త్రీలకు వరం

# కెసిఆర్ కిట్

**“అమ్మకు ఆత్మీయతతో - బిడ్డకు ప్రేమతో”**



**భా**రత దేశంలోనే నిత్య నూతనంగా ఏర్పడిన “తెలంగాణ” రాష్ట్రంలో మహిళల భద్రత, అభివృద్ధి, సంక్షేమం, మహిళా సాధికారత, మాత శిశు సంక్షేమము మొదలైన విషయాలలో మన రాష్ట్ర ప్రభుత్వ కృషి అనిర్వచనీయమైనదని ఘంటా పదంగా చెప్పవచ్చు. దీనికి షీ టీమ్స్, ఆరోగ్యలక్ష్మీ, కల్యాణ లక్ష్మి మరియు అంగన్‌వాడి కేంద్రాలలో సన్న బియ్యంతో అన్నం లాంటి మొదలైన కొన్ని పథకాలు అమలులో ప్రభుత్వము కనబరుస్తున్న నిబద్ధతయే దీనికి నిదర్శనం.

మహిళా శిశు సంక్షేమం కోసం కట్టుబడిన తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మాత శిశు మరణాలను తగ్గించి, పేద గర్భిణి స్త్రీలకు ఆర్థిక సహాయం అందించాలనే తపనతో గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ **‘కెసిఆర్ కిట్’** పథకాన్ని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జూన్-3, 2017 నాడు లాంచనంగా ప్రారంభించడం జరిగింది. అయితే జూన్-4, 2017న ఈ కార్యక్రమాన్ని అధికారికంగా అమలు జరుపబడింది.

ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని 7 ప్రభుత్వ బోధన ఆస్పత్రులలోను, 102 ప్రభుత్వ ఏరియా ఆస్పత్రులలోను మరియు 350 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అమలు చేస్తున్నారు.

**ముఖ్య ఉద్దేశాలు:**

- శిశు మరణాలను తగ్గించడము మరియు స్త్రీ భ్రూణ హత్యలను నివారించడము.
- ప్రభుత్వా ఆస్పత్రులలోనే కాన్పులు జరిగేలా ప్రోత్సహించడము (Institutional Deliveries)
- రాష్ట్రంలోనే పేద గర్భిణి స్త్రీలకు ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా సరియైన పోషకాహారాన్ని సమకూర్చడం.

ఈ పథకం లబ్ధి పొందాలనుకునే పేద గర్భిణి స్త్రీలందరు క్రమం తప్పకుండా ఆస్పత్రులను సందర్శించడం వలన వారికి గర్భదారణ సమయంలో సంభవించే సంక్లిష్ట సమస్యలను ముందుగా గుర్తించి వాటిని సకాలంలో పరిష్కారించడం ద్వారా మాత శిశు మరణాల రేటును గణనీయంగా తగ్గించవచ్చు తద్వారా ప్రభుత్వా ఆస్పత్రులలో కాన్పులను ప్రోత్సహించవచ్చు.

**అర్హతలు/లబ్దిదారులు:**

- ➢ ప్రభుత్వా ఆస్పత్రులలో బిడ్డలకు జన్మనిచ్చే గర్భిణి స్త్రీలు మాత్రమే అర్హులు.
- ➢ ఈ పథకం గరిష్టంగా రెండు కాన్పులకు మాత్రమే వర్తిస్తుంది.

**నిధుల కేటాయంపు:**

ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం మన రాష్ట్ర ప్రభుత్వం 605 కోట్ల రూపాయాలను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

**ఆర్థిక సహాయం:**

ఈ పథకం ద్వారా ప్రతి పేద గర్భిణి స్త్రీకి 12,000/- రూపాయల ఆర్థిక సహాయంగా మరియు రూ.2000/- విలువైన వస్తువులు కెసిఆర్ కిట్ రూపంలో అందించడం జరుగుంది. వారికి ఒకవేళ ఆడపిల్ల జన్మించినట్లయితే మరో రూ.1000/- అదనంగా అందచేస్తారు. ఈ నగదు బహుమతిని (రూ.12,000/-) నేరుగా





లబ్దిదారుల ఖాతాలోనికి 3 విడతలుగా అందజేస్తారు.

**మొదటి విడత:** ఆస్పత్రిలో పేరు నమోదు చేసుకొని కనీసం రెండు పరిక్షలు అయిన తరువాత మొదటి విడతగా రూ॥4000/- వారి ఖాతాలో జమ చేస్తారు.

**రెండవ విడత :** ప్రసవం అయిన తరువాత కెసిఆర్ కిట్ తో పాటుగా రూ॥4,000/-లను ఆమె ఖాతాలో జమ చేయడం జరుగుతుంది.

**ముడవ విడత :** పిల్లలకు టీకాలు వేయించే దశలో మిగిలిన రూ॥4,000/- వారి బ్యాంక్ ఖాతాలో బదిలి చేయడం జరుగుతుంది.

కెసిఆర్ కిట్‌లో నవజాతి శిశువుకు మూడు నెలల వరకు ఉపయోగపడే విధంగా ఈ క్రింది వస్తువులను కిట్ రూపంలో అందచేయడం జరుగుతుంది.

- తల్లి బిడ్డలకు ఉపయోగపడే సబ్బులు
- బేబి ఆయిల్
- టవల్స్ మరియు నాపికిన్స్
- దోమ తెర
- డైపర్స్
- పిల్లల దుస్తులు
- బేబి షాంపు
- తల్లికి చీరలు
- పిల్లలకు ఆటవస్తువులు
- చేతి సంచి

నిరుపేద గర్భిణి స్త్రీలకు ఇచ్చే ఈ ఆర్థిక సహాయం వారికి ఎంతో ఉపయోగపడుతుంది, ఎందుకంటే నిరుపేద స్త్రీలు వారి జీవన భృతికోసం గర్భదారణ సమయంలోను, ప్రసవము తరువాత కూడ పనులకు వెళ్తారు. దీని వలన వారు మరియు వారి పిల్లలు ఎన్నో రకాలైన ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి ఇబ్బందులను స్త్రీలు అధిగమించడానికి ఈ పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

**సిబ్బంది నియామకం:** ఈ పథకాన్ని స్థిరంగా అమలు చేయడం కోసం సినియర్ వైద్య అధికారులు మరియు జిల్లా అధికారులతో కూడిన ఒక ఉన్నత స్థాయి కమీటిని మరియు జిల్లా స్థాయి కమీటిలను ఏర్పాటు చేసారు.

అంతేకాక క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న సిబ్బందికి అవసరమైన సాంకేతిక నైపుణ్యంపై శిక్షణ కార్యక్రమానలను నిర్వహిస్తూ, ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయడానికి మరియు పర్యవేక్షణకు అవసరమైన సిబ్బందిని నియమించడానికి నిర్ణయించి వారి జీతబత్యాల కోసం ప్రతి సంవత్సరము 3.5 కోట్ల రూపాయాలను కేటాయించడం జరిగింది.

**నమోదు:** ఆసక్తి ఉన్న గర్భిణి స్త్రీలందరు వారి సమిప ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వారి పేరును నేరుగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పద్ధతి ద్వారా పేరును నమోదు చేసుకోనే అవకాశాన్ని కలిపిస్తూ ప్రభుత్వం ఒక అధికారిక పోర్టల్ కూడా ప్రవేశ పెట్టింది (kcrkit.telangana.gov.in), దీనికి ఆరోగ్య కేంద్రములో పని చేస్తున్న ఆరోగ్య సిబ్బంది వీరికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయడంలో సహకరిస్తారు.

ఈ పథకం ప్రవేశ పెట్టినప్పటి నుంచి ఇప్పటిదాకా సూమారుగా 1,23,955 లబ్ది దారులకు కెసిఆర్ కిట్‌ను అందచేసారు. అంతేకాక ఈ పథకం ప్రవేశ పెట్టినప్పటి నుంచి (జూన్ 2017 దాదాపుగా 5,29,800 మంది గర్భిణి స్త్రీలు వారి పేరును ప్రభుత్వ ఆస్పత్రులలో నమోదు చేసుకొని వైద్య సేవలు అందుకొంటున్నారు. వీరిలో 7,587 మంది గర్భిణి స్త్రీలు సంక్లిష్ట సమస్యలను ఎదుర్కొన్నటుగా గుర్తించి వారికి సకాలంలో అవసరమైన వైద్య సేవలను అందుకొన్నారు, ఈ గణంకాలే మాత శిశు సంక్షేమంపై మన ప్రభుత్వం యొక్క కృషిని తెలియజేస్తున్నాయి.

**"మాత శిశు సంక్షేమము సామాజిక భాధ్యత"**

**- ఎ. విజయలక్ష్మి,**
జె.ఆర్.పి,
సి.యం.ఆర్.ఐ-టిసిపార్డ్




# పబ్లిక్ ఫైనాన్స్ మానేజ్‌మెంట్ సిస్టం

పబ్లిక్ ఫైనాన్స్ మానేజ్‌మెంట్ సిస్టం (పి.ఎఫ్.ఎమ్. యస్) అను అంతర్జాల వ్యవస్థను మొదటి సారిగా ప్రయోగాత్మకంగా 2008-09 సంవత్సరములో కేంద్ర ఆర్థిక సంఘం ద్వార కేంద్ర ప్రభుత్వ పథకాలైన మహాత్మా గాంధి జాతీయ ఉపాధి హామీ పథకం, జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం, సర్వశిక్ష అభియాన్ మరియు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాల అమలు పర్యవేక్షణకొరకు, మధ్యప్రదేశ్, బిహార్, పంజాబ్ మరియు మిజోరామ్ అను నాలుగు రాష్ట్రాలలో ప్రారంభించబడింది.

ముందుగా కేంద్ర ప్రభుత్వ మంత్రాలయాలను మరియు ప్రభుత్వ శాఖలను అనుసంధానము చేసిన తరువాత ఈ అంతర్జాల వ్యవస్థను కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వ శాఖలను మరియు పథకాలను అమలు పరుచు సంస్థల ఆర్థిక వ్యవహాలను అనుసంధానము చేయుటకు గాను నిర్ణయించబడినది. ఇది ఒక పథకము మాదిరిగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ పథకాలలో బాగంగా దీనిని తీసుకున్నారు. ఈ పథకమును 12వ ఆర్థిక సంఘములో చేర్చబడినది.

అన్ని రాష్ట్రాలకు కూడా ఈ పథకమును, ఈ క్రింద వివరించిన పద్దతిలో, విస్తరించాలని 2013 సంవత్సరములో, కేంద్ర మంత్రివర్గము ఆమోధించింది.

1. ఈ పథకము అమలకు 1080 కోట్లకు మించకుండా ప్రభుత్వ లెక్కల కంట్రోలర్ (సి.జి.ఎ) ద్వార అమలు చేయాలి.

నాలుగు స్థాయిలలో ఈ పథకములను పర్యవేక్షణ కొరకు ప్రత్యేక విభాగాలను ఈ క్రింది విధముగా ఏర్పాటు చేయాలి.

➞ కేంద్ర స్థాయిలో పథకములను అమలు చేయుటకు అత్యున్నత స్థాయి కమిటి. (పి.ఐ.సి.)

➞ కేంద్ర స్థాయిలో కేంద్ర పథక యాజమాన్య కమిటీ (సి.పి.ఎమ్.యు)

➞ రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర పథక యాజమాన్య కమిటీ (యస్.పి.ఎమ్.యు)

→ జిల్లా స్థాయిలో జిల్లా పథక యాజమాన్య కమిటీ (డి.పి. ఎమ్.యు)

→ అన్ని స్థాయిలలో సిబ్బందిని కాంట్రాక్టు పద్దతిలోనియమించాలి.

దీనిని వినియోగించుట వలన కలుగు ఉపయోగాలు (ఉద్దేశ్యము)

కేంద్రమంత్రివర్గ సమావేశములు నిర్ణయించిన అంశాలు, ప్రభుత్వ శాఖలు తప్పనిసరిగా చేయవలసిన కార్యక్రమాలు ఈ క్రింది విధముగా ఉన్నాయి.

→ ప్రభుత్వ పథకాలను అమలు చేయు అతి క్రింది స్థాయి సంస్థలకు నిధుల వితరణ (విడుదల) విధానమును నమోదు చేయు ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షణ చేయగలగడం.

→ ప్రభుత్వ పథకాల నిధులను అందుకొను సంస్థల వివరాలను, రాష్ట్ర ఖజానాలో ఆ సంస్థలు నిర్వహించు ఖాతాలను కోర్ బ్యాంకింగ్ వ్యవస్థకు అనుసంధానము చేయడం కొరకు తగిన వేదిక గల అంతర్జాల వ్యవస్థను ఏర్పాటు చేయుట.

→ అన్ని రకాల ప్రభుత్వ పథకాలను, దేశములో వాటిని అమలు చేయు సంస్థలకు చేరు నిధుల వినియోగ వివరాలను నమోదు చేయుట, వాటి ఉద్దేశమును సమర్థవంతంగా అమలు చేయుటకుగాను, వాటిని విశ్లేషించుటకు, తద్వార మంచి నిర్ణయాలను తీసుకొనుటకు, ప్రభుత్వ పథకాల అమలులో జవాబుదారితనమును పెంచుటకు, తగిన సమాచారమును అందించుటకు.

→ ప్రజా ధనము వ్యయ నిర్వహణలో మరియు ఆర్థిక వ్యవస్థ నిర్వహణ ఫలితంగా, ప్రజా ధనం వ్యయంలో పారదర్శకతను మరియు ప్రభుత్వ పథకాలను ప్రజా ధన లభ్యత మరియు వినియోగము పై నిజసమయ సమాచారమును ప్రజలకు అందించుట ద్వార మంచి నగదు నిర్వహణ ఫలితాలను పొందుటకు.

→ ఈ విధానమును విస్తరించడం ద్వార, పథకాల అమలుకు మెరుగైన పర్యవేక్షణ, మరియు నిర్వహణ ద్వార నిధుల విడుదలలో జాప్యమును మరియు కొరతను తగ్గించడం వలన లబ్ధిదారులకు ప్రత్యక్షంగా (నేరుగా) చెల్లింపులు చేయుట, నిధుల వినియోగంలో గణనీయమైన పారదర్శకత, జవాబుదారి తనమును పెంచుతుంది. ఇది పరిపాలనలో పారదర్శకతను మెరుగు పర్చడానికి ముఖ్యమైన సాధనముగా ఉపయోగపడుతుంది.

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ఓ.యమ్.నెం. 49(7) పిఎఫ్-1 2014 తేది 02.12.2014 ద్వార ప్రభుత్వ నిధులు పొంది పథకాలు అమలు పరిచే ప్రతి ఒక్క సంస్థ లేక కార్యాలయము తప్పని సరిగా, నిధుల విడుదల మరియు వినియోగ వివరాలను అంతర్జాలము నమోదు చేయాల్సి ఉంటుంది. అవి ఏమనగా






**1. నిధుల విడుదల వివరాలు**

1 అంతర్జాలము ద్వార పి.ఎఫ్.ఎమ్.యెస్.లో సంస్థ వివరాల నమోదు (రిజిస్ట్రేషను)

2 అంతర్జాలము ద్వార వ్యయ యాజమాన్యము మరియు నిధుల వినియోగము

3 ఇందులో నమోదు కాబడిన సంస్థలకు అక్కౌంటింగు మాడ్యూలు

4 ఖజానా (ట్రెజరీ) మద్యవర్తిత్వము (అనుసంధానము)

5 పి.ఎఫ్.ఎమ్.యెస్. ద్వార పంచాయతీరాజ్ సంస్థల కు వచ్చు నిధుల మరియు వినియోగ వివరాలు

6 రాష్ట్ర పథకాల నిధుల పర్యవేక్షణ కొరకు కావలసిన యంత్రాంగము

7 ఇతర సంస్థలనుండి వచ్చు నిధుల పర్యవేక్షణ

**2. నేరుగా లబ్ధి చేకూర్చిన నిధుల పంపిణీ వివరాలు.**

1 నిధులు చెల్లింపు అధికారి ద్వార నేరుగా లబ్ధిదారునికి నిధుల బదిలీ.

2 సంస్థ నుండి నేరుగా లబ్ధిదారునికి నిధుల బదిలీ.

3 ఖజానా (ట్రెజరీ) నుండి నేరుగా లబ్ధిదారునికి నిధుల బదిలీ.

**3. బ్యాంకు సేవలతో సమన్వయము.**

1 కార్పోరేటు బ్యాంకుల సేవలు

2 భారతీయ తపాల శాఖల సేవలు.

3 భారత రిజర్వు బ్యాంకు సేవలు

4 జాతీయ గ్రామీణ వ్యవసాయాభివృద్ధి బ్యాంకు సేవలు (నాబార్డు) మరియు

5. సహకార బ్యాంకు సేవలు.

**4. చెల్లింపులు మరియు లెక్కల అధికారి (పి.ఏ.వొ) ద్వార జరిగే చెల్లింపులు మరియు నిధుల రాబడి వివరాలు అంతర్జాలము ద్వార చేయుట.**

1. ప్రోగ్రాము డివిజన్ మాడ్యూల్
2. డి.డి.వో మాడ్యూల్
3. పి.ఏ.వో మాడ్యూల్
4. పెన్షన్ మాడ్యూల్
5. భవిష్య నిధి మరియు హెచ్ ఆర్ మాడ్యూల్
6. ఆదాయము (రాబడి) మరియు పన్నులు మాడ్యూల్
7. వార్షిక ఆదాయ వ్యయముల పట్టికలు
8. నగదు విడుదల వివరముల నిర్వహణ
9. ఇతర శాఖలతో అనుసంధానము

**5. పన్నేతర ఆదాయ పోర్టల్ ఇతర శాఖల ప్రయత్నములు**

1. పి.ఎఫ్.ఎమ్.యెస్ యొక్క సామర్థ్యము యొక్క ప్రాచుర్యమును పెంపొందించుటకు, వేరు వేరు శాఖలు వారి వినియోగమునకు అనకూలముగా పి.ఎఫ్.ఎమ్.యెస్‌లో అనువైన మార్పులు చేయుటకు పి.ఎఫ్.ఎమ్.యెస్‌ను కోరినారు.

**6. దేశీయ వ్యవహార శాఖలో, విదేశి విరాళాలను తీసుకొను సంస్థలను, విదేశినియంత్రణ చట్టము ప్రకారము పర్యవేక్షణ చేయుటకు పి.ఎఫ్.ఎమ్.యెస్ ద్వార అనుసందానము చేయుట.**

**7. ప్రత్యక్ష పన్నుల బోర్డు తో పాన్ కార్డును క్రమబద్దీకరించుట.**

**8. వస్తు సేవల పన్నుల నెట్ వర్కును బ్యాంకు అక్కౌంటును క్రమబద్దీకరించుట.**

**ఈ పథకము అమలు విధానము**

ఈ కార్యక్రమమును వివిధ దశలలో అమలు పర్చుటకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ కార్యాచరణ సిద్ధం చేసింది. ఏ దే ని పథకం యొక్క నిధులను విడుదల చేయు సమయములో మరియు ఆ నిధులను వినియోగించు సమయములో పి.ఎఫ్.ఎమ్.యెస్. కార్యక్రమముతో అంతర్జాలము ద్వార పర్యవేక్షణ చేయుట.

ఈ కార్యక్రమమును దేశంలోని ప్రభుత్వ నిధులను వినియోగించు అన్ని సంస్థలను పి.ఎఫ్.ఎమ్.యెస్ లో తప్పని సరిగా నమోదుచేయమని కోరుట మరియు వారు ఖర్చులను, అడ్వాన్సులను మరియు నగదు బదిలీల వంటి పనులను పి.ఎఫ్.ఎమ్.యెస్ లో గల ఇ.ఏ.టి. మాడ్యూల్ లో నమోదుచేయుట ద్వార చెల్లింపు చేయమని కోరుట.

కేంద్ర ప్రభుత్వ నిధుల వ్యవహారములను చేయు విషయములో ఈ క్రింద వివరించిన కార్యచరణను తప్పని సరిగా అమలు చేయాలి.–

→ పథకాల అమలు చేయు సంస్థలన్నియు ఇ.ఏ.టి. మాడ్యూల్ లో నమోదుచేయుట

→ అన్ని రకాల పథకములను సంబందించిన సమాచారమును ఇ. ఏ. టి. మాడ్యూల్ లో నమోదుచేయుట

→ ప్రతి పథకమునకు సంబందించిన బడ్జెటు అంచనాలను పి.ఎఫ్.ఎమ్.యెస్ లో నమోదు చేయుట.

→ ప్రతి పథకమును అమలు చేయు సంస్థల స్థాయిలను గుర్తించుట.

→ ప్రతి పథకము యొక్క వ్యవస్తీకృతమైన పద్దతులను పి.ఎఫ్.ఎమ్.యెస్ కు అనుసంధానము చేయుట(జాతీయ ఉపాధి హామీ పథకము మరియు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన లాంటివి)

→ ఈ ప్రోగ్రామును ఉపయోగించుటలో శిక్షణను అందించుటకు కావలసిన శిక్షకులను నియమించుట

**9. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు కేంద్ర సహాయము అందించుటలో అనుసరించ వలసిన వ్యూహము.**

**రాష్ట్ర ప్రభుత్వము చేయవలసిన కార్యాచరణ**

→ రాష్ట్రములోని ఖజానా (ట్రెజరీ)లను పి.ఎఫ్.ఎమ్.యెస్ తో అను సంధానము చేయుట

→ రాష్ట్రములో ప్రభుత్వ పథకాలు అమలు చేయు కార్యాలయాలు, సంస్థలు అన్నిటిని పి.ఎఫ్.ఎమ్.యెస్ లో రిజిష్టరు చేయించుట. (రాష్ట్ర స్థాయి నుండి గ్రామస్థాయి వరకు)

→ రాష్ట్ర పథకాలను ఐంద్ర ప్రభుత్వ పథకాలలో తగిన వాటితో సమన్వయము చేయుట.

→ రాష్ట్ర భ్రుత్వ పథకాలను పి.ఎఫ్.ఎమ్.యెస్ వెబ్ సైటులో నిర్ధారించుట.

→ రాష్ట్ర పథకాలలో చేర్చిన అంశాలను నిర్ధారించడం.

→ రాష్ట్ర పథకాల అమలు స్థాయిలను గుర్తించి నిర్ణయించుట

→ పథకాల సంబందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను పి.ఎఫ్.ఎమ్.యెస్ తో అనుసంధానము చేయుట.

→ ఈ ప్రోగ్రామును ఉపయోగించుటలో శిక్షణను అందించుటకు కావలసిన శిక్షకులను నియమించుట

→ పి.ఎఫ్.ఎమ్.యెస్ ను అమలు చేయుటకు నిరంతర సహాయ సహకారాలు అందించుట.

**శ్రీరాముల శంకరయ్య**

విశ్రాంత డివిజనల్ పంచాయతీ అధికారి.

సీనియర్ రిసోర్స్ పర్సన్. టి.యస్.ఐ.ఆర్.డి



# తెలంగాణ రైతన్నలకు పంట పెట్టుబడి సాయం "రైతుబంధు"

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, పథకాలకు కొనసాగింపుగా భారతదేశ వ్యవసాయ చరిత్రలోనే సువర్ణక్షరములతో లిఖించదగిన మరియొక పథకము "రైతుబంధు" రైతన్నలకు అండగా, అన్నదాతలకు భరోసాగా ప్రవేశపెట్టిన తెలంగాణ రైతులకు పంట పెట్టుబడి సాయం అనేది గౌ॥ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ చంద్రశేఖర్ రావు గారి ఆలోచనలో రూపుదిద్దుకున్న మరియొక అపురూపమైన, అద్భుతమైన పథకం.

సాధారణంగా రైతులు గ్రామాలలో నివసించే భూస్వాములు, వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి ఋణాములు తీసుకొని వ్యవసాయ పెట్టుబడిగా వాడుకోవడం వలన వారు వడ్డీ వ్యాపారస్థులు వసూలు చేసే అధిక వడ్డీ అనే చట్రంలో చిక్కుకొని దాని నుండి బయటకు రాలేక పోడటంతో, కొంత మంది రైతులు ఆత్మహత్యలు వంటి అనాలోచాత చర్యలకు పాల్పడుచున్నారు. వీటికి తోడు గృహ అవసరాలకు, వివాహములు, ఆరోగ్య ఖర్చులు వంటివి కూడా తోడై వారు ఈ అధిక వడ్డీల బారిన పడుతున్నారు. వీటి నుండి రైతులను కాపాడే ప్రధానోద్దేశ్యముతో రూపొంధించిన పథకము పంట పెట్టుబడి సాయం " రైతుబంధు".

ఈ పథకము ద్వారా భూమి ఉన్న ప్రతీ రైతుకు ఎకరానికి ఒక సంవత్సరానికి రూ. 8000 చొప్పున పంట పెట్టుబడిని ఖరీఫ్, రబీ సీజనులకు ప్రభుత్వమే రైతులకు సమకూర్చుతుంది. అనగా ఒక సీజనుకు రూ.4000 అందించబడుతుంది. ఈ పథకానికి అయ్యే ఖర్చు 2018-19 సం॥ రానికి గాను 12,000 కోట్ల రూపాయలు బడ్జెట్‌ను రూపొందించి 58 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుస్తుంది. ఈ పథకము అసైన్‌మెంట్ ద్వారా పట్టా పొందిన రైతులకు, అటవీ భూములు సాగుచేసుకొనుచూ పట్టా ఉన్న రైతులకు కూడా వర్తిస్తుంది.

ఈ పథకము ప్రారంభించడానికి ముందుగానే తెలంగాణ రాష్ట్రములో "భూ దస్త్రాల స్వచ్ఛీకరణ"ను చేపట్టి రాష్ట్రములో గల వ్యవసాయ భూముల సమగ్ర వివరాలను డేటాబేస్ నందు పొందు పరచినారు. రెవిన్యూ డిపార్టుమెంట్ వారు రూపొందించిన డేటా ఆధారముగా రాష్ట్రంలో మొత్తం రైతులు ఎంత మంది ఉన్నారు. వారి పేరున ఏ సర్వే నంబరు, ఏ గ్రామము నందు ఎంత భూమి ఉన్నది అదే వివరాలు ఖచ్చితముగా తెలుసుకొనుటకు వీలవుతుంది. దీని ద్వారా కమీషనరు డైరెక్టరు వ్యవసాయ శాఖ వారు ఆ సం॥నకు కావలసిన బడ్జెట్ తయారు చేయుటకు సులభమవుతుంది.

ఈ పథకము ద్వారా ఒక సీజనుకు రూ.4000 చొప్పున ముందుగానే ఇవ్వడం జరుగుతుంది. ఈ పథకము అమలు వ్యవసాయ శాఖవారు జిల్లా కలెక్టరు గారి నాయకత్వంలో మరియు రెవిన్యూ అధికారుల సహకారములతో చేస్తారు. ప్రతి ఒక్క రైతుకు చెక్కులు అందించే బాధ్యత ఆ జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మరియు రెవిన్యూ అధికారుల పై ఉంటుంది.

రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమానికి సంబంధించి ఒక పోర్టల్‌ను ఎన్ఐసి వారు రూపొందించడం జరిగింది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఏ రోజు, ఎంత మంది రైతులకు ఎంత మొత్తం చెక్కులను పంపిణీ చేసారో తెలుసుకొనుటకు వీలుగా దీనిని రూపొందించినారు.

ఈ పథకము అమలుకు రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీని నియమించడం జరిగింది. ఈ కమిటీ నిర్ణిత కాలాలలో సమావేశమై ఆ స్కీమ్ అమలు చేయడంలో గల సాధక బాదకాలు అధ్యయనం చేయడం పరిష్కరించడము జరుగుతుంది.

**రైతు బంధు పథకము – గైడ్‌లైన్స్ :**

1. కమీషనరు డైరెక్టరు వ్యవసాయ శాఖ వారు రైతులకు సంబంధించిన వివరాలను ప్రధాన కమీషనరు, భూపరిపాలన వారి నుండి తెప్పించుకొని రాష్ట్ర స్థాయిలో లబ్దిదారులను, వారికి చెల్లించవలసిన మొత్తాలను తయారు చేస్తారు.
2. రాష్ట్ర బ్యాంకర్స్ కమిటీ వారికి కావలసిన వివరాలను కూడా అందిస్తారు.
3. బ్యాంకులకు ఇచ్చిన డేటా ఆధారంగానే లబ్దిదారులకు చెల్లించే మొత్తం ఉండాలా చూస్తారు.
4. కమీషనరు డైరెక్టరు వ్యవసాయ శాఖ వారు లబ్దిదారుల వివరాలు వారికి చెల్లించే చెక్కుల వివరాలు అనగా చెక్కు నెందరు, చెల్లించే మొత్తము రూపాయలు బ్యాంకుకు ఇవ్వాలి.
5. చెక్కులు తయారు చేయుటకు అయ్యే ఖర్చును స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ(ఎస్.ఎల్.బి.సి.) నిర్ణయిస్తుంది.
6. ఈ కార్యక్రమము నిర్వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 8 బ్యాంకులను ఎంపిక చేశారు.
   1. భారతీయ స్టేట్ బ్యాంక్
   2. ఆంధ్ర బ్యాంక్
   3. సిండికేట్ బ్యాంక్
   4. కార్పోరేషన్ బ్యాంక్
   5. ఇండియన్ బ్యాంక్
   6. కెనారా బ్యాంక్
   7. తెలంగాణ గ్రామీణ బ్యాంక్
   8. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
7. పై బ్యాంకులన్నింటికీ హెడ్ ఆఫీస్ హైదరాబాద్ యందు కమీషనరు డైరెక్టరు వ్యవసాయ శాఖ వారు అకౌంట్ తెరువవలెను



8. రైతులకు ఇచ్చే చెక్కులపై ఆ స్కీమ్ పేరు, రైతుబంధు, పట్టాదారుని పేరు, పట్టా నెంబరు(పాస్‌బుక్ నెం) రెవిన్యూ గ్రామం పేరు, మండలం పేరు, నగదు మరియు కమీషనరు డైరెక్టరు వ్యవసాయ శాఖ వారు నమూనా సంతకము ఉంటే తెలుపవలెను.
9. రైతులకు అందించే చెక్కులు ఆ బ్యాంక్ యొక్క ఏ కార్యాలయము నందైనను చెట్టుబాటగును
10. ఒక రైతుకు చెల్లించే మొత్తం నగదు రూ.50,000 కన్నా ఎక్కువ ఉంటే రెండు చెక్కులు తయారు చేస్తారు. ఒక్క చెక్కు నందు రూపాయలు 49,999 మాత్రమే ఇస్తారు.
11. రాష్ట్ర స్థాయిలో ఈ పథకము అమలు గురించి ఎప్పటికప్పుడు తెలుసుకొనుటకు వీలుగాకమీషనరు డైరెక్టరు వ్యవసాయ శాఖ వారు కొంత మంది ఆఫీసర్‌లను కూడా ఎంపిక చేయాలి.

**జిల్లా స్థాయిలో చేయవలసిన పనులు :**

1. జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా కలెక్టర్ గారి నాయకత్వములో మరియు రెవిన్యూ అధికారుల సహకారముతో ఈ కార్యక్రమము నిర్వహించవలెను.
2. ప్రతి జిల్లా కలెక్టరు జిల్లా స్థాయిలో ఒక కేంద్రము ఏర్పాటు చేయాలి.
3. జిల్లాలోని JC, DAO, RDOs, ADAs, Tahasildhar, MAOs, AEOs లందరిలోనూ ఒక సమావేశము ఏర్పాటుచేసి ఈ పథక విధి విధానాలను వివరముగా తెలియజేయాలి.
4. ఏ గ్రామములో ఏ సమయములో చెక్కుల పంపిణీ జరుగుతుందో మండల వ్యవసాయ అధికారి, గారు collector గారికి ముందుగానే తెలియజేయాలి.
5. జిల్లా స్థాయిలో బ్యాంకుల వద్ద నుండి చెక్కులను తెచ్చుకోవడానికి తగిన అధికారులను, సిబ్బందిని నియమించాలి.
6. మండల రెవిన్యూ అధికారి (Tahasildhar) మరియు MAO లు రైతులను గుర్తించుటకు, వారికి చెక్కులను అందజేయుటకు పూర్తి బాధ్యత వహించాలి.
7. మండల స్థాయిలో చెక్కుల వివరాలు, గ్రామ స్థాయిలో చెక్కుల వివరాలను నమోదు చేసుకున్న తరువాత వారి వద్ద నుండి తగిన రసీదులు తీసుకొని చెక్కు అందజేస్తారు.
8. ఈ కార్యక్రమానికి ప్రత్యేకమైన రిజిస్టరులను తయారు చేసుకొని వాటి నందు రైతుల యొక్క స్త్రీ,/పురుష వివరాలు, ఆధార్ నెం, వయస్సు, సెల్ నెం, కులము (SC/ST/BC/Mino/OC) మొ॥ వివరాలు నమోదు చేయాలి.
9. జిల్లా ఉద్యానవన శాఖవారు, పట్టు పురుగుల పెంపకం శాఖ వారు కూడా DAOకి పూర్తి సహాయ సహకారాలు అందించాలి.



10. చెక్కు నెంబరు వారిగా, రైతుల వారిగా రిజిస్టరు తయారు చేయాలి.
11. జిల్లా వ్యాప్తంగా చెక్కులను పంపిణీ చేసే వివరాలను, ఈ పథకము యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను, ప్రజలకు తెలిసేటట్లుగా ప్రచారం చేయాలి.
12. చెక్కులను మండల వారిగా, గ్రామాల వారిగా, సమూహాల వారిగా విడదీసి ఒక గ్రామ సభ ద్వారా వీటిని పంచవలెను.
13. ఈ కార్యక్రమం గ్రామంలో జరిగే ప్రదేశము సమయము మొ॥ వివరాలను దండోర ద్వారా తెలియజేయాలి.
14. VRO, VRA చెక్కులు ఇచ్చేటప్పుడు తప్పనిసరిగా హాజరై సరైన రైతులను గుర్తించుటలో అధికారులకు సహకరించాలి.
15. పట్టాదారులే నేరుగా వచ్చి చెక్కులు తీసుకునేటట్లు జాగ్రత్త తీసుకోవాలి.
16. చెక్కులు రైతులకు అందిన తరువాత వారి వద్ద నుండి సరైన పద్ధతిలో రసీదులను (చెక్కులు ముట్టినట్లు) తీసుకోవాలి.
17. గ్రామ సభకు రాని రైతుల యొక్క చెక్కులను పూర్తి వివరాలతో వ్రాసి వాటిని కమీషనరు డైరెక్టరు వ్యవసాయ శాఖ వారికి తిరిగి పంపించవలెను
18. ఏ కారణం చేతనైన చెక్కులను నగదుగా మార్చుకొనక పోయినచో, ఆ చెక్కుల చెల్లుబాటు తేది ముగిసిన ఎడల అటువంటి చెక్కులను తిరిగి తేదిని మార్పు చేయించే అధికారము కేవలము కమీషనరు డైరెక్టరు వ్యవసాయ శాఖ వారికి మాత్రమే కలదు.
19. ఈ మొత్తము కార్యక్రమములో సరైన పట్టాదారున్ని గుర్తించుటకు అన్నింటికన్నా ముఖ్యమైన అంశము దీనికి గ్రామ రెవిన్యూ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులదే పూర్తి బాధ్యత.
20. ఈ మొత్తము కార్యక్రమము ఎటువంటి అవరోధములు లేకుండా నిర్వహించుటకు జిల్లాలో ఉన్న అన్ని రకముల సాంకేతిక మరియు మానవ వనరులను వినియోగించుకొనుటకు జిల్లా కలెక్టరుకు పూర్తి అధికారము కలదు.

**చెక్కులు రైతులకు అందజేసిన తరువాత అధికారులు చేయవలసిన పనులు :**

1. ప్రతి రోజు సాయంత్రం 6.00 ల వరకు గ్రామాల వారిగా ఆ రోజు ఎన్ని చెక్కులు రైతులకు అందించినారు, అనే వివరములు కంప్యూటర్ నందు నమోదు చేయాలి.
2. ఈ కార్యక్రమానికి ఎంతమంది ముఖ్య అతిథులు హాజరైనారో వారి వివరాలు కూడా పోర్టల్ నందు నమోదు చేయాలి.
3. మండల స్థాయిలో MAOs ఇచ్చిన వివరాలు AEOలు , ADAలు లకు 6.00 గం॥లకు పంపించాలి. ఈ మొత్తం వివరాలను కమీషనరు డైరెక్టరు వ్యవసాయ శాఖ వారికి ప్రతి రోజు 6.00 గం॥లకు అందజేయాలి.




**ఆడిట్ పరిధి :-**

రైతులకు పెట్టుబడి సహాయం కార్యక్రమం చెక్కుల పంపిణీ చేయడంలో మాత్రమే అయిపోదు. దానికి సంబంధించి పూర్తి ఆడిట్‌ను రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా, నాబార్డ్ లేదా కంట్రోలర్ అఫ్ ఆడిటర్ జనరల్ వారి నియమానుసారం పూర్తి చేయాలి. దీనికి గాను కావలసిన రిజిస్టరులు, చెక్కుల వివరాలు నయోదు చేసిన, ఇతర రిజిస్టరులు అక్విటెన్స్ లను భద్రపరచవలెను. సమకాలిన ఆడిట్ చట్టబద్ధమైన ఆడిట్ లేదా ప్రత్యేక్ష ఆడిట్‌కు ××× వారిచే నిర్వహించబడుతుంది. ప్రభుత్వం అడిగినచో బ్యాంకుల వారు కూడా ఆ రికార్డులన్నింటిని ఆడిటర్స్‌కు చూపించవలసిఉంటుంది.

**పర్యవేక్షణ, ఉపద్రవము, పరిహార విధానము :-**

ఈ కార్యక్రమానికి సంబంధించి ఏ విధమైన దరఖాస్తులు అందినా వాటిని 30 రోజులలోగా గ్రామ, మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో రెవిన్యూ అధికారుల మార్గదర్శకత్వంతో పరిష్కరించాలి.

వ్యవసాయం చేసే రైతులకు పంట పెట్టుబడి సహాయం రైతు బంధు అనే పథకముపై భారతదేశం మొత్తం ప్రత్యేక దృష్టిని సారించింది. ఇది భాతరదేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైనది, దీని వలన పంటలు పండించే రైతులు వడ్డీ వ్యీపారస్థుల చుట్టూ ఋణాల కోసం పరుగులు తీసే పని లేదని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు.

వ్యవసాయ రంగంలో తెలంగాణ ప్రభుత్వము ప్రవేశపెట్టిన "రైతుబంధు" భారతదేశ వ్యవసాయ రంగానికే దాక్సూచీ అని చెప్పవచ్చు.

**ఈ పథకం అమలులో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవి:**

పట్టాదారు పాసుపుస్తకంలో ఉన్న విస్తీర్ణము, తాను సాగు చేస్తున్న విస్తీర్ణము సమానాము కదా, అదే సర్వేనంబరు నందు ఉన్నదా, ప్రభుత్వ రాకార్డులలో కమోదు కాబడినదా లేక పొరపాట్లు జరిగినవా విషయాలు ముందుగానే చూసుకున్నటైతే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ అద్భుతమైన పథకం యొక్క లక్ష్యం నెరవేరుతుంది.

మొదటి విడత ఈ కార్యక్రమమును మే 10వ తేదిన కరీంనగర్ జిల్లా, హుజూరబాద్ నియోజకవర్గంలో శాలపల్లి గ్రామంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారిచే ప్రారంభించబడింది. ఈ సీజనుకు చెక్కులు అందించడం జరిగింది.

ఈ పథకము యొక్క విధివిధానాలను తెలంగాణ ప్రభుత్వము జి.ఓ.ఆర్.టి. నెం.231 వ్యవసాయం మరియు సహకార(ఎజిఆర్ఐ-11) శాఖ తేది 04-04-2018 ద్వారా విడుదల చేసింది.

**ఎస్. శ్రీపద్మావతి**
టి.ఎస్.ఐ.ఆర్.డి




# నూతన పంచాయతీ రాజ్ చట్టం మేరకు గ్రామ పంచాయతీ ప్రత్యేక విధులు, బాధ్యతలు

ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసిపోయి వారి స్థానే నియమించబడిన ప్రత్యేకాధికారులకు తదుపరి ఉత్తర్వులు జారీచేయు వరకు 2018 తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం పరిచ్ఛేదము 136 ప్రకారము గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించుట జరిగినది. సెక్షన్ 32ననుసరించి సర్పంచ్‌నకు సంక్రమింపచేయబడిన అన్ని అధికారాలు ప్రత్యేకాధికారికి సంక్రమించును మరియు సెక్షన్ 52లో సూచించిన గ్రామపంచాయతీ విధులు బాధ్యతలు నిర్వహించాలి.

## I. సర్పంచ్ విధులు, బాధ్యతలు - పరిచ్ఛేదము 32

1. ఈ చట్టము క్రింద ఒసగబడిన అన్ని అధికారములు
2. గ్రామపంచాయతీ తీర్మాణములను అమలు పరుచుట
3. గ్రామపంచాయతీ ఆమోదముతో చెల్లింపులు
4. పారిశుధ్యము నిర్వహించవలెను
5. గ్రామములో మొక్కల పెంపకము

ఈ విధులను నిర్వర్తించుటలో సర్పంచ్ విఫలమైనచో సంజాయిషికి అవకాశము ఇచ్చి చర్య గైకొనవచ్చును.

## II. గ్రామపంచాయతీ విధులు, బాధ్యతలు - పరిచ్ఛేదము - 52

**బాధ్యతలు:**

1. పారిశుధ్యము సక్రమముగా నిర్వర్తించుట
2. చెట్లు నాటుట, నిర్వహించుట
3. వీధి దీపాల నిర్వహణ
4. పన్నులు పన్నేతరములు వసూలు

చట్టములో అప్పగించిన విధులను నిర్వర్తించుటలో గ్రామపంచాయతీ విఫలమైనప్పుడు చట్టములోని నిబంధనల క్రింద గ్రామపంచాయతీ మొత్తము చర్యకు గురి అగుదురు.

**విధులు:**

1. ప్రజాసౌకర్యాలు / ఆరోగ్యము
2. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక
3. సామాజిక ఆస్తుల పరిరక్షణ
4. సామాజిక సాధికారత (సోషల్ ఎంపవర్‌మెంట్)
5. రికార్డుల నిర్వహణ
6. జనన మరణముల మరియు వివాహముల రిజిస్ట్రేషన్
7. లేఅవుట్లు ఆమోదము భవనముల అనుమతులు

- పంచాయతీకార్యదర్శి పై మరియు సిబ్బందిపై పరిపాలన పరమైన నియంత్రణాధికారం కలిగి ఉంటారు.
- గ్రామపంచాయతీ యొక్క రికార్డులను చూచు అధికారం
- పంచాయతీకార్యదర్శి నుండి అవసరమైన సమాచారం పొందు అధికారం
- ప్రతి మాసమునకు ఒకసారి సెక్షన్ 46 ప్రకారం




గ్రామపంచాయతీ సమావేశం ఏర్పాటు చేయాలి. ఈ సమావేశమునకు గ్రామ పంచాయతీ స్థాయి అధికారులందరిని ఆహ్వానించవలెను.

1. పంచాయతీ కార్యదర్శి
2. వి.ఆర్.ఓ
3. అంగన్‌వాడీ టీచర్
4. ఆశా వర్కర్
5. ఫీల్డ్ అసిస్టెంట్
6. రైతు సమన్వయ సంఘం
7. కమ్యూనిటీ కో ఆర్డినేటర్
8. బిల్ కలెక్టర్
9. గ్రామసభ మొబిలైజర్
10. కమ్యూనిటీ సర్వీస్ ప్రొవైడర్
11. ఎ.ఎన్.యం
12. స్వీపర్
13. హెడ్‌మాస్టర్
14. విద్యా వాలంటీర్
15. వర్క్ ఇన్‌స్పెక్టర్
16. ఎలక్ట్రిషన్
17. వి.ఆర్.ఎ
18. జూ.అసిస్టెంట్
19. విలేజ్ బుక్ కీపర్
20. క్యాటిల్ పాండ్ కీపర్
21. టీచర్
22. మిడ్‌డే మీల్ కుక్
23. హెల్పర్
24. వాటర్‌మ్యాన్
25. కార్ట్‌మ్యాన్ (రిక్షా పూలర్)
26. అటెండర్
27. ఎఫ్ పి షాప్ డీలర్
28. వార్డు సభ్యులు
29. గోపాల మిత్ర
30. కారోబార్

వారు రానిచో వారి పై అధికారులకు రిపోర్టు పంపవలెను.

**ప్రతి రెండు మాసములకు ఒకసారి సెక్షన్ 6 ప్రకారం గ్రామసభ నిర్వహించి అధ్యక్షత వహించవలెను.**

- సంవత్సరములో (6) సార్లు గ్రామసభ నిర్వహించవలెను
- చివరి గ్రామసభ జరిపిన తరువాత రెండు మాసములు గడువు ముగిసిన తరువాత (10) రోజులలో తప్పక గ్రామసభ జరుపవలెను. లేనిచో చట్టపరమైన చర్యకు అర్హులగుదురు.
- గ్రామసభ అజెండా గ్రామపంచాయతీకి గల అన్ని బాధ్యతలు, విధులను చర్చించి అభివృద్ధి కార్యక్రమాల అమలు సమీక్ష చర్చ జరుపవలెను.
- (6) గ్రామసభలలో నుండి (1) గ్రామసభ స్త్రీలకు సంబంధించినటువంటి విషయములను, రెండవది వృద్ధులు/వికలాంగుల సంక్షేమ విషయములు మాత్రమే చర్చ జరుపవలెను.

**గ్రామసభకు ఈ దిగువల చూపిన కోరము తప్పక ఉండవలయును. కోరము లేనిచో గ్రామసభ జరుపకూడదు**

1. 500 మంది ఓటర్ల వరకు - 50 సభ్యులు
2. 501 నుండి 1000 ఓటర్ల వరకు - 75 సభ్యులు
3. 1001 నుండి 3000 ఓటర్ల వరకు-150 సభ్యులు
4. 3001 నుండి 5000 ఓటర్ల వరకు-200 సభ్యులు
5. 5001నుండి10,000 ఓటర్ల వరకు-300 సభ్యులు
6. 10000 అంతకు మించి ఓటర్లకు - 400 సభ్యులు

- గ్రామసభలో లబ్ధిదారుల సక్రమ ఎన్నిక, లబ్ధిదారులకు సబ్సిడీ/మార్జిన్‌మనీ విడుదల
- స్వయం సహాయక సంఘాల సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరై సంఘాల పనితీరు మెరుగుపర్చడం, సూచనలు, సలహాలు ఇచ్చుట
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమగ్రముగా ప్రజలకు అందజేయుట
- గ్రామపంచాయతీ పరిధిలో జరిగే వివిధ పనులు, పథకాలు తనిఖీ చేసి, లోపాలు కనుగొన్నట్లయితే సంబంధిత శాఖాధికారులకు నివేదిక సమర్పించడం.
- గ్రామములో జరిగే అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రొటోకాల్ ప్రకారం పాల్గొనుట
- గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు తమ అవసరాల నిమిత్తం చేయు అభ్యర్థులను విచారించి, సంబంధిత సమస్యలను పరిష్కరించవలెను.
- గ్రామపంచాయతీ వసూలు చేసిన పన్నులను మరియు ఫీజులను (7) రోజులలో తప్పక గ్రామపంచాయతీ నిధికి జమచేయవలెను.
- ఎట్టి పరిస్థితులలోను పన్నుల రూపంలో వసూలు చేసిన డబ్బును నేరుగా గ్రామపంచాయతీ అవసరాల నిమిత్తం ఖర్చు చేయుకూడదు. తాత్కాలిక నిధుల దుర్వినియోగముగా పరిగణించబడును
- గ్రామపంచాయతీకి అగు ఖర్చులను, బిల్లులు / ఓచర్లకు నిబంధనలకు అనుకూలముగా ఖర్చు చేయవలెను.

**1. పనుల గుర్తింపు:**

గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయం మేరకు చేపట్టవలసిన పనులు, వాటి ప్రాధాన్యతలు గుర్తించాలి. గ్రామ పంచాయతీ సమావేశములో తీర్మాణము చేసి అంచనాల కొరకు ఇంజనీరు అధికారికి పంపాలి.

**2. అంచనాల తయారీ:**

గ్రామసభలో పనుల గుర్తింపు చేసి, తీర్మానాల మేరకు మండల ఇంజనీరింగు అధికారి నుండి అంచనాలు పొందాలి. తరువాత మరుసటి తీర్మాణములో పరిపాలన మంజూరీ చేయవలయును.

**పరిపాలన మరియు సాంకేతిక ఆమోదము :-**

**పరిపాలన మంజూరు ఇచ్చు అధికారం మరియు సాంకేతికమంజూరు ఇచ్చు అధికారం**

1) గ్రామ పంచాయతీ 2 లక్షల వరకు 1) ఎ.ఇ./ఎ.ఇ.ఇ. రూ॥25 వేల వరకు





2) డివిజనల్ పంచాయితీ అధికారి 2) డి.ఇ.ఇ. రూ॥2 లక్షల వరకు

2 నుండి 3 లక్షల వరకు 3) ఇ.ఇ. రూ॥10 లక్షల వరకు

3) జిల్లా కలెక్టరు(పం.వింగ్) 3 లక్షలు 4) ఎస్.ఇ. రూ॥50 లక్షల వరకు

మరియు ఆపైన 5) సి.ఇ. రూ॥50 లక్షలు ఆపైన

**గ్రామపంచాయతీ నిధులను చెక్కు ద్వారా చెల్లించుటకు సూచనలు:**

1. గ్రామపంచాయతీ ప్రతి ఖర్చుకు గ్రామపంచాయతీ తీర్మాణం ఉండవలెను.
2. బడ్జెట్‌లో కేటాయింపు ఉండవలెను.
3. అవసరమైన ఆమోదం పొందవలెను.
4. పరిపాలన మంజూరు ఉన్నదా? ఉంటే నిర్ణయించిన పరిమితికి లోబడి ఉన్నదా? చూడవలెను
5. సాంకేతిక మంజూరు ఉన్నదా? లేదా
6. యం. బుక్, చెక్కు మెజర్‌మెంట్ అంచనాల ప్రకారము ఉన్నదా? లేక తక్కువ ఎక్కువ ఉన్నదా చూడవలెను.
7. ఖర్చుకు అధికారం పొందడమైనదా? ఉన్నచో తగు చర్య గైకొనవలెను.
8. అధీకృత అధికారి మంజూరు ఉన్నదా? వుంటే నిర్ణయించిన పరిమితికి లోబడి వున్నదా? చూడవలెను.
9. కొటేషన్లు (లేదా) టెండర్ల కొరకు నోటీసులో ప్రచారం చేసారా?
10. టెండరు దారులచే ధరావతు సొమ్ము చెల్లింపబడినదీ?
11. తక్కువగా వేసిన టెండరు అధీకృత అధికారిచే ఆమోదింప బడినదా? ఒకవేళ లేని ఎడల తక్కువ టెండరు ఆమోదించక పోవుటకు కారణములు నమోదు చేయడమైనదా?
12. జతచేయబడిన సబ్ ఓచర్లు రద్దు పరచడమైనదా?
13. బిల్లు ఆమోదం పొందిన తరువాత సంబంధిత రిజిష్టరులో వ్రాయవలెను. బిల్లుపై స్టాక్ రిజిష్టర్‌లో నమోదు చేసిన పేజీ నెం వ్రాయవలెను.
14. లెక్కలు మరియు అభివృద్ధి పనుల రిజిష్టర్లు, చెక్కు బుక్ మరియు పాస్‌బుక్ పంచాయతీ కార్యదర్శి ఆధీనంలో గ్రామపంచాయతీలో ఉండవలెను.
15. జీతభత్యముల బిల్లులు డ్రా చేసినప్పుడు సంబంధిత సిబ్బందికి చెల్లించే వరకు బాధ్యత వహించవలసి ఉ ఒడును.

16. స్టాకు నమోదుకు సంబంధించిన వివరములు స్టాకు రిజిష్టరు పేజీ నెంబర్లలో ధృవీకరణ పత్రము ఉన్నదా?

**విధులు**

- గ్రామపంచాయతీ స్థిర, చర ఆస్థులకు నష్టము వాటిల్లకుండా పరిరక్షించుట
- ఆర్థిక సంవత్సరం తాలూకు రాబడులు, ఖర్చులు నిమిత్తం పంచాయతీ కార్యదర్శి తయారుచేయు బడ్జెట్‌ను సమీక్షించి అవసరమైన మార్పులు, చేర్పులతో ఆమోదించుట
- గ్రామపంచాయతీ పరిధిలో జరుగు లేఅవుట్లు మరియు భవన నిర్మాణల ధరఖాస్తులను పరిశీలించి, నియమ నిబంధనలకు లోబడి అనుమతులు జారీచేయడంలో, సాంకేతిక మంజూరీ నిమిత్తం టౌన్‌ప్లానింగ్ అధికారులకు సిఫారస్సు చేయడంలో తగు జాగ్రత్తలు పాటించాలి.
- ఆర్థిక సంవత్సరము పూర్తయిన పిదప పంచాయతీ కార్యదర్శిచే తయారుచేయబడిన గ్రామపంచాయతీ తాలూకు పరిపాలన నివేదికను ఏప్రిల్ నెలాఖరులోపుగా పై అధికారులకు సమర్పించుటకుగాను పరిశీలించి ఆమోదించాలి.
- అత్యవసర పరిస్థితులలో పంచాయతీ కార్యదర్శితో సంప్రదించి సాధారణ ప్రజల సేవ లేక బధ్రత కొరకు వెంటనే నిర్వహించవలసినటువంటి ఏ పనినైననూ సెక్షన్-44 క్రింద చేపట్టవచ్చును. కానీ ఈ సెక్షన్ క్రింద చేపట్టబడిన ఏ పనిని అయిననూ మరుసటి గ్రామసభలో నివేదించవలెను. అయితే ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి మాత్రం చేపట్టరాదు.
- చట్టం ద్వారా గానీ ఈ చట్టం అమలు క్రింద చేసిన నియమాల ద్వారా గానీ ప్రత్యేకాధికారికి నిర్ధిష్టముగా ఒసిగిన అన్ని అధికారాలను, విధులను నిర్వర్తించుట
- గ్రామపంచాయతీ పరిధిలోని పారిశుధ్యం నిమిత్తం ఏర్పాటు చేయబడిన కమిటీలో ప్రత్యేకాధికారి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

**సెక్షన్ 113 : భూమి అభివృద్ధి మరియు లేఅవుటు:**

- యజమాని లేదా డెవలపర్ దరఖాస్తు సమర్పించిన (7) రోజులలోపల సాంకేతిక మంజూరీ సంబంధింత అధికారులకు పంపవలెను.
- సాంకేతిక మంజూరీ సంబంధింత అధికారులు 30 రోజుల లోపల లేఅవుటులో చేపట్టవలసిన సదుపాయాలను పూర్తిచేయమని యజమానికి ఉత్తర్వులు ఇవ్వవలెను.
- సదరు సదుపాయాలను నెరవేర్చిన యెడల 30 రోజులలో తుది మంజూరీ గ్రామపంచాయతీకి ఇవ్వవలెను.
- సాంకేతిక మంజూరీ అందిన (7) రోజులలోపల గ్రామపంచాయతీ సదరు భవన యజమానికి లేదా నిర్మాణదారునకు ఆమోదం తెలపవలెను.
- మంజూరు అయిన లేఅవుటును 2 సం॥ల కాలవ్యవధి లోపల అమలు జరుపని యెడల అవి చెల్లకుండా పోవును.
- అభివృద్ధి పనులను నిర్వర్తించుటకు యజమాని లేక భవన నిర్మాణదారుడు విక్రయించదగిన భూమిలో 15% గ్రామపంచాయతీకి పూచీకత్తుగా తనఖా పెట్టవలెను.
- సాంకేతిక మంజూరీ చేయుబడని లేఅవుట్లు గ్రామపంచాయతీ మంజూరీ చేసినచో సెక్షన్ 268 క్రింద చట్టరీత్యా శిక్షార్హులు.
- యజమాని లేఅవుటు చేయు స్థలములో 10% ఖాళీ స్థలము భూమిని గ్రామపంచాయతీకి ప్రజా ప్రయోజనాల నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వవలెను.
- గ్రామకంఠంలోని స్థల ప్లాట్లకు ఇది వర్తించదు.

**మార్చి,2018 నాటికి అధికార మరియు అనధికార లేఅవుట్ల విషయం:**

- పంచాయతీలో ఉన్నటువంటి అన్ని లేఅవుట్లను కొత్త చట్టం ప్రారంభమైన 3 మాసములలోపల ప్రచురింప చేయవలెను.
- సాంకేతిక మంజూరీ ప్రాధికార సంస్థ స్థలములను భౌతికంగా తనిఖీ చేయవలెను. ప్రచురించిన లేఅవుట్లను వివిధ శ్రేణులుగా వర్గీకరించవలెను.

| క.స | శ్రేణి | చర్య |
|---|---|---|
| 1. | సాంకేతిక మంజూరీ ఆమోదించబడి ఎటువంటి అతిక్రమణలు లేకుండా పనులు పూర్తయిన లేఅవుట్లు | భవన అనుమతులు ఇవ్వవచ్చును. |
| 2. | సాంకేతిక ప్రాధికారిచే ఆమోదించబడి పనులు | నిర్దిష్ట సమయం లోపల పూర్తి చేయుటకు |
| | ప్రారంభించబడని లేఅవుట్లు | అనుమతించవచ్చును |
| 3. | ఆమోదించబడి 2 సం॥లు ముగిసిన లేఅవుట్లు | నియమముల క్రింద పున:రుద్ధరణకు పరిశీలించవచ్చు |
| 4. | ఆమోదించబడి, పనులు ప్రారంభించబడి, పూర్తికాని అతిక్రమణలు కనుగొన్న లేఅవుట్లు | ప్రాథమిక సౌకర్యముల ఖర్చుకు (3) రెట్లు విలువను గ్రామపంచాయతీకి జమ చేయవలెను. |
| 5. | ఆమోదించబడిన లేఅవుటులో ప్రజా ప్రయోజనాల కొరకు నిర్ధారించిన స్థలము భూభాగము విక్రయించినచో అతనిపై (3) సం॥ కారాగార వాసము శిక్ష విధించబడును. | అదే లేఅవుటులో భూమిని తీసుకొనవలెను లేదా భూమి మార్కెటు విలువకు (5) రెట్లు గ్రామపంచాయతీకి జమచేయాలి. |
| 6. | అనధికార లేఅవుట్ల పై పూర్తయిన పనులు ప్రా.సౌ చేయనిచో | |
| 7. | లేఅవుట్లలో పని ప్రారంభించి పూర్తికానికి | అదే లేఅవుటులోని రిజిష్టరు చేయని ప్లాట్ల నుండి లేక భూమి మార్కెట్ విలువలో (10) రెట్లు గ్రామపంచాయతీకి |
| 8. | మంజూరు చేయబడని పనులు ప్రారంభించని లేఅవుట్లు | క్రమబద్దీకరించకూడదు |
| 9. | అనధికార లేఅవుట్ పనులు ప్రారంభించి పూర్తికానివి ప్రా.సౌ పూర్తి చేయనిచో | అదే లేఅవుట్‌లో భూమి లేక 10 రెట్ల విలువ గ్రామపంచాయతీకి జమచేయవలెను. |

**సెక్షన్ 114 : భవన నిర్మాణ అనుమతులు:**

- భవన నిర్మాణమునకు లేక పున:నిర్మాణమునకు దరఖాస్తు చేసిన 15 రోజుల లోపల అనుమతులు మంజూరు చేయవలెను.
- 300 చ॥మీ స్థల విస్తీరణమును క్రింది అంతస్తులో పాటు రెండు అంతస్తులతో 10 మీ ఎత్తు వరకు మాత్రమే ఉన్న నివాస భవనములన్నింటికి గ్రామపంచాయతీ అనుమతించవలెను.
- 300 చ॥మీ స్థల విస్తీరణము దాటితే సాంకేతిక మంజూరీ ప్రాధికార సంస్థ అనుమతి పొందిన తరువాతనే ఇవ్వవలెను.
- సాంకేతిక మంజూరీ ప్రాధికార సంస్థ లేఅవుట్లు మరియు భవన నిర్మాణ అనుమతుల కొరకు వసూలు చేయు ఫీజులను/ట్యాక్స్‌లను ఒక భాగం సంబంధిత గ్రామపంచాయతీలో జమచేయవలెను.
- గ్రామకంఠం, రహదారులు లేక ప్రధాన రహదారులను ఆనుకోని ఉన్న స్థలములు, పారిశ్రామిక మరియు నివాసేతర భవనములు, క్షేత్ర భవనములు, అవసరమైన లైసెన్స్ చార్జీలను నిబంధనల నుండి మినహాయించబడును.
- ఆమోదిత లేఅవుట్ లేని భూభాగములో గ్రామపంచాయతీ ఎట్టి అనుమతులు మంజూరీ చేయరాదు.

బి.లింబగిరిస్వామి
డి.పి.ఓ (రి), ఎస్.ఆర్.పి,
సిడిపి&ఎ, టిఎస్ఐఆర్‌డి



# శక్తి సంరక్షణ చేద్దాం - భవిష్యత్తరాలను కాపాడుదాం

శక్తి – శక్తి గురించి మనందరికీ తెలుసు. నిరంతరం దైనందిన జీవనంలో మన అవసరాల కోసం సౌకర్యాల కోసం టీ.వీలు, లైట్లు ఫ్యాన్లు, ఏసీలు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్లు, కంప్యూటర్ ఆధారిత మెషిన్లు, గ్యాస్ స్టౌలు, రవాణా సాధనాలు ఒకటేమిటి ఇలాంటి ఎన్నో పరికరాల ద్వారా మెషినరీ ద్వారా శక్తిని వినియోగిస్తున్నాము. కాని అటువంటి శక్తిని నిర్లక్ష్యభావంతో విచ్చలవిడిగా ఉపయోగిస్తే వచ్చే ఉపద్రవాన్ని గురించి మనందరము ఆలోచిస్తున్నామా. అనేదీ ప్రశ్న.

బి.సి 40,000 లో బొగ్గు వాడకం మొదలుకొని ఈ నాటి అణువిద్యుత్తు తయారీ వరకు కొనసాగుతూ వస్తున్న అభివృద్ధి పరంపరలో మనిషి జీవనశైలి, ఆరోగ్య స్థాయి, సగటు ఆయుర్దాయం గణనీయంగా పెరిగింది.

కాని ఈ గమనంలో శక్తి వినియోగం విపరీతంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం మనదేశం వాడే శక్తి వనరులలో బొగ్గు, లిగ్నైట్ 41%, విద్యుచ్ఛక్తి 14% ముడిచమురు పెట్రోలియం ఉత్పత్తులు 39% సహజవనరులు 6% గాను ఉన్నాయి.

**కాని మనం గమనించాల్సిందేమిటంటే మనందరం ఏమీ చేయకుండా ప్రస్తుత వినియోగ సరళినే కొనసాగిస్తే**

- ప్రపంచంలోని శిలాజ ఇంధనాలు మరో వంద సంవత్సరాల తరువాత మిగలవు.
- ఇప్పటికే 80% మేరకు వాయుకాలుష్యానికి 88%మేరకు హరిత గృహ వాయువుల ఉద్గారానికి కారణభూతమౌతున్న శక్తి వినియోగ సరళి పెరిగితే భూతాపం మరింత పెరిగి వివిధ రంగాలపై (పంట దిగుబడి, ఆరోగ్యం, త్రాగునీటి లభ్యత) దుష్ఫలితాలను పెంచు తుంది.
- మన భారతదేశం సంబంధించినంత వరకు ప్రస్తుతం సంవత్సరానికి 6 లక్షల కోట్ల రూపాయలున్న పెట్రోలియం దిగుమతి బిల్లు రెండింతలు దాటిపోతుంది.

ఇది ఇట్లా ఉంటే, మరొపక్క ఇప్పటికీ మనదేశంలోని గ్రామీణ ప్రాంతాలలో 45% కుటుంబాలకు విద్యుచ్ఛక్తి సదుపాయం లేదు, దాదాపు 80% కుటుంబాలు వంటకు బొగ్గు కట్టెలనే వాడుతున్నారు.

ఈ పరిస్థితిని అధిగమించాలంటే కొత్త శక్తి వనరులను కనుగొనాలి, కొత్త శక్తి ఉత్పాదక కేంద్రాలను నెలకొల్పాలి కాని ఈ వ్యూహం అధిక వ్యయంతో కూడుకున్నది. చాలా ఎక్కువ సమయం పడుతుంది. మనం ఏమీ చేయకుండా అంతకాలము ఆగితే భావి తరాలవారికి అన్యాయం చేసినవార మౌతాముకదా.!



మరి మన ముందున్న తరుణోపాయమేది? మన శక్తి వనరుల వినియోగాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించుకోవటం, వాడే శక్తివనరుల సామర్థ్యాన్ని పెంచుకోవటం. అంటే అన్ని రంగాలలో శక్తి సంరక్షణకు ప్రాధాన్యతనివ్వటం.

ఈ లక్ష్యాలతో ఇంధన సంరక్షణ చట్టం 2001, బిల్డింగ్ కోడ్, పరిశ్రమలలో ఎనర్జీ ఆడిట్, సామర్థ్యాన్ని బట్టి పరికరాలు, యంత్ర సామగ్రి పై లేబుల్స్ వేయటం తప్పనిసరి చేయటం లాంటి చట్టపరమైన చర్యలను ఇప్పటికే ప్రభుత్వము తీసికొనింది. కాని వీటితోపాటు శక్తి సంరక్షణా చర్యల అవశ్యకత పై ప్రజలలో అవగాహన పెరగటం అంతే ముఖ్యం.

ఎందుకంటే భారత్‌లో వివిధ రంగాలలో దాదాపు 30% మేరకు శక్తిని పొదుపు చేయడానికి అవకాశముందని అధ్యయనాల్లో తేలింది. అంటే మిగతా ప్రయోజనాలను పక్కన పెడితే 30% పొదుపు ద్వారా అంతమేరకు ఖర్చును ఆదాచేయవచ్చు కదా.!

ఇప్పుడు శక్తి వృధాను అరికడితే వచ్చే ప్రయోజనాన్ని తెలిసికొనేందుకు కొన్ని ఉదాహరణలను చూద్దాం.

- ఒక హాలు లేదా తరగతి గదిని లైట్లు ఆర్పకుండా ఒక రాత్రి వదిలేస్తే వృధా అయ్యే శక్తితో 1000 టీ కప్పులకు కావలసిన నీటిని వేడి చేయవచ్చు.
- ఒక ప్రింటరు/జిరాక్స్ మెషిన్ ఆఫ్ చేయకుండా ఒక రాత్రి వదిలేస్తే వృధా అయ్యేశక్తితో 1500 కాపీలు ప్రింట్ చేయవచ్చు.
- ఒక కంప్యూటర్ ఆఫ్ చేయకుండా ఒక రాత్రివదిలేస్తే వృధా అయ్యేశక్తి 7.5 వాట్స్.

శక్తి పొదుపుకోసం మనమంతా సులభంగా అలవరచుకోగల కొన్ని అలవాట్లను గుర్తించి ఎల్లప్పుడూ పాటించాలి.

వివరాల్లోకి వెళితే

1. లైట్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అవసరం లేనపుడు స్విచ్ ఆఫ్‌చేయాలి.
2. సాధ్యమైనంత వరకు పగటి పూట సహజ వెలుతురును ఉపయోగించాలి.
3. అవసరమైన ప్రదేశాలలో మాత్రమే ఎలక్ట్రిక్ లైట్లను వాడాలి.
4. లైట్ల అమరిక ఎక్కువ ఎత్తులో లేకుండా అనువైన ఎత్తులో అమర్చడం ద్వారా కూడా లైట్ల సంఖ్యను తగ్గించవచ్చు.
5. లైట్ల పై దుమ్ము పేరుకొనకుండా అపుడపుడూ శుభ్రపరిస్తే మంచి వెలుతురు ఉంటుంది.
6. ఎటువంటి ఎలక్ట్రిక్ లైట్స్ వాడాలి? అనే దాని పై అవగాహన కలిగి ఉండాలి.

ఎల్ఇడి బల్బులు, సిఎఫ్ఎల్ ట్యూబ్‌లైట్లు /మామూలు బల్బులలో మామూలు బల్బుల ధరే తక్కువ. కాని ఓల్టేజి, మన్నికలను పరిగణలోకి తీసికొని లెక్కేస్తే దీర్ఘకాలం పై (4సంవత్సరాలకు) వినియోగదారునికి అతి తక్కువ వ్యయమయేది ఎల్ఇడి బల్బులు, ఆ తరువాత ట్యూబ్‌లైట్లు. జీరోబల్బు(15వాట్స్) విషయానికి వస్తే వాటి స్థానంలో 0.50 వాట్స్ లైటును అమరిస్తే మనకు 3 నెలలలోపే గిట్టుబాటు అవుతుంది.

మామూలు బల్బుల స్థానంలో ఎల్ఇడి బల్బుల / సిఎఫ్ఎల్ లైట్లు వాడితే విద్యుచ్ఛక్తి ఆదా అవడమే కాకుండా వినియోగదారులకు కూడా డబ్బు ఆదా అవుతుంది. కనుక మామూలు బల్బుల స్థానంలో ఎల్ఇడి బల్బులు గాని సిఎఫ్ఎల్ (ట్యూబ్‌లైట్లు) గాని అమర్చుకోవడం మంచిది. దాని వల్ల తక్కువ వేడి కలుగజేస్తుంది.

తెలంగాణా ప్రభుత్వం కూడా ఎల్ఇడి బల్బుల వాడకం పై గ్రామపంచాయితీలలో అవగాహన పెంచి క్రమేణా వీధి దీపాలు వగైరా అవసరాలకు ఎల్ఇడి బల్బులనే వాడేటట్టుగా ప్రోత్సహిస్తోంది.

రాజేంద్రనగర్ లోని టి.ఎస్.ఐ.ఆర్.డి. సంస్థ కూడా తన విశాలమైన క్యాంపస్‌లో మొత్తం ఎల్ఇడి లైట్లనే అమర్చే ప్రక్రియ ప్రారంభించింది.

అంతేకాకుండా మొత్తం టి.సిపార్డ్ క్యాంపస్‌లో అన్ని లైట్లు అన్ని విద్యుత్ పరికారాలు సౌరశక్తి జనిత విద్యుత్తుతో నడిపేందుకు ప్రణాళిక తయారు చేసింది. దీన్ని అమలు చేసేందు సన్నాహాలు జరుగుతున్నాయి.

7. ట్యూబ్‌లైట్లుకు మామూలు చోక్‌లు వాడకుండా ఎలక్ట్రానిక్ చోక్ వాడితే సామర్థ్యము పెరుగుతుంది.
8. రిఫ్రిజిరేటర్ వాడకంలో మనం కొన్ని మెళకువలు పాటించవచ్చు.

√ ఆహార పదార్థాలను వేడి చేసే ముందు కాని ఫ్రిజ్‌లో పెట్టేముందు కాని వాటిని సాధారణ స్థాయి ఉష్ణోగ్రతకు



తీసికొని రావటం చేయాలి.

√ ఫ్రిజ్ తలుపులను సాధ్యమైనంత త్వరగా తెరవటం/మూయటం చేయాలి.

√ సాధ్యమైనంతవరకు ఫ్రీజరు ఖాళీగా ఉండకుండా చూసుకోవాలి.

√ ఇస్త్రీ పెట్టె - ఇస్త్రీచేయవలసిన బట్టలనన్నీ ఒక్కసారి ఇస్త్రీచేయడం మంచిది.

√ సాధ్యమైనంత వరకు ఫ్యాన్లనే వాడుతూ ఏర్ కండిషనర్లను అవసరమైన మేరకే వాడడం. వాటిని అతి తక్కువ ఉష్ణోగ్రతకు సెట్ చేయకుండా సమతుల్యమైన ఉష్ణోగ్రతకే సెట్ చేయడం.

√ వాషింగ్ మెషిన్లను ఒకటి రెండు బట్టలను ఉతకటానికి కాకుండా పూర్తిగా నింపి వాడటం

**మన వంటగదిలో కూడా కొన్ని చిట్కాలు పాటిస్తే గ్యాస్/కిరోసిన్ ఆదాచేయవచ్చు. వీటిలో ముఖ్యమైనవి.**

√ గిన్నె పక్కల నుంచి మంట బయటకు వస్తే శక్తి వృధా అయిపోతుంది. అడుగున వెడల్పుగా ఉండే గిన్నెలనే వాడాలి.

√ తెరిచి ఉన్న వంట గిన్నె లేదా ప్యాక్ పైన మూత పెట్టండి, మూతలేని గిన్నెనుంచి వేడి బయటకి పోతుంది, మరింతగా ఇంధనాన్ని ఖర్చు చేస్తుంది.

√ గ్యాస్ స్టవ్‌లోని చిన్న బర్నర్‌ని లేదా కిరోసిన్ స్టవ్‌లో తక్కువ మంటని వాడటం వల్ల తక్కువ ఇంధనం ఖర్చువుతుంది.

√ మంచి కాంతితో, నిలకడగా, నీలంగా మంట వస్తుంటే అర్థం పటిష్టంగా మండుతోందన్న మాట. కాంతివంతమైన నీలం వచ్చేందుకు గ్యాస్/కిరోసిన్ స్టవ్‌ని రెగ్యులర్‌గా పరిశుభ్రం చేయాలి.

ఇంతవరకు మనం ముఖ్యంగా గృహాలలో, సంస్థలలో ఉపకరణాల వాడకం గురించి మాట్లాడాం మనదేశం ప్రధానంగా వ్యవసాయ రంగంలో కూడా వాడే పరికరాలు, మెషిన్ల విషయంలో కూడా కొన్ని జాగ్రత్తలు తీసికొంటే శక్తి ఆదా అవడమే కాకుండా రైతుకు నిర్వహణ ఖర్చుకూడా కొంతమేరకు తగ్గుతుంది అవేమిటో చూద్దాం.

(ఎ) తగిన సామర్థ్యముగల పంప్‌సెట్లనే రేటింగ్ చూసి వాడాలి. వాటి ధర ఎక్కువైనా అవి ఎక్కువ సామర్థముతో పని చేస్తాయి, మంచి మన్నిక కూడా కలిగి ఉంటాయి. మొత్తము మీద శక్తి ఆదాకు తోడ్పడతాయి. రైతుకు కొంతకాల వ్యవధి మీద గిట్టుబాటు అవుతాయి.

(బి) వ్యవసాయ పంప్‌సెట్ల నిర్వహణ ఓ అండ్ ఎం మాన్యువల్ ప్రకారము సరిగా జరిగేట్టు చూసుకోవాలి.

(సి) ఎక్కువ వ్యాసము కల పైపులను వాడాలి.




(డి) జి.ఐ పైపులకు బదులు హెచ్‌డిపిఇ పైపులు వాడితే శక్తి వినియోగం తగ్గుతుంది.

(ఇ) నీటి మట్టముకంటే 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో పంపు అమర్చకూడదు.

(ఎఫ్)ట్రాక్టర్ల నిర్వహణ టైము ప్రకారము ఓ అండ్ ఎం మాన్యువల్‌లోని సూచనల ప్రకారము జరిగేటట్లు చూడాలి (ముఖ్యంగా ఇంజిన్, టైర్లు, డీజిల్ ట్యాంక్, డీజిల్ పంపు, ఇంజెక్టర్లు డీజిల్ పైపులు విడి భాగాలు ఇంజన్ ఆయిల్, సరైనగేర్ల వాడకం పద్ధతి ఇత్యాదుల ద్వారా) లేకుంటే నిర్వహణవ్యయము పెరుగుతుంది. ఇంధన వ్యయం కూడా పెరుగుతుంది.

అన్ని రంగాలలోను ఎలెక్ట్రికల్ మరియు ఎలెక్ట్రానిక్ పరికరణాల విషయంలో బిఈఈ వారి రేటింగును పరిశీలించి కొనుగోలు నిర్ణయాలు తీసికొనాలి.

వాతావరణానికి హితకారిగా నుండి వనరుల సంరక్షణకు తోడ్పడటమే కాకుండా పరోక్షంగా శక్తి సంరక్షణకు కూడా తోడ్పడే కొన్ని చర్యలను చూద్దాం.

1. నీటి వృధా అరికట్టటం-గ్రామ పంచాయితీలు తమ గ్రామ ప్రణాళికలో భాగంగా పంచాయితీ త్రాగు నీటి ప్రణాళికను సమర్ధ వంతంగా తయారు చేసికొని అమలు చేసికొనటం.
2. సాధ్యమైనంత వరకు స్థానికంగా పండించిన కూరగాయలు, పండ్లనే ప్రోత్సహించాలి.
3. వ్యవసాయంలో తక్కువ నీటిని సంగ్రహించే పంటలనే సాధ్య మైనంత వరకు పండించాలి దానికి అనువైన సాంకేతిక పద్ధతుల గురించి తెలిసికొని పాటించాలి.
4. మొక్కలకు నీరు పోయటం ఉదయం సాయంత్రం వేళలలోనే చేయాలి.
5. సాధ్యమైనంత వరకు వ్యక్తిగత వాహనాలు వాడకుండా ప్రజా రవాణా వాహనాల ద్వారానే ప్రయాణించాలి. కార్లు నలుగురికి ఉపయోగపడేటట్లుగా సంస్థల్లో కార్ల సమీకరణ (పూలింగ్) చేయాలి.
6. సౌర పరికరాల (సోలార్ లైట్లు ఇత్యాదివి) వాడకాన్ని ప్రోత్సహించాలి. అలాగే ఇతర ప్రత్యామ్నాయ శక్తి వనరుల, వాడకానికి అమలులో ఉన్న పథకాలను వాడుకోవాలి.
7. రవాణా రంగంలో పెట్రోలు డీజిల్ వినియోగం ప్రముఖ స్థానం వహిస్తోంది. కనుక వ్యక్తిగత వాహన దారులు సంస్థలు రవాణా సంస్థలు ఈ క్రిందివాటిపై ఎప్పటికప్పుడు శ్రద్ధ చూపిస్తే వాహనదారులకు డబ్బు ఆదా అవటమే కాకుండా వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుంది. దేశానికి విదేశీమారకపు బిల్లును కూడా తగ్గిస్తుంది.

- సరైన డ్రైవింగ్ పద్ధతులను పాటించడం (ముఖ్యంగా గేర్లు , స్పీడు బేక్‌లు వేయడం ఇత్యాదులలో)
- వాహనానికి నిర్దేశించబడిన రీతిలో, నిర్దేశించబడిన కాల వ్యవధిలో సర్వీసింగ్ లేదా మెయింటెనెన్స్ కార్యక్రమాలు జరిగేటట్లు చూడాలి.

**ప్లాస్టిక్ వినియోగం**

ఈనాడు మనదైనందిన జీవితంలో ప్లాస్టిక్ వస్తువుల వాడకం ఒక భాగమైపోయింది. సూపర్ బజార్లు కిరాణాషాపులు, హూటళ్లు ఒకటేమిటి అన్ని రకాల వస్తువుల దుకాణాల్లో ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోతుంది. అట్లాగే ప్లాస్టిక్ బాటిల్స్ కూడా మనం విరివిగా వాడుతున్నాం. ప్రపంచ వ్యాప్తంగా గత 20 సంవత్సరాలలోని ప్లాస్టిక్ ఉత్పత్తి అంతకు మునుపు 100 సంవత్సరాల ఉత్పత్తి కంటే ఎక్కువగా ఉంది.

కాని కొన్ని క్షణాలు ఈ ప్లాస్టిక్కులు ఎట్లా ఉత్పత్తి అవుతున్నాయి, ఎంత మేరకు తయారవుతున్నాయి, ఈ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తరువాత చివరగా ఎలాంటి దుష్పరిణామాలు కలుగు తున్నాయి అనే విషయాలు తెలిసికొంటే మనం తీవ్రమైన ఆలోచనలో పడవలసిందే.

- సాధారణముగా పెట్రోలియం సహజవాయువులతో తయారైన పాలీఎథిలీన్ అనే పదార్థంతో ప్లాస్టిక్ బ్యాగులు తయారౌతాయి. ప్రపంచ క్రూడ ఆయిల్ ఉత్పత్తులలో దాదాపు 5% ప్లాస్టిక్ తయారీకి వాడటం జరుగుతోందని అంచనా
- సంవత్సరానికి ప్రపంచ వ్యాప్తంగా 320 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ పదార్థాలు తయారౌతున్నాయి. 5 బిలియన్ల ప్లాస్టిక్

బ్యాగులు తయారౌతున్నాయి.

- దీని వల్ల స్వాభావిక వనరులైన శిలాజ ఇంధనాలు తరుగుతున్నాయి.
- కొన్ని నిముషాలు లేదా గంటలు వాడి మనం పారవేసే ప్లాస్టిక్ బ్యాగులు క్షీణించటానికి వందలాది సంవత్సరాలు పడతాయి. వాతావరణము పైన మానవుల ఆరోగ్యము పైన దుష్ప్రభావము ఉండవచ్చని శాస్త్రజులు ఆందోళన వెలిబుచ్చినారు.
- వాడిన ప్లాస్టిక్ ఉత్పత్తులలో కేవలము 1% మాత్రము రీసైకిల్ అవుతున్నాయి. కనుక వీటిలో సింహభాగము ఏమవుతోందని పరిశీలిస్తే అవి ఉపరితలనీటి వనరుల్లో చేరి చివరికి ఏటా లక్షలాది టన్నుల పరిమాణంలో సముద్రాలలో కలుస్తున్నాయి.
- దీని ఫలితంగా వివిధ రకాల సముద్రజీవులు ప్లాస్టిక్ బ్యాగులను, ఇతర వస్తువులను ఆహారమని భ్రమపడి తిని అనారోగ్యం పాలై లక్షల సంఖ్యలో చనిపోతున్నాయి. ఇది జీవవైవిధ్యానికొక పెను సవాల్‌గా మారింది.
- ఒక అంచనా ప్రకారము సముద్రాలలో నాలుగింట ఒక చేప ప్లాస్టిక్ బారినపడుతోంది. దాని పర్యవసానంగా మత్స్యాహారులకు హాని కలగజేసే ప్రమాదముంది.
- విచ్చలవిడిగా పారవేసిన ప్లాస్టిక్ బ్యాగులు తిని పశువులు తీవ్ర అనారోగ్యానికి గురౌతున్నాయి.
- విచ్చలవిడిగా పారవేసిన ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కొన్ని చోట్ల డ్రైనేజి పైపులు బ్లాక్ అవుతున్నాయి.
- సమస్య తీవ్రత ఏ స్థాయికి చేరుకొనిందంటే ఐక్యరాజ్య సమితి పర్యావరణ ప్రోగ్రాము ప్రకారము సముద్రజలాలు ఇట్లే కలుషిత మవుతూ పోతే 2050 నాటికి సముద్రాలలో చేపల కంటె ప్లాస్టిక్ వస్తువులే ఎక్కువ ఉంటాయి.

ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టే ప్రయత్నంలో టి.సిపార్డ్ సంస్థ ఇప్పటికే తన క్యాంపస్‌లో ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని ఆపేసింది. తరగతి గదుల్లో, సమావేశ మందిరాల్లో త్రాగునీటికి ప్రత్యామ్నాయ పద్ధతిని ప్రవేశపెట్టింది.





కనుక పర్యావరణాన్ని కాపాడాలంటే, మానవ సమూహాలపై ప్లాస్టిక్‌ల దుష్ప్రభావము తగ్గించాలంటే, సముద్రజీవులను కాపాడి జీవవైవిధ్యాన్ని సంరక్షించాలంటే మనమందరము ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించటం మన తక్షణ కర్తవ్యం. దీనికి మన ముందు ఎన్నో మార్గాలున్నాయి.

| | | |
|---|---|---|
| ♦ షాపింగ్‌లో ప్లాస్టిక్ బ్యాగులకు స్వస్తి చెబుదాం | - | గుడ్డ సంచినే వాడదాం |
| ♦ ప్రతిసారీ వాటర్ బాటిల్స్ కొనడం ఆపేద్దాం | - | ఇంటి నుండి మళ్ళీ మళ్ళీ వాడదగు బాటిల్‌నే తీసుకువెళదాం |
| ♦ ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని ఆపేద్దాం | - | పేపర్ కవర్ కాని పేపర్ బ్యాగును కాని వాడదాం |
| ♦ ప్లాస్టిక్ స్ట్రా వాడకం నిలిపేద్దాం | - | పేపర్ స్ట్రా కాని పత్యామ్నాయ వస్తువులువాడదాం |

అంతేకాకుండా ప్లాస్టిక్ కవర్లు ఇలాంటివి ల్యాండ్‌ఫిల్ లేదా డంప్‌యార్డ్ లేదా నీటివనరులకు చేర్చడం తగ్గించడానికి వాటిని సదుపయోగం చేయటానికి కొన్ని పద్ధతులను పాటించవచ్చు

**ఉదాహరణకు**

- పైపులలో గ్యాపులను పూడ్చవచ్చు
- మన ఇళ్ళలో పండ్లను సరిగా నిల్వచేయటానికి వాడవచ్చు
- మొక్కల నిల్వ, రవాణాలకు వాడవచ్చు
- ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులను దిండు కవర్లులో నింపి దిండుగా వాడవచ్చు.

కనుక జాతీయాభివృద్ధితోనే కాకుండా మానవాళి శ్రేయస్సుతో ముడివడి ఉన్న శక్తి సంరక్షణకు అట్లే ప్లాస్టిక్‌ల వినియోగాన్ని తగ్గించడానికి మనందరము పాటు పడదాం.

**ఎ.నాగేశ్వరరావు**
సెంటర్ హెడ్, సి.డబ్ల్యూ.ఎస్, టి.ఎస్.ఐ.ఆర్.డి



# జాతీయత - జాతీయ పతాకం

ఒకే చోట నివసిస్తూ ఒకే రకమైన కష్టసుఖాలు అనుభవిస్తూ ఉండేవారందరికి " మనమంతా ఒక్కటే" అనే భావం ఏర్పడుతుంది. అది చాలా సహజంగా కూడా ఉంటుంది. దీనినే జాతీయత అంటారు. అనగా భారతీయులందరూ ఒకే జాతి. ఇంకా చెప్పాలంటే ఏదో ఒక రాజ్యానికి చెంది ఉండటాన్ని జాతీయత అంటారు. జాతీయ భావంతోనే దేశాన్ని ప్రేమించడం యిమిడి ఉంది. దేశ భక్తి అంటే అదే. జాతిని శక్తి కల దానిని చేయడంలోనూ వ్యక్తి దేశానికి విధేయుడిగా వుండటంలోనూ ఇది తోడ్పడుతుంది. జాతీయత అనేది ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని కల్గిస్తుంది.

అనాది నుండి ప్రతి జాతికి ఒక జెండావుంది. అర్జునిడి జెండా మీద ఆంజనేయస్వామి బొమ్మ ఉండేది. శాతవాహనుల జెండా మీద




సింహం గుర్తు వుండేది. శివాజీ జెండా మీద భవాని అమ్మవారి చిత్రం ఉండేది. ఈ ప్రకారము ప్రతి దేశము తన గత వైభవాలకు గుర్తుగా ఆశయాలు, నిదర్శనాలకు అద్దంగా జాతీయ పతాకాలను ఏర్పర్చుకొంటుంది. అందుకే "పతాకం మన ఆతర్మానికి ప్రతీక" అన్నారు. గాంధీజీ. యుద్ధ సమయంలో పతాకం చేతిలో ఉన్న వీరుడు పడిపోతుంటే మరియొక్క వీరుడు అందుకొని పతాకం పడిపోకుండా చూస్తాడు. అందుకే కాబోలు "ఝుండా ఊంఛా రహే హమారా" అని అంటారు.

మన దేశంలో మొట్టమొదటి సారిగా జాతీయ పతాకాన్ని కలకత్తలోని గ్రీన్‌పార్కులో 1906 ఆగస్టు 7వ తేదిన ఎగరవేశారు. దీనిలో ఎరుపు, పసుపు, ఆకుపచ్చ రంగుల అడ్డచారలు ఉన్నాయి. ఎరుపు చార మీద 8 తెల్లని పద్మాలు, పసుపు చార మీద "వందేమాతరం" అని దేవనాగరి లిపిలో అక్షరాలు ఉన్నాయి. ఆకుపచ్చ చార మీద సూర్యుడు, నెలవంక, చుక్క వున్నాయి. మదాంకామా ఆమె స్నేహితులు కొందరు విప్లవకారులు పారిస్ నగరంలో 1907 సం॥లో ఒక పతాకాన్ని ఎగరవేశారు ఇవీపైన పతాకం మాదిరే కొద్ది మార్పులతో వున్నది. 1917 సం॥లో మరొక్క పతాకం రూపొంధించారు. దీనిలో 7 నక్షత్రాలు వున్నాయి.

గాంధీజీ గారి అధ్యక్షతన 1921 సం॥ మార్చిలో విజయవాడలో కాంగ్రెస్ సమావేశం జరిగినది. తెలుగు యువకుడు పింగలి వెంకయ్యగారు ఆ సభలో పాల్గొన్నారు. ఆయన పతాకాలను గూర్చి బాగా పరిశోధన చేసినందున, తాను తయారు చేసిన పతాకం

నమూనాను గాంధీజీ గారికి చూపించాడు. తెలుగు యువకుడు పింగలి వెంకయ్య గారు రూపొందించిన పతాకంలోని మూడు రంగులు కాషాయం రంగు ధైర్యానికి, త్యాగానికి : తెలుపు శాంతి, సత్యాలకు : ఆకుపచ్చ ఆత్మవిశ్వాసం ఔదార్యానికి గుర్తుగా నిలిచినవి. ఈ నమూనా పతాకం గాంధీజీ గారికి బాగా నచ్చింది. తెల్లచార మీద చరఖా చేర్చమని గాంధీగారు కోరినారు. ఆ తరువాతి కాలంలో అఖిల భారత కాంగ్రెసు సంఘం ఈ పతాకాన్ని ఆమోదించినందున ప్రతి కాంగ్రెస్ సమావేశంలో ఈ మూడు రంగుల జెండానే ఎగురవేసేవారు. మూడు రంగుల పతాకంలో రాట్నమునకు బదులుగా అశోకుని ధర్మచక్రం ఏర్పర్చుటకు జాతీయ కాంగ్రెసు సంస్థ నిర్ణయించినది. అశోకుని ధర్మపాలన ప్రపంచం అంతటా గుర్తింపు, మన్ననలు పొందినందున ధర్మచక్రం మన జెండాలో వుండటం సమంజసమని అందరూ భావించారు. ధర్మచక్రంలో 24 ఆకులు ఉండాలని నిర్ణయించినారు. “చక్రం చలనానికి చిహ్నం మన దేశం ముందుకు పోవాలి అన్న ఆశయం కూడా దీని వల్ల వెల్లడవుతుంది.” అని మన పూర్వ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు అన్నారు.

మన ఆశయాలకు ఆదర్శాలకు చిహ్నంగా మన జాతీయ జెండా దీనిని చిన్న బుచ్చాలని పరాయి ప్రభుత్వం చాలా సార్లు ప్రయత్నం చేసింది. ఒకానొక్క రోజు నాగాపురిలో జాతీయ పతాక ఉత్సవం జరుగుతుంది ఆ ఊరేగింపు పెద్ద బజారు లోనికి పోకూడదని నిశేదమున్నా కూడా జమన్‌లాల్ జబార్, పటేల్ సోదరుల నాయకత్వంలో పెద్ద బజార్‌లోనికి ఊరేగింపు ఒక వాద్యమంగా సాగింది. అందుకు గాను ఎందరో వాలింటర్లు ఆనందంతో లాఠి దెబ్బలు తిన్నారు. మరియు జైలు శిక్షలు కూడా అనుభవించారు. 1947 ఆగస్టు 7న స్వామి రామానంద తీర్థ హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్‌లో త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఆ పతాకాన్ని నెహ్రూజీ స్వయంగా స్వామీజీకి ఇచ్చినారు. ఇందుకు నిజాం ప్రభుత్వం స్వామీజీతో పాటు అనేక మందిని నిర్బంధించింది. ఈ విషయమై ఒక పత్రికలో స్వామీజీ ఇలా వ్రాసారు. “ తుపాకి గుండు నా గుండెలో దూరి నేను ప్రాణం వదిలే సమయంలో కూడా జాతీయ పతాకాన్ని పట్టుకునే వుంటాను” బందర్‌లో తోట నర్సయ్య అనే కుర్రవాడు మూడు రంగుల జెండా ఎగరవేయడానికి స్థంబము ఎక్కుతూ వుంటే పోలీసులు ఎముకలు విరిగేటట్లు లాఠీలతో కొట్టారు. అయినా పట్టుదలతో ఎగరవేసిన తరువాతనే స్థంబము దిగాడు. అప్పటినుండి అతనిని జెండా వీరుడు అని పిలిచేవారు. వరంగల్లులో మొగిలయ్య అనే యువకుడు ఎగురుతున్న జెండాను దించి వేయడానికి ఒప్పుకోలేదు. నిజాం పాలకులు అతనిని ముక్కలు ముక్కలుగా చేసి చంపారు. ఉత్తరప్రదేశ్‌లో జెండా ఎగరవేయకుండా పోలీసులు కట్టుదిట్టం చేశారు. చుట్టు కాపలా వున్న పోలీసువలయం కన్నుగప్పి ఆడవేశంలో ఒక వ్యక్తి అనుకున్న సమయానికి వచ్చి జెండా కట్టి చక్కా పోయాడు. ఆ వ్యక్తి ఎవరో కాదు మన దేశ పూర్వ ప్రధాని అయిన లాల్ బహదూర్ శాస్త్రి.

మనం ఎంతో పవిత్రంగా భావించే మన జాతీయ జెండా గురించి కొన్ని ముఖ్య నిబంధనలు తెలుసుకుందాము. పతాక వందనానికి హాజరైన వారందరూ జెండాకు ఎదురుగా సావధానులై నిలబడి వందనము చేయాలి. ఏదో ప్రత్యేక సందర్భాలలో తప్పా సాధారణముగా సూర్యుడు ఉదయించినప్పటి నుండి అస్తమించే వరకు జెండా ఎగురుతూ వుండాలి. ఉత్సవ సమయాలలో జెండా పైకి ఎగురవేసేటప్పుడు వడివడిగానూ క్రిందకి దించుతున్నప్పుడు నిదానముగాను చేయాలి. ఇతర జెండాలతో కలిసి ప్రదర్శించవలసి వచ్చిన యెడల మన జెండాను అన్నింటికంటే కుడి భాగాన వుంచాలి. ప్రముఖ వ్యక్తులు మృత గౌరవంగా పతాకాన్ని సగానికి దించాలి. జెండా ఎక్కడ ఎగురవేసినా స్పష్టంగా కనిపించేటట్లు వుండాలి. దానిని అందరూ గౌరవ భావముతో చూడాలి. పేను తుఫాను వీస్తున్నప్పుడు పతాకాన్ని ఎగురవేయరాదు. ఊరేగింపుగా వెళుతున్నప్పుడు ముందు భాగానికి కుడి వైపుగా జెండా వుండాలి. జెండా పొడవు, వెడెల్పు మూడు రెండు నిష్పత్తిలో వుండాలి

**శ్రీ సి.ఎ. రుద్రయ్య**
జిల్లా శిక్షణా మేనేజరు







# తెలంగాణ హరితహారం పథకం క్రింద మొక్కలు నాటుట మరియు నాటిన మొక్కలను సంరక్షించుకొనుటకు కొన్ని సూచనలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పరిధిలో ప్రస్తుతం 24 శాతం భూములలో గల పచ్చదనాన్ని 32 శాతానికి పెంచాలనే ఉద్దేశ్యంతో 2015లో ఈప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని చేపట్టి గత 4 సం॥లుగా విజయవంతంగా అమలుచేస్తూ వున్నది.

**పథకం ముఖ్య ఉద్ధేశ్యం :**

- క్షీణించిన అడవుల పునరుజ్జీవనం
- ఉన్న అడవులను కాపాడుకోవడం.
- భారీస్థాయిలలో చెట్లు నాటడం తద్వారా వాతావరణ సమతుల్యాన్ని కాపాడడము భూమిలో తేమను నిలబెట్టడం.

**కార్యచరణ :**

- కార్యక్రమ సక్రమ అమలుకు గ్రామంలో ఎన్నికకాబడిన ప్రజా ప్రతినిధులు,గ్రామస్థాయి అధికారులు స్వచ్ఛంద సేవకులు, గ్రామ ఐక్యసంఘసభ్యులు మరియు గ్రామ పెద్దలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని క్రింది విధంగా కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలి.
- మొట్టమొదట మొక్కలు నాటుటకు అనువైన ప్రభుత్వ భూములను, ప్రభుత్వ కార్యాలయాలను, రోడ్ల కిరువైపు ఖాళీస్థలాలను మరియు ఇతర ప్రదేశాలను గుర్తించడం.
- ఆయా ప్రదేశాలకు అందుబాటులో వున్నటువంటి నీటి వసతులను గుర్తించడం(మొక్కలకు నీరు అందించుటకు)
- ఆయా ప్రదేశాలలోని భూముల రకాలను తెలుసుకోవడం.
- వ్యవసాయశాఖ,ఉద్యానవనశాఖ మరియు అటవీశాఖ అధికారుల సిఫారులమేరకు ఏ ప్రదేశాలలో ఎటువంటి మొక్కలు నాటాలో నిర్ణయించుకోవడం.
- నాటిన మొక్కలకు రక్షణ కల్పించే విధానం.
- నాటిన మొక్కలకు నష్టం కలిగించే వారిపై చర్యలు.
- ఈ కార్యక్రమానికి అనువైన ప్రభుత్వ పథకాల ద్వారా అవసరమైన సహాయ సహకారాలు పొందడం.

మహాత్మాగాంధీ జాతీయ ఉద్యాన పంటల పథకం క్రింద పండ్ల తోటల పెంపకం అనువైన రకాలు (పండ్లజాతులు)

- మామిడి – హిమాయత్,బంగినపల్లి,దశేరి మరియు కేసర్.
- సపోట – కాలిపట్టి,క్రికెట్‌బాల్.
- జామ – లక్నో 49, అలహాబాద్‌సఫేద్.
- సితాఫల్ – బాలానగర్
- నేరేడు – నరేంద్ర, జా32 మరియు స్థానికంగా లభించే మేలు రకాలు.

**నాటుకు అనువైన వృక్ష జాతులు:**

| ప్రదేశం | మొక్కల జాతులు |
|---|---|
| **1.** రోడ్డుకు ఇరువైపులా, ప్రభుత్వ ఖాళీ భూములు, కాలువగట్లు మరియు ప్రభుత్వ కార్యలయాలు<br>**2.** మట్టిలోతు తక్కువగా వుండే వాలు ప్రదేశాలు,నీటి లభ్యత తక్కువగా వుండే గుట్టలు ఎగుడు దిగుడు భూములు.<br>**3.** నీరు నిలువ వుండే లోతట్టు భూములు మరియు చెరువుల వెనుకభాగం (Tank fore shore).<br>4. చెరువులు మరియు చెక్‌డ్యామ్‌ల గట్లపైన,కాంటూర్(ట్రెంచ్‌ల గట్లపైన. | **1.** ఫలజాతులైన సపోట,జామ,శీతాఫలం,నేరేడు మరియు మామిడి ,నీడనిస్తూ అల్ప ఫల సాయం అందించే చింత,వేప,కానుగ, ఆకాశమల్లి, మర్రి, జివ్వి,రావి,పటోడియా, కేవలం నీడనిచ్చే, సుంకేసుల, దిరిసెనం, పచ్చతురారి,అడవితంగేడు, కలపనందించే టేకు మొదలైనవి.<br>2. ఫలసాయం అందించే సీతాఫలం, కలప, వంట చెరుకు మరియు పచ్చిమేతనందించే సుబాబుల్, నీడనిచ్చే రావి,మర్రి,జువ్వి.<br>3. రైతు పనిముట్లకు కలపనందించే నల్లతుమ్మ (బాబుల్).<br>4. కానుగ, అడవి తంగేడు మరియు సీతాఫలం. |

పై తెలిపిన వివిధ ప్రభుత్వ భూములే కాకుండా ప్రవేటు వ్యక్తులను,సంస్థలను మరియు రైతులను కూడా వారికి అనువైనరీతిలో మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహించి పచ్చదనాన్నిపెంపొదించవచ్చు.

**మొక్కల ఎంపిక, నాటుట మరియు తదుపరి చర్యలు**

- పై రకాల మొక్కలను కనీసం 2 సం॥వయస్సు తక్కువ కాకుండా నమ్మకమైన నర్సరీలనుండి మాత్రమే సేకరించుకోవాలి.
- మొక్క నాటటానికి రకాన్ని బట్టి అర మీటరు నుండి ఒక ఘనమీటరు వరకు గుంతను ఏర్పాటు చేయడం.
- మొక్క నాటే ముందు సిఫారుసు మేరకు సేంద్రీయ మరియు రసాయనిక ఎరువులు వాడటం.
- సిఫారసు మేరకు మొక్కకు మొక్కకు మధ్య దూరాన్ని పాటించడం.
- మొక్కలను సకాలంలో,సరియైన పద్ధతిలో అనువైన నేలలో నాటుకోవాలి.
- నాటిన వెంటనే తగిన నీటి వసతిని మరియు రక్షణ ఏర్పాటు చేసుకోవాలి.
- వీలైనచోట మొక్క మొదలు చుట్టూ కందకపు గుంత (ట్రెంచ్‌పిట్) ఏర్పాటు చేయడం ద్వారా మొక్కలకు రక్షణ కల్పించడం అలాగే వర్షపు నీరు నిల్వ ఉంచడం.
- వర్షపు నీటి నిల్వ కోసం మొక్కకు మొక్కకు మధ్య 3×1×1 వాలుకు అడ్డంగా మీటర్ల కందకాలు తవ్వడం, మట్టిని వాలుకు క్రింది వైపు వేయడం.
- ఇతర మొక్కలను అటవీశాఖ లేదా ఇతర ప్రభుత్వ నర్సరీల నుండి ఉచితంగా పొందవచ్చు.
- పై కార్యక్రమం విజయవంతానికి అందుబాటులో వున్న ప్రభుత్వ పథకాలు (మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జాతీయ ఉద్యాన పంటల పథకం మరియు ప్రధానమంత్రి క్రిషి సంచాయ్ యోజన పథకాలను వినియోగించుకోవచ్చు.
- అలాగే విద్యాసంస్థలు, కార్పొరేట్ ఆఫీసులు,బ్యాంక్‌లు మరియు ఇతర దాతల సహకారంతో మొక్కలకు శాస్వత రక్షణ వలయాలను ఏర్పాటు చేయవచ్చు. దీనికి తోడుగా గ్రామ సమీపంలోని కొండలు, గుట్టలలో వర్షం పడిన రోజున రెండు, మూడు రోజులు ముందుగా నీటిలో నానబెట్టిన సుబాబుల్ విత్తనాలను ఎక్కువ మోతాదులో వెదజల్లడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు.

**నారు మడుల (నర్సరీ) పెంపకం**

- నారు మడులు పెంచడానికి నీరు నిలువని ఎత్తైన ప్రదేశాలు ఎంచుకోవాలి.
- సమృద్ధిగా నీటి వసతి ఉండాలి
- బెడ్లు 1 మీ॥ వెడల్పు మరియు 10మీ॥ పొడవుగా తయారు చేసుకోవాలి.
- బెడ్లలో నారు పోసిన తదుపరి మొక్క ఎదిగిన తరువాత పాలిథీన్ పాకెట్లలో నాటుకోవచ్చు. లేదా నేరుగా విత్తనాలు పాకెట్లలో నాటుకోవచ్చు.
- పాకెట్ల సైజును బట్టి ఒక్కో బెడ్డుకు 400 నుండి 1200 వరకు ఏర్పాటు చేసుకోవచ్చు.

- పాలిథీన్ పాకెట్లు నింపడానికి రెండు భాగాలు ఎర్రమట్టి, ఒక భాగం ఇసుక, ఒక భాగం ఒండ్రుమట్టి మరియు ఒక భాగం పశువుల ఎరువు లేదా కంపోస్టు బాగా కలిపి నింపుకోవాలి.
- ఇలా నింపుకున్న పాకెట్లలో నేరుగా విత్తనాలు నాటుకోవచ్చు. లేదా నారు మడులో పెంచుకున్న మొక్కలను నెల రోజుల తరువాత పాకెట్లలో నాటుకోవచ్చు.
- మొక్కలు ఎదిగిన తరువాత అవసరాన్ని బట్టి సస్యరక్షణ చర్యలు తీసుకోవడం.

**మొక్కలు నాటుకునే విధానం**

- జూన్ మాసంలోగా మొక్కలు నాటుకునే ప్రదేశాలు గుర్తించుకోవడం
- గుర్తించబడిన ప్రదేశాలకు అనువైన మొక్కలు ఎంపిక చేసుకోవడం
- నాటుకునే మొక్క రకాన్ని బట్టి మొక్కకు మొక్కకు మధ్య దూరాన్ని ఏర్పాటు చేసుకోవడం
- ఆయా ప్రదేశాలలో ముందుగానే కనీసం 2×2 అడుగు గుంతలు త్రవ్వుకోవడం
- గుంత కనీసం 15 రోజులు ఆరిన తరువాత గుంతలను ముందుగా తయారు చేసుకున్న ఎర్రమట్టి, ఒండ్రుమట్టి ఎరువుల మిశ్రమంతో మూడు వంతులు నింపుకోవడం
- వర్షాలు రాగానే గుంతలలో సరియైన లోతులో మొక్కలు నాటటం
- నాటిన వెంటనే మొక్క చుట్టూ బలంగా తొక్కడం
- వెంటనే గుంత పూర్తిగా తడిచేటట్లు నీరు పోయడం
- వెంటనే ఒక పూతకర్రను నాటి తాడుతో చెట్టును కర్రను కలిపి కట్టడం
- అవసరం అనుకున్న చోట వెంటనే రక్షణగా ట్రీగార్డు కాని స్థానికంగా దొరికే కంపను గాని అమర్చడం
- క్రమం తప్పకుండా నీరు పోయడం
- మొక్కలను పశువులు ఇతరముల నుండి కాపాడుకోవడం

**నాటిన మొక్కలను సంరక్షించుటకు తీసుకొవలసిన జాగ్రత్తలు:**

నాటిన తదుపరి వివిధ కారణాల వలన నాటిన మొక్కలలో ఆశించిన స్థాయిలో బ్రతకకపోవడం, బ్రతికినా సరియైన పెరుగుదల లేకపోవడం గమనించదగ్గ అంశం.కొన్ని రకాల మొక్కలు వేగంగా పెరిగితే (ఉదా: సుంకేసుల, దిరిశెనం, వేప, రెయిన్ ట్రీ) మరికొన్ని చాల నిదానంగా పెంతుగుతాయి (చింత, కానుగ మొ॥) కొన్ని రకాల మొక్కలు వాటికి హాని కలిగినా మరలా చిగురించే స్వభావం కలిగివుంటాయి. కొన్ని మొక్కలను పశువులు మేస్తాయి. కొన్నింటిని మేయవు. కొన్ని మొక్కలు వర్షాభావ పరిస్థితిని తట్టుకుంటాయి కొన్ని తట్టుకొలేక ఎండిపోతాయి. కావున ఇటువంటి పరిస్థితులను ముందుగానే గమనించి పై పరిస్థితులకు అణుగుణంగా తగిన మొక్కలు నాటుకోవడం ముఖ్యంగా గమనించదగ్గ అంశం.

ఇకపోతే నాటిన మొక్కలకు కనీసం 10 అడుగులు పెరిగేవరకు (చిరుప్రాయంలో) రెట్టింపు జాగ్రత్తలు తీసుకోవడం రక్షణ ఏర్పాటు చేయడం, పాదులు చేయడం అవసరమైనప్పుడు నీరు అందించడం, పశువులనుండి కాపాడడం, మొక్క 8–10 ఎత్తు వరకు ఎప్పటికప్పుడు లేత దశలోనే పక్క కొమ్మలు కత్తిరించడం ఎండాకాలంలో కొమ్మలు కత్తిరించడం (ప్ర్యూనింగ్) వలన మొక్క ఎక్కువగా కొమ్మలతో గుబురుగా పెరిగే అవకాశం ఉంది. ఎండకాలంలో స్థానికంగా దొరికే పశువుల ఎరువు కంపోస్టు, కిచన్‌వేస్టు, ఎండుటాకులు మరియు ఇతర సేంద్రియ పదార్థాలను చెట్ల మొదలులో వేయుట వలన ఎండాకాలపు మాసములో చెట్టు పాదునుండి తేమ ఆవిరిని అరికట్టవచ్చు పాదలలో కలుపు మొక్కలు పెరగకుండా చేయవచ్చు. ఇటువంటి సేంద్రీయ పదార్థాలు కొంతకాలానికి కుళ్ళి మంచి ఎరువుగా తయారవుతాయి. ఇలాంటి చర్యలు చేపడితే ఈ పథకం ద్వారా అనతికాలంలోనే ఆశించిన ఫలితాలు సాధించవచ్చు.

**జి.జయపాల రెడ్డి**

డిప్యూటీ డైరెక్టర్(ట్రైనింగ్) మరియు సెంటర్ హెడ్

టి.ఎస్.ఐ.ఆర్.డి.

 

# తెలంగాణలో గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

తెలంగాణ ప్రభుత్వం కొత్త పంచాయతీ చట్టాన్ని అమలులోకి తెచ్చింది. కొత్తగా 4067 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. కొత్త చట్టం ప్రకారం ఒకొక్క గ్రామ పంచాయతీ రూ. 10 నుండి రూ. 25 లక్షల వరకు నిధులు పొందే అవకాశం ఏర్పడింది. ఇక గ్రామ పంచాయతీల స్థాయిలో అభివృద్ధికి నిధుల కొరత ఉండబోదు. పట్టణాలతో సమానంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించుకొనే వెసులుబాటు కలుగుతుంది. ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లకు అధనంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి నిధులు ఇవ్వడానికి చట్టపరమైన హక్కును కలిగించడంతో నిధుల కొరత ఉండబోదనే ధైర్య ఏర్పడుతుంది. స్థానిక అవసరాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా పథకాలను వినియోగించుకుంటూనే ఆర్థిక సంఘం గ్రాంట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధుల వరద ఉన్నందున గ్రామాలు ఇక అభివృద్ధికి చిహ్నాలుగా మారబోతున్నాయి. కొత్త గ్రామ పంచాయతీ చట్టం ద్వారా తెలంగాణ ప్రభుత్వం 4067 కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. దీనికి తోడుగా 2018-19 ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ. 1500 కోట్లు కేటాయించింది. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు గ్రామ పంచాయతీల అభివృద్ధి పైన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు తాగునీరు, సాగునీరు, విద్యుత్, మురుగునీటి పారుదల, అంతర్గత రోడ్లు, పారిశుద్యం, ఉపాధి, విద్య, కుల వృత్తులు వ్యవసాయం, రైతాంగానికి ఆర్థిక తోడ్పాటు తదితర అంశాల్లో ప్రగతిశీలకమైన మార్పును కోరుకుంటున్నారు. దీనికి అనుగుణంగా నిధులు కేటాయించడం జరుగుతుంది. ఐటినీ సామాన్యులకు దగ్గర చేయడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధికి అనుగుణంగా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నారు నిరుద్యోగ యువతకు వృత్తి శిక్షణ ఇప్పిస్తున్నారు గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహిస్తు న్నారు గ్రామాల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తున్నారు గ్రామాల నుండి వలసలు తగ్గించాలని గ్రామాలను ఉత్పాదక, ఉపాధి కేంద్రాలుగా మార్చాలని సంకల్పించారు. ఈ లక్ష్య సాధన కోసం కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు చట్టం ద్వారా అందించడం చరిత్రలోనే ప్రప్రథమం కావడం గమనార్హం. ప్రజా ప్రతినిధులు కూడా గ్రామాల అభివృద్ధికి తమ నిధులను కేటాయించే వెసులుబాటు కలిగించారు. ఇపటి వరకు గ్రామాలపై పెద్దగా దృష్టి పెట్టని ప్రజా ప్రతినిధులు కూడా నిధులు వ్యయం చేయడానికి ముందుకొస్తున్నారు రాష్ట్రంలో మొత్తం 12,751 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో కొత్తగా ఏర్పడినవి 4067 కాగా, 13ల ఎస్సీ గ్రామ పంచాయతీలు 1254 గిరిజన తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయి ఇక మీదట గిరిజన తండాల్లో గిరిజన సర్పంచులు పరిపాలన చేసుకొనే వెసులుబాటు కలగబోతుంది. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నుండి ఎస్టీ, ఎస్సీ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేసుకొనే అశకాశం ఏర్పడింది. గ్రామీణ ప్రజలు తమ గ్రామ అభివృద్ధికి నిధుల కోసం, అనుమతుల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూసే పరిస్థితి ఉండబోదు. చట్టం పరిధిలోనే నిధులు రాబట్టుకొనే అవకాశం ఉంటుంది. ఇతరత్రా పన్నుల్లో గ్రామ పంచాయతీల వాటాలను సకాలంలో తీసుకొనేందుకు అనుమతించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయడం పూర్తయినప్పటికీ న్యాయపరమైన చిక్కులతో పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించయడంలో జాప్యం అవుతుంది. ఎన్నికలు జరిగేంత వరకు ప్రత్యేకాధికారులతో గ్రామాల పరిపాలన సాగించేందుకు చర్యలు చేపట్టారు అన్ని గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించారు. వారికి విధులు, బాధ్యతలను తెలియచేశారు. పర్యవేక్షణ యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీల పరిధిలో పరిపాలన కుంటుపడకుండా చర్యలు తీసుకున్నారు. ఎన్నిక కాబడిన పాలక మండలి ఏర్పాటయ్యేంత వరకు గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించడానికి నిరంతర పర్యవేక్షణ అమలువుతుంది.

పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారు అధికారులకు మార్గనిర్దేశం చేస్తున్నారు హరితహరం, రైతుబంధు, కంటివెలుగు, ఉపాధి శిక్షణ తదిరత కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగే విదంగా చర్యలు





చేపట్టారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం గ్రామ పంచాయితీల సంఖ్య 12,751. ఇందులో కొత్త గ్రామ పంచాయతీలు 4,067 కాగా 1254 గ్రామ పంచాయతీల్లో వంద శాతం ఎస్టీలు ఉన్నారు. షెడ్యూల్డ్ కులాల గ్రామ పంచాయితీలు 1,311 ఉన్నాయి. 12,751 గ్రామ పంచాయితీల్లో 1,13,270ల వార్డులు ఉన్నాయి. అత్యధికంగా మహబూబ్ నగర్ జిల్లా లో 721 గ్రామ పంచాయితీలు ఉండగా అత్యల్పంగా మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లాలో 61 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లాల వారీగా గ్రామ పంచాయితీలు మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా – 61, రంగారెడ్డి – 560, వికారాబాద్ – 565, మహబూబ్ నగర్ – 721, వనపర్తి – 254, జోగులాంబ గద్వాల – 255, నాగర్ కర్నూల్ – 453, నల్లగొండ – 844, యాదాద్రి భువనగిరి – 401, సూర్యాపేట – 475, ఖమ్మం – 586, భద్రాద్రి కొత్తగూడెం – 478, వరంగల్ గ్రామీణం – 401, వరంగల్ పట్టణం – 130, మహబూబాబాద్ – 461, జయశంకర్ భూపాలపల్లి – 415, జనగామ – 300, కరీంనగర్ – 306, పెద్దపల్లి – 261, జగిత్యాల – 380, రాజన్న సిరిసిల్ల – 255, ఆదిలాబాద్ – 467, కుమ్రంభీం ఆసిఫాబాద్ – 334, మంచిర్యాల – 311 నిర్మల్ – 396, నిజామాబాద్ – 530, కామారెడ్డి – 526,మెదక్ – 469, సంగారెడ్డి 647 సిద్ధి పేట – 499 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అన్ని పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించి పని చేయిస్తు న్నారు. గ్రామీణాభివృద్ధితో పాటుగా గ్రామీణ పేదల జీనవ ప్రమాణాలు మెరుగుపర్చడం లక్ష్యంగా కార్యాచరణ అమలు జరుపుతున్నారు. రాష్ట్ర ప్రగతికి గ్రామాలు పట్టు కొమ్మలు అని విశ్వసించిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖరావు గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించి గ్రామాల అభివృద్ధిపై దృష్టి కేంద్రీరించారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో గ్రామాల రూపు రేఖలు మారిపోయాయి. రక్షిత మంచినీటి సదుపాయం ఏర్పడింది. అంతర్గతంగా సిమెంట్ రోడ్లు దర్శనమిస్తున్నయి వ్యవసాయ రంగంలో వృద్ధి స్పష్టంగా కనిపిస్తున్నది. గ్రామీణ నిరుపేదలకు ఉపాధి అవకావాలు మెరుగుపడుతున్నాయి. గ్రామీణ ఉత్పాదకత పెరిగింది. గ్రామాలు హరితవనాలుగా మారుతున్నాయి. గ్రామాల్లో విద్యావకాశాలు మెరుగుపడ్డాయి రైతులు అనేక విధాలుగా ప్రయోజనాలను అందు కుంటున్నారు. అంతర్జాలం ద్వారా గ్రామీణ యువత సేవలను పొందగలుగుతుంది. ఎంపిక చేసిన ధ్రువీకరణ పత్రాలను గ్రామ పంచాయతీల పరిధిలోనే తీసుకుంటున్నారు. మహిళలకు స్థానికంగా ఉపాధి అవకాశాలు బలపడుతున్నాయి. పొదుపు సంఘాలు ఆర్థిక కార్యకలాపాలను నిర్వహించి ఆదాయం పెంచుకుంటున్నాయి.

శంకర్ పతంగి





# మహిళా గ్రామసభల ఆవశ్యకత

పంచాయతీలలోని వివిధ కార్యక్రమాలపై చర్చించేందుకు వేదికైన గ్రామసభను మరింత పటిష్ట పరిచే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమాయత్తమవుతున్నాయి. ఇందులో భాగంగా మహిళలతో ప్రత్యేకంగా గ్రామసభలను నిర్వహించాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. సాధారణ గ్రామసభకు ముందురోజున మహిళలతోను సభను నిర్వహిస్తే వారి సమస్యలపై అవగాహన పెరిగి పరిష్కారాలకు కార్యాచరణ వీలవుతుంది అనేది కేంద్రం భావన. ఆలాగే తెలంగాణ రాష్ట్రం నూతన పంచాయతీ రాజ్ చట్టానికి అనుగుణంగా గ్రామ సభల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. సంవత్సరానికి ఆరు గ్రామసభలు నిర్వహించడం తప్పనిసరి చేసింది. వీటిలో రెండు గ్రామసభలు మహిళా సంభందిత అంశములపై చర్చించాలని, వారి సమస్యల పరిష్కారంపై ద ృష్టి పెట్టాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహిళా గ్రామసభ అవసరం,ఆవశ్యకతను పరిశీలిస్తే.....

స్థానిక పదవుల్లో గతంలో పంచాయత్ రాజ్ చట్టం ప్రకారం, మహిళలకు 33.3 శాతానికి తక్కువ కాకుండా రిజర్వేషన్లు కలిపించారు. 2006 లో జరిగిన ఎన్నికల వరకు ఇదే పద్ధతి అమలు అయింది. స్థానిక సంస్థల్లో మహిళలకు సగం స్థానాలు కలిపించాలనే డిమాండ్ నేపథ్యంలో 2011, ఏప్రిల్లో పంచాయతి రాజ్ సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. దీంతో గత స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా ప్రభంజనం వీసింది. స్థానిక సంస్థల్లోని మొత్తం పదవుల్లో సగానికి పైగా మహిళలే కైవసం చేసుకున్నారు.

పంచాయతి రాజ్ వ్యవస్థలోని గ్రామ పంచాయతి వార్డు సభ్యులు, గ్రామ సర్పంచ్, మండల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు(ఎంపిటిసి), మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు(జెడ్పిటిసి), జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు మొదలైన అన్ని పదవుల్లో మహిళలు సగం ఆ పైచిలుకు స్థానాలలో విజయం సాధించారు.

మహిళా సాధికారత విషయంలో ఇదొక గొప్ప ముందడగు. గ్రామీణ పరిపాలనలో ఇది విప్లవాత్మకమైన మార్పులను తీసుకొని వచ్చింది. ఈ అవకాశాన్ని గ్రామిణ మహిళలు చక్కగా ఉపయోగించు కున్నారు. గ్రామ సర్పంచులుగా,వార్డ్ సభ్యులుగా అనేక ఆటంకాలను, ప్రత్యేకించి పురుషస్వామ్య పోకడలను ఎదుర్కుంటూ వారు గొప్ప నాయకత్వ పటిమను చూపారు. చాలా చోట్ల పురుష సర్పంచులకు సాధ్యం కాని విజయాలు సాధించారు. తాము మరింత మెరుగైన నాయకత్వాన్ని అందించగలమని నిరూపించారు.

ప్రస్తుతం పలు రాష్ట్రాలలోని స్తానిక సంస్థల్లో 50% మేర మహిళ ప్రతినిధులు ఉన్నందున వారి భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు కేంద్రం పతక రచన చేస్తోంది. దేశవ్యాప్తంగా మహిళా సర్పంచులతో సహా మొత్తం 14.41 లక్షల మంది ఎన్నికైన మహిళా ప్రతినిధులు వున్నారు. మహిళా ప్రతినిధులు ఇంత మంది ఉన్నందున మహిళా సమస్యలపై దృష్టి సారించేందుకు వీలయ్యే వేదికలంటూ వుండటం అవసరం. కేంద్రం సూచించిన ప్రత్యేక మహిళా గ్రామసభ అలాంటి వేదిక కాబోతుంది.

**ప్రయోజనాలు :**

- గ్రామ సభ పలానా రోజున నిర్వహించ బోతున్నామని గ్రామంలో చాటింపు, వ్యక్తిగత సమాచారం, గోడ ప్రతులు, మైక్ అనౌన్సుమెంటు..తదితర మాధ్యమాలేన్నింటి ద్వారానో ఎంతగా ప్రచారం చేసిన.. గ్రామ సభ సమయానికి పట్టుమని పది శాతం కూడా ప్రజలు రాని సందర్భాలనే మనం తరచు చూస్తున్నాం. అదే పలానా రోజు మహిళా సమావేశాలు,సభలు నిర్వహిస్తున్నామంటే ఎనభై శాతం కంటే ఎక్కువ మహిళలు హాజరవుతారు. ఇదే స్పూర్తి 'మహిళా గ్రామసభ' కు లభిస్తుంది. పురుషాధీక్య ప్రపంచంలో, మహిళలు ముందుకు రాణి నేటి సమాజంలో, 'మహిళా గ్రామసభ'లు మహిళలకు మంచి వేదికలౌతాయి. స్వేచ్ఛగా తమ సమస్యలు, గ్రామ సమస్యలు చర్చించుకోవటానికి, పరిష్కార మార్గాలను అన్వేశించటానికి, అభివృద్ధికి మంచి బాటలౌతాయి
- మహిళా గ్రామసభల పుణ్యమా అని మహిళలకు చట్టాల పట్ల అవగాహన పెరుగుతుంది. చట్ట ప్రకారం తమకు అందాల్సిన సేవలు, అందాల్సిన పథకాల గురించి తెలుసుకుంటారు.
- గ్రామ సభకు హాజరైన మహిళలు ఒకరిని చూసి ఒకరు నిలదీయడం, ప్రశ్నించడం నేర్చుకుంటారు. తద్వారా తమకు రావలసిన లబ్ధిని పొందుతారు.
- గృహహింస, వరకట్న వేధింపులు వంటి మహిళా సమస్యలను చర్చించుకుంటూ..పరిష్కరించుకోవటానికి అవకాశం వుంటుంది.
- గ్రామంలో ఏ ఒక్క మహిళకో లేదా కొంతమంది మహిళలకో వచ్చిన సమస్యనో, ఎదురైన సంక్షోభాన్నో తమందరి ఇబ్బందిగా భావించడం మహిళల ప్రత్యేకత. వీటి గురించి చర్చించుకోవడానికి 'మహిళా గ్రామసభలు' మంచి వేదికలు అవుతాయి.
- సమాజం అంటే భయపడిపోతున్న మాహిళకు నువ్వు మనిషివే, నీకంటూ కొన్ని హక్కులున్నాయి, నీకు జరిగిన అన్యాయాన్ని నిలదియడానికి, అనేక వ్యవస్థలు వున్నాయని తెలుసుకోవడానికి, అర్థం చేసుకోవటానికి మహిళా గ్రామసభలు భరోసానిస్థాయి.
- చాల సందర్భాలలో చట్టం చేయలేని పనిని సామాజిక ఒత్తిడి చేయగలదు.. అలాంటి వాటిని మహిళా గ్రామసభల ద్వారా చేపట్టవచ్చు.
- మహిళా గ్రామసభల ద్వారా మహిళలలో ఏకాకితనం





పారిపోతుంది. సమస్య పరిష్కారానికి అనేక గొంతుకలు మద్దతు పలుకుతాయి. తద్వారా మహిళలకు ఇబ్బందులు తొలగిపోతాయి.

- గ్రామ అభివృద్ధి విషయంలో, గ్రామ సమస్యల విషయంలో మహిళలకు అనేక సందేహాలు వుంటాయి. వాటిని నివృత్తి చేసుకోవటానికి, సమస్యను విభిన్న కోణంలో ఆలోచించి అర్థం చేసుకోవటానికి అవకాశం వీటి ద్వారా లభిస్తుంది.
- కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలను ఏర్పరచటంలో మహిళలదే ప్రధాన పాత్ర. 'మహిళా గ్రామసభ' లలో వ్యక్తిగత మరుగుదొడ్ల అవసరం గురించి చర్చించడం ద్వారా అవి లేని కుటుంబాలను గుర్తించి, వారితో నిర్మింప చేయుటంలో మహిళలు భాద్యత తిసుకోగలుగుతారు.
- నేటి కాలంలో ఆధునికతవైపు అడుగులు వేస్తున్న వేల ఇప్పటికి గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. ఆడి పాడే వయస్సులోనే చిన్నారుల జీవితాలను సంసారం ఉభిలోకి నేట్టేస్తున్నారు. ఇలాంటి వివాహాలు గ్రామంలో జరగకుండ నిరోధించడానికి ఈ మహిళా గ్రామసభల్లో కార్యచరణను రూపొందించుకొని అమలు పరచవచ్చు.
- మహిళలు రాజకీయ భాగస్వామ్యాన్ని మరియు నాయకత్వాన్ని పెంపొందించుకుంటారు.
- మహిళలలు తమ శక్తి, సామర్తియాలను వెలికితీసి వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడగలుగుతారు.
- మహిళల భాగస్వామ్యాన్ని పెంచి, ప్రధాన నిర్ణయాలు తీసుకోవడంలో పాలుపంచుకునేల ఈ 'మహిళా గ్రామసభ' కృషి చేస్తుంది.
- లింగ సమానత్వం , జీవనోపాధులు, ఆరోగ్యం,విద్య, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలను గ్రామసభలో చర్చించుకోవడం ద్వారా మహిళలు మార్పు వైపు అడుగులు వేస్తారు.
- వ్యవసాయరంగంలో మహిళలది కీలక పాత్ర. గ్రామాల్లో అధిక శాతం మహిళలు ఈ రంగం పై ఆధారపడి వున్నారు. సాగుబడిలో వీరే ఎక్కువగా పాలుపంచుకుంటారు. అందువల్ల ఈ మహిళా గ్రామసభలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయి. పంటలు, ఛీడపీడలు, పురుగుమందులు, ఋణాలు, ఆధునిక పంటలు, సాగుపద్ధతులు, సబ్సిడీ విత్తనాలు, పంట నష్టాలు, పరిహారాలు, పంట భీమ ఇత్యాది సమగ్ర సమాచారాన్ని వ్యవసాయాధికారుల ద్వార నివృత్తి చేసుకోవచ్చు.
- వితంతువులు, జోగినిలు, అనాథలు, భీడి కార్మికులు, వికలాంగ మహిళలు, నిరుపేద మహిళలను ఈ గ్రామసభ ద్వారా గుర్తించి, వారికి తగిన సహాయ సహకారాలు అందించడం, ప్రభుత్వ పథకాలు అందేల చూసి సరైన జీవన భ్రుతి, ఉపాధి అవకాశాలు కలిపించవచ్చు.
- మహిళా సంఘాల ఏర్పాటు, సక్రమ నిర్వహణ, సమావేశాల ఏర్పాటు, పొదుపు, పావలవడ్డీ..ఇత్యాది వాటిలో ఎదురవుతున్న ఇబ్బందులను ఈ గ్రామసభ లో తోటి మహిళలందరితో, అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవచ్చు.
- గ్రామంలో నిరుద్యోగులైన యువతులను గ్రామసభ లో

గుర్తించి..వారికి ప్రభుత్వం లేదా వివిధ సంస్థల ద్వారా శిక్షణను ఇప్పించి, ఋణాలు అందేల చూసి ఉపాధి మార్గం చూపెట్టవచ్చు.

- నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి, వారికి అక్షరాస్యత ఆవశ్యకతను వివరించి, వారిని అక్షరాస్యులుగా మార్చడం ద్వారా గ్రామాన్ని సంపూర్ణ మాహిళ ఆక్షరాస్యత గల గ్రామంగా తిర్చిదిద్ధవచ్చు.
- గ్రామంలో మహిళల ఆభివ ృద్ధికి చేపట్టవలసిన పనులను, తీసుకోవలసిన చర్యలను గ్రామ పంచాయతికి సూచించవచ్చు.
- మహిళా గ్రామసభలో గ్రామంలో వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించి, లోపాలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తేవడం ద్వారా నిధుల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చు.
- ఈ మహిళా గ్రామసభలో గ్రామంలో పచ్చదనం ఆవశ్యకత గుర్తించి విరివిగా మొక్కలు నాటడం ద్వారా మహిళలంత తమ గ్రామాన్ని హరిత గ్రామంగా మార్చవచ్చు.
- మహిళా గ్రామసభకు హాజరైన మహిళలందరు ప్రతి మహిళ వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతపై చర్చించుకొని గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మార్చ వచ్చు.
- కేవలం మహిళలు మాత్రమే హాజరయ్యే ఈ గ్రామసభలో మహిళా సమస్యలను స్వేచ్ఛగా చర్చించుకొని, పరిష్కార దిశగా ప్రయత్నించ వచ్చు.
- ప్రతి పనిలో మహిళలకు సమాన వేతనం, హెూదా, గౌరవం, గుర్తింపు లభించేల ఈ మహిళా గ్రామసభలో కృషి చేయవచ్చు.
- గ్రామంలో సారా మహమ్మారివల్ల మహిళల జీవితాలు, సంసారాలు విచిన్నమౌతున్నాయి. దీంతో మహిళలు మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. దీనిపై ఈ మహిళా గ్రామసభలో చర్చించుకొని గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం విధించుకోవచ్చు.
- మహిళా గ్రామసభకు హాజరయ్యే ఆరోగ్య శాఖ అధికారులతో మహిళలకు సంభందించిన వ్యాధులు, ఆరోగ్య విషయాలపై సందేహాలను నివ ృతి చేసుకోవచ్చు.
- అంగన్వాడిల నిర్వహణ, మాతా -శిశు సంరక్షణ, గర్భినులకు పౌష్టికాహారం, తల్లిపాల ఆవశ్యకత, కౌమార యువతులు తదితర మహిళ సంబంధిత పథకాలపై సమిక్షించవచ్చు.
- భాల్య వివాహాలు, బాల కార్మికులు, భ్రుణ హత్యలు, గ ృహ హింస, లైంగిక వేధింపులు, వివక్షలు..లాంటి సామాజిక అంశాలను గుర్తించి వీటి నిర్మూలనకు ఈ మహిళ గ్రామ సభ ద్వారా పటిష్ట చర్యలు చేపట్టవచ్చు.

ఇలా మహిళా గ్రామసభలో మహిళా సంభందిత అంశాలేన్నింటినో చర్చించుకోవడానికి, పరిష్కార దీశగా కార్యాచరణ ప్రణాలికలు రూపొందించుకోవడానికి అవకాశం కలిపిస్తాయి. అందుకే కేంద్రప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం మహిళా గ్రామసభ నిర్వహణకు సమాయత్తమవుతోంది. 'నారి లేని ఇల్లు-నారి లేని విల్లు', కలకంటి కంటి కన్నీరొలికిన సిరిఇంట నుండ నొల్లదు సుమతీ! అన్నాడు సుమతీ శతకకర్త. 'నగృహం గృహమిత్యహు: గృహిణీ గృహ ముచ్చతే'. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా:' ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారన్నారు.

ఇవ్వన్నీ మహిళమూర్తి ప్రాశస్త్యాన్ని, విశిష్టతనీ, గొప్పతనాన్ని చెప్పేవే. మహిళని ఆరాధించడం మన సంస్క ృతిలో భాగం. స్వత:సిద్ధంగా ఉత్పత్తి కారకులైన మహిళమూర్తికి ఎంతో విలువ, గౌరవం ఇచ్చారు మన పూర్వీకులు. మహిళలు శక్తి విషయంలో, విద్యా సముపర్జనలో, పాలన వ్యవహారాల్లో, మరే రంగంలోనైనా పురుషులకు ఎంత మాత్రం తీసిపోరని ఎందరో ఎన్నో రకాలుగా నిరూపించారు.

మహిళా శక్తిని, యుక్తిని, ఓర్పుని, నేర్పుని సక్రమంగా సమర్ధంగా ఉపయోగించుకోలేని సమాజం, మహిళలని అవమానించి అణగద్రొక్కే సమాజం ఎప్పటికి అభివ ృద్ధి చెందదు. మాతృత్వమనే గొప్ప లక్షణం స్త్రీ మూర్తికి సహజశీలతను నేర్పింది. కుటుంబాన్ని చక్కదిద్దుకున్నట్లుగానే, సమాజాన్ని చక్కదిద్దే నేర్పు ఆమెకి వుంటుంది. సమాజ అభివృద్ధిలో, జీవన విధానంలో మహిళా పాత్ర ప్రముఖమైంది. అందుకే మహిళా శక్తిని ద ృష్టిలో వుంచుకొనే తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే ఆరు గ్రామ సభలలో రెండు గ్రామ సభలను మహిళా సమస్యల పరిష్కారానికి కేటాయించింది. ఇది పూర్తిగా అమలు జరిగితే మహిళా సాధికారతలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం మరో మైలురాయి అవుతుంది.

**కోరుకంటి మహేందర్ రావు**

కరీంనగర్,







# తెలంగాణ కంటి వెలుగు







ప్రపంచంలో తొలిసారి కంటి శుక్లాలను తొలగించిన వైద్యశిఖామని శుశృతుడు పుట్టిన ఈ దేశంలోని కోట్లమంది కంటిసమస్యలతో బాధపడుతున్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతులలో మరి ఏ ఇతర కారణాలతోనో మనదేశంలో అంధులు పెరిగేలా చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా 285 మిలయన్ల మంది ప్రజలు కంటి జబ్బులతో బాధపడుతుండగా ఒక్క భారతదేశంలోనే దాదాపు 40.2 మిలియన్ల మంది కంటి సమస్యలు కలవారు వాన్నారు. అయితే వారిలో కొంత మందికి ఏం చేసిన సమస్యలు తీరనివారు వున్నారు. మరి కొంతమంది చికిత్స చేస్తే తగ్గే కంటిజబ్బులు కలవారు వున్నారు. అయితే ప్రభుత్వాలు ఏనాడు ఈ సమస్యను అంత సీరియస్‌గా తీసుకోలేదు. కానీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని ఆదుకొని కంటి జబ్బులులేని రాష్ట్రంగా అవతరించాలని ఒక బృహత్తర ఆశయంతో ముందడుగు వేసింది.

విశేష పథకాలు... వినూత్న కార్యక్రమాలు! ఇది తెలంగాణ ప్రత్యేకత ఈ క్రమంలో ప్రజా సంక్షేమమే పరమావధిగా ఈ వినూత్న కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం దిగ్విజయంగా ప్రజల్లోకి తీసుకెళ్ళింది. అదే "కంటి వెలుగు" దేశంలోనే కాదు. ప్రపంచంలోనే ఎక్కడా కనీ వినీ ఎరుగని రీతిలో చేపట్టిన కార్యక్రమంలో ప్రభుత్వమే ఉచితంగా కంటి పరీక్షలు చేయిస్తూ అవసరమైన వారికి కంటి అద్దాలు, మందులు ఇస్తుంది. అంతే కాకుండా కంటి ఆపరేషన్లు ప్రభుత్వమే ఉచితంగా చేయిస్తూ మరో ఆదర్శ ప్రాయమైన విధానానికి శ్రీకారం చుట్టింది. హస్పటల్‌కు వెళ్ళాల్సిన పని లేకుండా ప్రజల వద్ద వైద్యాన్ని అందిస్తున్నారు. ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు అందుకుంటుంది. తెలంగాణ ప్రభుత్వం.

**ఈ పథకం ఆరంభం :-**

కంటి వెలుగు తెలంగాణ రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అంధించేందుకు ఈ పథకం రూపొందించుకుంది. ఈ పథకాన్ని ఆగస్టు 15 2018 మెదక్ జిల్లా మల్కాపూర్‌లో ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ రావు ప్రారంభించారు.




గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిగా, పట్టణాల్లో వార్డుల పరిధిగా కంటి వెలుగు క్యాంపులకు నిర్వహిస్తారు. ఈ క్యాంపులో ఒక మెడికల్ ఆఫీసర్, కంటి వైద్యుడు, ఏ.ఎన్.ఎమ్‌లు, సూపర్ వైజర్లు, ఆశావర్కర్‌లతో కూడిన ఆరు నుండి ఎనమిది మందితో కూడిన బృందం సేవలందిస్తుంది. ఈ వైద్య బృందం రోజుకు గ్రామ ప్రాంతాల్లో 250 మందికి పట్టణ ప్రాంతాల్లో 300 మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తారు.




ప్రతి గ్రామంలో 15 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహిస్తారు. పాఠశాల వయస్సు వారికి ఆర్.బి.ఎస్.కె. కార్యక్రమంలో భాగంగా పరీక్షలు నిర్వహించడంతో వారు మినహా రాష్ట్రంలో 3.5 కోట్ల మందికి పరీక్షలు నిర్వహిస్తారు. కళ్ళకు సంబంధిత మందులు, దృష్టి లోపమున్న వారి కోసం 40 లక్షల కళ్ళద్దాలు అందుబాటులో ప్రభుత్వం ఉంచింది. కంటి పరీక్షల నిర్వాహన పూర్తిగా మెడికల్ ఆఫీసర్ ఆద్వర్యంలో జరుగుతుంది. పరీక్షల నిర్వాహనకు అవసరమైన ఏర్పాట్లను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చూసుకుంటారు. అవసరమైన వారికి వైద్య చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రి తీసుకెళ్ళేందుకు ఏర్పాట్లు చేస్తారు. రోగుల వివరాలు సహ అవసరమైన ఏర్పాట్లు సమకూర్చుతారు. వివరాలతో నమోదులో మెడికల్ ఆఫీసర్, నేత్ర వైద్య నిపుణునికి ఏ.ఎన్.ఎమ్ లు సహాయం చేస్తారు. రక్త, మూత్ర పరీక్షల నమూనాలను సేకరిస్తారు. ఫార్మాసిస్టు పరీక్ష నివేధికల ఆధారంగా మందులు, కళ్ళాద్దాలను వైద్య నిపుణులు అందజేస్తారు. కంటి పరీక్షల శిబిరానికి గ్రామ ప్రజలను తీసుకొచ్చేలా ఆశా కార్యకర్తలు పని చేస్తారు.

కంటి వైద్య పరీక్షలు సాగు విధానంలో ముందుగా క్షేత్రస్థాయిలో అవగాహన కల్గిస్తారు. వైద్య బృందం ముందుగా గ్రామంలోకి పోయి ఇంటిఇంటికి రశీదులు అందజేస్తారు. వీరిని వారికి ఇచ్చిన రశీదులో



సూచించిన తేది నాడు వైద్య శిబిరానికి రావాలని సూచిస్తారు. ప్రభుత్వ కార్యలయాలు, పాఠశాలలు, పంచాయతీ భవనాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల్లో ముందుగా రశీదులు పరిశీలించి అనుమతి ఇస్తారు. రెండో భాగంగా వైద్యాధికారి పరీక్షించి లోపాలను పరిశీలిస్తారు. మూడో విభాగంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ లబ్దిదారుల ఆధార్ కార్డుతో టాబ్‌లో అన్ని వివరాలు పొందుపరుస్తారు. తదుపరి ఆఫ్తామాలజిస్టు యంత్రంతో పరీక్షిస్తారు. దృష్టి లోపాలు ఉంటే అద్దాలు వాడాలని సూచిస్తారు. ఇతని పర్యావేక్షణలో గ్లుకోమా, కంటి నరాలు దెబ్బతిని చూపు మందగించడం, రేచీకటి, మెల్ల కంటి లోపల శుక్లాలు, పాక్షిక అందత్వ సూచనలు ఉంటే వెంటనే లబ్దిదారుల అంగీకారంతో శస్త్రచికిత్సకు ఎంపిక చేసేందుకు చర్యలు తీసుకుంటారు.

కంటి వెలుగు కార్యక్రమం పక్కదారి పట్టకుండా ఉండేందుకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. శిబిరంలో పరీక్ష కోసం పేరు నమోదు నుంచి కంటి అద్దాలు అందించే వరకు ప్రతి ఒక్కటి అంతర్జాలంలో నమోదు అవుతుంది. ప్రతి వైద్య బృందానికి రెండు ట్యాబ్‌లు పంపిణీ చేసి ఇద్దరు ఆపరేటర్లను తాత్కలికంగా నియమించారు. ప్రతి అంశాన్ని విధిగా ట్యాబ్‌లో పొందుపరుస్తున్నారు. శస్త్ర చికిత్సకు ఎంపికైన వారి పూర్తి సమాచారాన్ని సమగ్రంగా సేకరిస్తున్నారు. రోజుకు ఎంత మంది పరీక్షలు చేశారు ఎన్ని అద్దాలు పంపిణీ చేశారు ఎంత మందికి శస్త్ర చికిత్సలకు ఎంపికయ్యారు అనే వివరాలను రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా తెలుసుకునే విధంగా సాఫ్ట్‌వేర్ రూపకల్పన చేశారు.

సర్వేంద్రియణాం నయనం ప్రదానం అన్న పెద్దల మాటలను తూచా తప్పకుండా అమలు చేస్తుంది మన తెలంగాణ ప్రభుత్వం. ఈ రాష్ట్రంలో అంధులు లేని ఆశయం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని వారి కుటుంబంలో వెలుగులు నింపుకోవాలని అంధత్వరహిత తెలంగాణను నిర్మించుకోవాలని కోరుకుందాం...

సి. హెచ్. రేణుక

Ayushman Bharat

Keep with your Health, Save your Wealth

# పేదల ఆరోగ్య భీమా - ఆయుష్మాన్ భారత్

భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రజలకు మెరుగైన ఆరోగ్య వసతులు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తూనే ఉన్నాయి. కానీ ఇప్పటికీ ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో లేని గ్రామీణ, పట్టణ ప్రజలు ఎంతో మంది ఉన్నారు.

దేశ ప్రజలందరికి సార్వత్రిక ఆరోగ్య అందుబాటును అందించాలనే దృక్పథంతో 2017లో కేంద్ర ప్రభుత్వం కొత్తగా జాతీయ ఆరోగ్య విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానం ద్వారా కేంద్ర ప్రభుత్వం కొన్ని వైద్య లక్షణాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేస్తుంది. దీనిలో భాగంగా 2018-19 సంవత్సర బడ్జెట్‌లో ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చారు. ఫలితంగా కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ అరుణ్ జెట్లీ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయనున్నట్లు అనాడే చెప్పారు. అయితే 72వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భముగా ఎర్రకోటపై జెండా ఎగురవేసిన అనంతరం దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడి దేశంలో 10

**జాతీయ ఆరోగ్య విధానం-2017**

**ఉద్దేశాలు :-**

1. సార్వత్రిక ఆరోగ్య అందుబాటును వేగవంతంగా సాధిచడం
2. ప్రభుత్వ వైద్య వ్యవస్థలపై ప్రజలకు నమ్మకాన్ని పునరుద్దరించడం
3. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల వైద్య లక్ష్యాలను మిళితం చేయడం
4. ప్రత్యేకమైన పరిమాణాత్మక ఉద్దేశ్యాలు, లక్ష్యాలను కలిగి ఉండటం

**ప్రాథమిక భావనలు :-**

1. వైద్య సంబంధిత వృత్తిలో ప్రావీణ్యతను, సమగ్రతను, నైతికతను పెంపొందించడం
2. వైద్యం పొందటంలో సమానత్వాన్ని పెంపొందించడం
3. వైద్య ఖర్చులు భరించగలిగితే స్థాయిలో ఉంచడం
4. సార్వత్రిక ఆరోగ్యన్ని అందుబాటులో ఉంచడం
5. రోగికి కేంద్రికృత, నాణ్యమైన సేవలను అందించడం
6. జవాబుదారీతనాన్ని పెంపొందించడం
7. ప్రభుత్వ, ప్రైవేటు వ్యవస్థల మధ్య సమ్మిళిత భాగస్వామ్యం
8. బహుళత్వాన్ని పెంపొందించడం
9. వికేద్రీకరణ చేయడం
10. కాలానుగుణంగా వైద్య వ్యవస్థలో సంస్కరణలు చేపట్టడం

**ముఖ్యాంశాలు :-**

- దేశ ప్రజల జీవన ఆయు:ప్రమాణాన్ని **2025** నాటికి **70** ఏండ్లకు పెంచాలి (ప్రస్తుతం **67.5** ఏండ్లు ఉంది)
- స్త్రీ సంతాన సాఫల్యతా రేటును **2025** నాటికి జాతీయ, ప్రాంతీయ స్థాయిలో **2.1** శాతానికి తగ్గించాలి.
- **2020** నాటికి రక్షిత మంచినీటి సౌకర్యాన్ని, పరిశుభ్రతను కల్పించాలి.
- పొగాకు వాడకంలో వాటాను **2020** నాటికి **15** శాతం, **2025** నాటికి **30** శాతం తగ్గించాలి.
- **2025** నాటికి స్థూల దేశీయోత్పత్తి (జీ.డీ.పి.)లో ఆరోగ్య రంగ వ్యయాన్ని **1.4** శాతం నుంచి **2.5** శాతానికి పెంచాలి.
- ఆరోగ్య రంగ వ్యయంలో రాష్ట్రాల వాటాను **2020** నాటికి బడ్జెట్‌లో **8** శాతం కంటే ఎక్కువ కేటాయించాలి.
- **2025** నాటికి జాతీయ స్థాయిలో, రాష్ట్రాల స్థాయిలో కుటుంబ నియంత్రణను **90** శాతానికి పైగా అమలు చేయాలి.
- **2017** నాటికి కాలా అజాద్, లింపోటిక్ ఫైలేరియాసిస్ వ్యాధులను నిర్మూలించాలి. అదే విధంగా **2018** నాటికి కుష్టు వ్యాధి నిర్మూలనకు కలిసి కృషి చేయాలి.






కోట్ల కుటుంబాలకు ప్రయోజనం కలిగించే ఆరోగ్య భీమా పథకం అయిన ఆయుష్మాన్ భారత్ అనే ఆరోగ్య భీమా పథకాన్ని ప్రకటించారు.

ఈ ఆయుష్మాన్ భారత్ ద్వారా సుమారు 40 నుండి 50 కోట్ల మంది సామాన్య ప్రజలకు లబ్ది చేకూరుతుంది. ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద ఎంపిక చేసిన ప్రతి కుటుంబానికి వార్షికంగా రూ. 5 లక్షల వరకూ ఆరోగ్య భీమా సదుపాయం కల్పించడం జరుగుతుంది.

ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైనదిగా భావిస్తున్న ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద పథకం జాతీయ ఆరోగ్య భద్రత పథకం పేరుతో అమలు చేయబోయే ఈ బృహత్తర కార్యక్రమాన్ని "మోదికేర్" గా కూడా వ్యవహరిస్తారు.

వైద్య అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసర చికిత్సలు నిరుపేదలకు అందని ద్రాక్షపండే అవుతుంది. మధ్య తరగతి ప్రజలు సైతం కుటుంబ సభ్యులకు అనూహ్యమైన ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆ ఖర్చులను భరించడానికి తల తాకట్టు పెట్టాల్సి వస్తుంది. దేశంలో సాలినా ఆరోగ్య సేవ కోసం రూ.5 లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. 60% మందికి పైగా ప్రజలు చికిత్స కోసం సోంతంగానే డబ్బు ఖర్చు చేస్తున్నారు. ప్రంచంలో ఇంత పెద్ద స్థాయిలో ప్రజలు ఎక్కడా ఆరోగ్య సేవల కోసం ఖర్చు చేయడం లేదు. ఈ పరిస్థితి నుండి ప్రజలను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య భద్రత తీసుకొచ్చిందనే చెప్పవచ్చు.

**ఈ పథకం అమలు–తీరుతెన్నులు :**

ఆయుష్మాన్ భారత్ ను తొలిదశలో దేశంలోని పదికోట్ల కుటుంబాలకు అమలు చేస్తారు. అర్హుల ఎంపికను 2011 నాటి సామాజిక, ఆర్థిక కుల జనాభా గణన ఆధారంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి వివరాలు ప్రామాణికంగా తీసుకుంటారు. ప్రతి కుటుంబానికి వార్షికంగా 5 లక్షలు చెల్లిస్తారు. కుటుంబ సభ్యుల గరిష్ట సంఖ్యపై పరిమితి లేదు. ఎంతమంది అయినా ఉండవచ్చు. కుటుంబం మొత్తం 5 లక్షలైనా లేదంటే ఒక వ్యక్తికి 5 లక్షలు అయినా ఉపయోగించు కోవచ్చు. ఈ పథకం క్రింద లబ్దిదారులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం ఉండదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో ఆ మొత్తాన్ని సమకూరుస్తారు. ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు ఈ వాటా 90:10 నిష్పత్తిలో ఉంటుంది. పూర్తి నగదు రహిత సేవలు అందిస్తారు. ఈ విధంగా ఇందులో చేరడానికి దరఖాస్తు లేమి అవసరం లేదు ఎస్.ఇ.సి.సి డేటాలో పేరున్న పేదలంతా అర్హులు అవుతారు. ఇది కేంద్ర ప్రయోజక పథకం అయినప్పటికీ అమలు భద్రత మాత్రం రాష్ట్ర ప్రభుత్వానికే అప్పజెప్పడం జరిగింది. అయితే ఈ పథకం విధి విధాన పరమైన ఆదేశాలు ఇవ్వడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని సాధించడానికి ఆయుష్మాన్ భారత్ జాతీయ ఆరోగ్య పరిరక్షణ మిషన్ కౌన్సిల్ (ఎ.బి.ఎన్.హెచ్.పి.ఎమ్.సి.) ప్రతిపాదనలో ఉంది. దీనికి కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ మంత్రి అధ్యక్షత వహిస్తారు. అదే విధంగా ఆయుష్మాన్ భారత్ – జాతీయ ఆరోగ్య పరిరక్షణ మిషన్ ఏజెన్సీ సైతం ఏర్పాటు చేస్తారు. ఇది సొసైటీ రూపంలో ఉండి కార్యకలాపాల నిర్వాహనకు ఉపకరిస్తుంది. ఈ పథకం అమలుకు రాష్ట్రాలకు స్టేట్‌హెల్త్ ఏజెన్సీలు అవసరం. రాష్ట్రాలు ప్రస్తుతం ఉన్న ట్రస్ట్, సొసైటీ, లాభాపేక్ష లేని కంపెనీ, రాష్ట్ర నోడల్ ఏజెన్సీ గానీ ఏర్పాటు చేసుకోవచ్చు. వీటి ద్వారా కార్యకలాపాలు నిర్వహించవచ్చు. స్టేట్ హెల్ ఏజెన్సీకి నిధులు సకాలంలో అందే విధంగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ఎ.బి.ఎన్.హెచ్.పి.ఎమ్.సి. నుండి రాష్ట్ర హెల్త్ ఏజెన్సీలకు నేరుగా బదిలీ చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలు వాటి వంతు వాటా గ్రాంట్‌ను జమచేసి పథకం అమలు చేయవలసి ఉంటుంది.

ఈ పథకంలో అన్ని రకాల తీవ్రమైన వ్యాధులు, ప్రమాదం, అత్యవసర సేవలను దీని క్రింద వర్తిస్తాయి. అన్ని రకాల చికిత్సలకు ప్రభుత్వం ముందుగానే ప్రామాణిక ధరలు నిర్ణయిస్తుంది. అన్ని రకాల మాధ్యమిక, సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు ఇందులో అవకాశం కల్పిస్తారు. ప్రభుత్వం అతి పెద్ద సంస్కరణగా తీసుకున్న ఈ జాతీయ పథకం గురించి అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. లబ్దిదారులు ఈ పథకం వల్ల కలిగే ప్రయోజనం అందిపుచ్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

**ఎం.ప్రదీప్ కుమార్**
రీసెర్చ్ అసోసియేట్, టి.ఎస్.ఐ.ఆర్.డి



# “రైతు భీమా” తెలంగాణ రైతన్నకు భీమా

తెలంగాణ ప్రభుత్వము ప్రవేశపెట్టిన “ రైతు బంధు” ప్రతి రైతన్నకు ఆనందాన్ని తెచ్చి పెట్టిన సంగతి తెలిసిందే, దీనికి కొనసాగింపుగా తెలంగాణ రైతులకు మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు అందిస్తున్న రైతన్నకు భీమా “రైతు భీమా”

పట్టాదారు పాసు పుస్తకం ఉండి, పెట్టుబడి చెక్కులు తీసుకున్న 18 సంవత్సరము నుండి 59 సంవత్సరముల వయస్సు కలిగిన రైతులకు గుర్తించి వీరందరికి భీమా సౌకర్యన్ని తెలంగాణ ప్రభుత్వం కలిగిస్తున్నది. దీని ద్వారా రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరైతుకు రూ. 5 లక్షల భీమా కల్పిస్తారు. ఈ పథకము యొక్క ఆశయమును గుర్తించిన మిగిలిన రాష్ట్రాల వారు ఈ పథకం భారతదేశ వ్యాప్తంగా ఆచరణ యోగ్యమైనదని భావిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 75% రైతాంగం ఉండగాఅందరూ కూడా సంపదలు కలిగిన వారు కాదు తెలంగాణ రైతాంగ జీవితాల్లో వెలుగులు నింపడానికి “ రైతు భీమా యోజన పథకాన్ని” ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది ఒక బంగారు పథకము.

**ఈ పథకంలోని ముఖ్యమైన అంశాలు :-**

1. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు, ఉత్పాదకత పెంపొంధించడానికి, వ్యవసాయదారులకు ఆర్థిక చేయూత నివ్వడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.
2. వ్యవసాయదారులను ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లడంలో ఇది తోడ్పడుతుంది.
3. సన్న, చిన్నకారు రైతులకు ప్రయోజనం తీసుకురావడానికి
4. ఏ వ్యవసాయదారుడైనా అకస్మాత్తుగా మరణించినట్లైతే 5 లక్షల భీమా అమలు అవుతుంది.
5. ఇంటి యజమాని అనుకోని మరణం వలన ఆ ఇంటిలోని వారికి జీవన, వసతి మొ॥ విషయాలలో ఇది తోడ్పడుతుంది.
6. తెలంగాణ వ్యవసాయ గణాంకాల ప్రకారము 58 లక్షల వ్యవసాయదారులు తమ సొంత భూములలో సాగు చేస్తున్నారు. ఈ పథకం వీరందరికి వర్తిస్తుంది.
7. దీనికి చెల్లించవలసిన ప్రతి సంవత్సర వాయిదాలను తెలంగాణ ప్రభుత్వమే చెల్లిస్తుంది.
8. రైతు బంధు పథకానికి రైతుభీమా కొనసాగింపు కాబట్టి రైతు బంధు పథకములో చెక్కులు పొందిన ప్రతి రైతుకు ఇది వర్తిస్తుంది.

ఈ పథకమును ప్రవేశ పెట్టడాపికి ముందు అనేక అంశాలపై వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, అనధికారులు, నిపుణులు మరియు రైతులతో సమావేశము జరపడం వలన, వీరందరి సూచనల ప్రకారము భారతదేశ జీవతభీమా సంస్థ ద్వారా దీనిని అమలుచేయాలని సూచించారు. దీనికి ప్రధాన కారణము ఈ సంస్థకు కేంద్ర ప్రభుత్వ సహకారముతో నడవడము మాత్రమే కాక కేంద్ర ప్రభుత్వం హామీగా ఉండడము వలన రైతులలో విశ్వాసము కూడా అధికమవడం వలన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ పథకానికి 04-06-2018 ఆమోద ముద్ర వేసినారు.

**ఈ పథకము పొందడానికి ఉండవలసిన అర్హతలు :-**

1. పట్టదారు పాసు పుస్తకం కలిగిన రైతులు, 18-59 సం॥ల వయస్సు 15-08-2018 నాటికి ఉన్నవారు అర్హులు.
2. ఎవరైనా కొత్తపట్టదారు ఆ సంవత్సరములో కలిసినట్లైతే వారికి సంబంధించిన సంవత్సరము భీమాను ప్రభుత్వం చెల్లించాలి.
3. ఏ రైతైనా తన వ్యవసాయ భూమిని ఏ కారణము చేతనైనా కోల్పోయినట్లైకలతే, ఆ రైతు ఆ సంవత్సరము వరకు భీమా పొందుటకు అర్హుడు
4. భీమా మొత్తం రూ. 5 లక్షలను ఆ రైతు ఎవరిని వారసులుగా ఉద్దేశిస్తారో వానికి చెల్లిస్తారు.
5. జి.ఎస్.టి.తో కలిపి సంవత్సరము భీమా చెల్లించే మొత్తం రూ.2271.50 పైసలను ప్రభుత్వమే చెల్లిస్తుంది. ప్రతి సంవత్సరము పునరుద్దరణ చేస్తుంది.
6. ప్రతి సంవత్సరము ఆగస్టు 1వ తేది నాటికి సంవత్సరిక వాయిదాను చెల్లించాలి.

**ప్రభుత్వం చేయవలసినవి :-**

తెలంగాణ ప్రభుత్వం తరపున కమీషనరు, వ్యవసాయ శాఖవారు నోడల్ అధికారి గా వ్యవహరిస్తారు. వ్యవసాయ విస్తరణ అధికారి గ్రామ స్థాయిలో వ్యవసాయదారులను గుర్తించి, వారి వివరాలను ప్రతి సంవత్సరము జూన్ నెల నాటికి అందించాలి. మార్పుల చేర్పులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి. ఆ వివరాలు

1. ప్రభుత్వము వ్యవసాయదారుల (పట్టదారుల) వివరాను ప్రతి నెల నమోదు చేసుకొని కార్పోరేషన్‌కు అందించాలి.
2. ప్రతి సంవత్సరము ఆగస్టు 1వ తేది నాటికి అర్హుల వివరాలను కార్పోరేషన్‌కు తెలియజేయాలి.
3. ఎల్.ఐ.సి.వారికి కావలసిన అన్ని వివరాలను ప్రభుత్వం అందజేయాలి.



4. నమోదు పత్రములోని వివరాలు అన్ని మాస్టర్ డేటా నందు ఉంటాయి.
5. ఏ పట్టాదారునికి అయినా స్త్రీ/పురుషునకు వేరు వేరు ప్రాంతాలలో భూమి ఉండి అన్నిచోట్లా పట్టాదారు పాసు పుస్తకములు ఉన్నట్లైతే కేవలం ఆధార్ నెంబర్ ద్వారా మాత్రమే వారికి భీమా అమలు చేస్తారు. దీనికి సంబంధించి కమీషనరు, వ్యవసాయ శాఖ వారు తగిన జాగ్రత్తలను తీసుకున్న తరువాతే ఆ డేటాను ఎల్.ఐ.సి. వారికి అందిస్తారు.
6. ఎల్.ఐ.సి. వారు వ్యక్తిగత భీమా ఐడిని, మాస్టర్ పాలసీ నెం.తో పాటుగా ప్రతి భీమాదారునికి అందిస్తారు. ఆ వివరములు అన్ని ప్రభుత్వము వద్ద కూడా ఉంటాయి.
7. వ్యవసాయదారుని వయస్సుకు ఆధారము ఆధార్ కార్డు నందు నమోదు చేయబడిన వయస్సు ఏ వ్యక్తి వయస్సు అయినా తారీఖు లేకుండా కేవలము సంవత్సరము ఒక్కటే వ్రాసినచో జులై 1వ తేదిని ఆ వ్యక్తి జననంగా నమోదు చేస్తారు.
8. ఒక రైతుకి ఒక భీమా మాత్రమే వర్తిస్తుంది. వ్యవసాయదారునికి వివిధ గ్రామాలలో, మండలాలలో, జిల్లాలలో భూమి ఉన్నా అతను కేవలము తనకు నచ్చిన గ్రామము పేరును భీమా నందు నమోదు చేసుకోవచ్చు








**వ్యవసాయదారుల జాబితా గురించిన వివరములు :-**

1. ప్రభుత్వం తరపున కమీషనరు, వ్యవసాయ శాఖవారు నోడల్ అధికారిగా ఉండి రైతుల యొక్క జాబితాను తయారు చేసి ఎల్.ఐ.సి. వారికి ఇస్తారు. ఎల్.ఐ.సి. వారు ఈ పథకమును అమలు చేస్తారు
2. పట్టదారు పాసు పుస్తకములు ఏ రైతునకు ఇచ్చారో వారి వివరములు రెవిన్యూ శాఖ వారు వ్యవసాయశాఖవారికి ఇస్తే ఆ వివరాల ప్రకారం ఆ జాబితా తయారు చేస్తారు. ఈ వివరాలను రెవిన్యూ శాఖవారు భూదస్త్రార స్వచ్చీకరణ తరువాత కలెక్టర్లు చే ధృవీకరించి సి.సి.ఎల్.ఎ. వారికి పంపించి యున్నారు.
3. అభ్యర్థుల (వ్యవసాయదారుల) వివరములు తెలియజేయు నమూనా ప్రక్రియా తెలుగు, ఇంగ్లీష్ నందు ఉంటుంది. ఈ ప్రక్రియ నందు వ్యవసాయదారుని పేరు, తండ్రి లేదా భర్త పేరులను ఇంటి పేరుతో సహా ఆ పత్రము యొక్క రెండు వైపులా వ్రాయాలి.
4. కలెక్టర్లచే ధృవీకరించిన పట్టాదారు పాసు పుస్తకము వివరములను జిల్లా వ్యవసాయ అధికారి కి అంధించిన వారు సహాయ సంచాలకులు వ్యవసాయ మరియు మండల వ్యావసాయ అధికారి లు కలిసి వ్యవసాయ విస్తరణ అధికారి లకి అందిస్తారు. వ్యవసాయ విస్తరణ అధికారులు స్వయంగా వ్యవసాయదారుని వద్ద నుండి నమోదు పత్రాలను పూరించి తీసుకోవలెను. దీనికి సంబంధించి ప్రత్యేక ఉత్తర్యులను ఇవ్వడం జరిగింది.
5. రెవిన్యూ శాఖవారు ఇచ్చిన వివరముల ఆధారముగా ఎ.ఇ.ఓ.లు జూన్ 2018 వ్యవసాయదారుల నమూనా పత్రాలను తయారు చేయించి వరుస సంఖ్యలో అమర్చవలెను. అందువలన భవిష్యత్తులో ఏమైనా మార్పులు, చేర్పులు చేయుటకు వీలవుతుంది.
6. వ్యవసాయదారుడు తన వైపు నుంచి ఒక(వారసుని) నామినిని తెల్పి అతని వివరములు కూడా ఇవ్వాలి. నామిని వయస్సు 15 సంవత్సరాల కన్నా తక్కువైనచో అతనికి యొక్క సంరక్షకుని వివరములు తెల్పాలి. నామినీకి అతనికి ఉన్న బంధుత్వమును కూడా తెలపాలి.
7. వ్యవసాయదారునికి ఆధార్ కార్డు లేనిచో ఇప్పుడు నమోదు చేయించుకోవాలి. ఇది వయస్సు మరియు పేరునకు సంబంధించి పూర్తి ఆధారము కనుక వ్యవసాయ విస్తరణ అధికారి వ్యవసాయ దారుని ఇంటికి వెళ్ళి వారి వద్ద నుండి కొత్త పట్టాదారు పాసు పుస్తకము మొదటి పేజీని మరియు నమోదు పత్రముతో జతచేసి తీసుకోవాలి. దీనికి రైతు సమన్వయ సమితులు వారి సహకారము తీసుకోవచ్చును. ఈ వివరములు అన్ని సాంకేతిక నమూనాలో భద్రపరచవలెను. దీనికి సంబంధించి వ్యవసాయ విస్తరణ అధికారి పై మండల వ్యావసాయ అధికారి కు పూర్తి అధికారము ఉంటుంది. వ్యవసాయ విస్తరణ అధికారి తెలిపిన వివరములు మండల వ్యావసాయ అధికారి 100శాతం పరిశీలించి తరువాత మాత్రమే సాంకేతిక నమూనాలో భద్రపరచవలెను.
8. జిల్లా వ్యాప్తంగా అర్హుల జాబితాను తయారు చేసి పంపవలసిన బాధ్యత జిల్లా వ్యవసాయ అధికారికి ఉంటుంది. అదే ఎల్.ఐ.సి. వారికి పంపించడం జరుగుతుంది.
9. ఎల్.ఐ.సి. వారికి ఎప్పుడైనా జాబితాను పరిశీలించే అధికారం ఉంటుంది.

ఈ కార్యక్రమమును ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు తగిన రీతిలో ప్రకటనలు చేయడం టామ్ టామ్ వేయడము టివీల నందు ప్రకటించడం వంటివి చేపట్టాలి. అంతే కాకుండా ఆ గ్రామాన్ని వదిలి వేరే ప్రాంతాలలో నివసిస్తున్న భూ యజమానులకు సంబంధించిన వివరములను గ్రామ సర్పంచ్, రైతు సమన్వయ సమితుల వారి సహాయంతో తెలుసుకొని వారిని కూడా ఈ పథకములో చేర్చాలి.



మండల వ్యవసాయ అధికారి ప్రతి నెల 5వ తేది నాటికి కొత్తగా పట్టా పొందిన పట్టాదారుల వివరములు తెలుసుకొని వారికి నమోదు పత్రం ఇచ్చి వారి వివరమును కూడా జిల్లా వ్యవసాయ అధికారి వారికి పంపించవలెను.

వ్యవసాయదారులు నమోదు చేసిన పత్రాలు, రెవిన్యూ గ్రామాల వారిగా భద్రపరిచే బాధ్యతను సహాయ సంచాలకులు వ్యవసాయ శాఖ వారిది ఈ పత్రాలు కనీసము రెండు సంవత్సరాల వరకు భద్రపరచాలి. వివాధము పరిష్కరించబడిన పత్రాలను కనీసము 10 సంవత్సరములు భద్రపరచాలి.

"ఆధార్ సంఖ్య ఆధారముగా" డేటాలో ఏమైనా మార్పులు చేయవలెననగా ఎన్.ఐ.సి.వారు చేస్తారు. వారసులను మార్పు చేసుకొనుటకు వ్యవసాయదారునికి ఒక ప్రత్యేక పత్రమును ఇస్తారు. ఆ పత్రాన్ని వ్యవసాయదారుని అసలు నమోదు పత్రమునకు జత చేయాలి. వ్యవపాయదారుని భీమాధృవీకరణ పత్రమును ఎల్.ఐ.సి. వారు రెవిన్యూ గ్రామల వారిగా, మండలముల వారిగా జిల్లా వ్యవసాయ అధికారికి ఇస్తారు.

ఈ పథకము ఒక పూర్తి సంవత్సరము కాలం ఉంటుంది. అనగా ఆగస్టు 15వ తేది 2018 నుండి ఆగస్టు 14 2019 వరకూ తరువాత ప్రతి సంవత్సరము పునరుద్ధరిస్తారు.

అవాంచనీయ కారణాల వలన రైతు చనిపోతే అతని వారసునిగా రైతు పేర్కొన్న వ్యక్తి(నామిని) యొక్క బ్యాంక్ ఖాతానందు భీమా సోమ్ము జమచేస్తారు. దీనికి సంబంధించి కావలసిన కాగితములు ఎల్.ఐ.సి వారు ధృవీకరిస్తారు. నామిని యొక్క బ్యాంక్ వివరాలు మరణించిన రైతు యొక్క ఆధార్ కార్డు, మరణ ధృవీకరణ పత్రము మొదలైన వివరాలు ఇవ్వాలి. వ్యవసాయ దారుని మరణానంతరము నామిని బ్యాంక్ అకౌంట్ నందు సాంకేతిక బదిలీ ద్వారా సొమ్ము జమ చేయబడుతుంది. అన్ని రకాల కాగితములు ఇచ్చినా కూడా పది దినములలో సొమ్ము నామినీ అకౌంట్ నందు జమ చేయబడినచో ఆ రోజులకు బ్యాంక్ వడ్డీని జతచేసి ఇవ్వవలసిన బాధ్యత ఎల్.ఐ.సి. వారిది.

సంవత్సరము వారి ప్రీమియం చెల్లించక పోయినా, రైతన్న వయస్సు 60 సంవత్సరము వచ్చినా లేక రైతుకు భీమా రద్దు అవుతుంది. ఈ భీమా నందు చమోదు చేసుకున్న రైతుకే ఇది వర్తిస్తుంది కానీ బదిలీ చేయడం వేరొకరి పేరిట వ్రాయటం మొ॥ చేయుటకు వీలు కాదు.

ఎల్.ఐ.సి. వారు కూడా దీనికి సంబంధించి తగిన ప్రచారము చేయవలెను మరియు తగిన శిక్షణను నోడల్ అధికారులకు ఇవ్వవలెను. ఎల్.ఐ.సి. వారి వద్దకు వచ్చిన ఏ విధమైన విచారణ దరఖాస్తులు అయినా అవి అందిన నాటి నుండి 30 రోజులలోగా వారు పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలి. ఈ పథకం అమలులో వచ్చే సాధక బాధకాలను పరిశీలించి తగిన ఉత్తర్వులు ఇచ్చే అధికారం ప్రభుత్వము వారికే ఉంటుంది. పథకం అమలులో ఏమైనా మార్పులు, చేర్పులు చేయవలసి వచ్చినచో ఈ పథకం అమలుకు ఇంకా సులభతరం చేయుటకు అధికారం ప్రభుత్వానికి కలదు.

పట్టాదారులు సాగుచేసుకొను భూములకు సంబంధించిన అసలు కాగితములో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రధించిన తగిన సూచనలు పొందగలుగుతారు.

**టి.హరిచందన**




# ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన (*PMKSY*) వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమము

భారత ప్రభుత్వం ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన (*PMKSY* ) స్కీమ్‌కు ఆయోదము తెలిపింది. ఈ స్కీమ్ నందు ప్రస్తుతము అమలులో ఉన్న *AIB, IWMP* మరియు *NMSA* అను కార్యక్రమములను అనుసందానించినది

ప్రస్తుతం అమలులో ఉన్న (*IWMP*) కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన (*PMKSY* ) వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమముగా మార్చడం జరిగినది.

ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన (*PMKSY* ) వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమము యొక్క ప్రాధాన్యత అంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. ప్రస్తుతము *IWMP* కార్యక్రమము ద్వారా అమలు చేయుచున్న అన్ని కార్యక్రమాలు ఎధావిధిగా కొనసాగించబడుతున్నవి.
2. *IWMP* కార్యక్రమములో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి దాని ద్వారా *PMKSY* పథకములోని ఇతర కార్యక్రమాల ద్వారా *AIB, IWMP* (ప్రతి చినుకు నీరు) *PMKSY* (ప్రతి నీటి చుక్క అధిక దిగుబడి) మరియు *PMKSY* వాటర్ షెడ్ అభివృద్ధి చేయవలెయును ఈ కార్యక్రమము అమలుకు సంబంధించిన మంత్రిత్వ శాఖలు మార్గదర్శక సూత్రాలు ఇవ్వబడును.
3. *IWMP* లో క్రొత్త కార్యక్రమాలు ఆమోదం గురించి కాకుండా ప్రస్తుతం అమలులో ఉన్న మరియు ముగింపు దశలో ఉన్న వాటర్ షెడ్ ప్రాజెక్ట్‌లను మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం అనుసందానంతో పూర్తి చేయవలెను.
4. *PMKSY* వాటర్ షెడ్ కార్యక్రమానికి నిధులు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయ కార్యక్రమాల అమలు ప్రకారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మరియు నీతి అయోంగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి (60:40) నిష్పత్తి చొప్పున రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు అందు చున్నవి.
5. *PMKSY* వాటర్ షెడ్ కార్యక్రమ పరిపాలనా నిమిత్తం 9 శాతం నిధులు చెల్లించబడును.
6. జిల్లా వారి ప్రణాళిక తయారీలో *PMKSY* వాటర్ షెడ్ ×××× కార్యక్రమాలను డి.పి.ఆర్. రూపంలో డి.ఐ.పి.లో పొందు పరచబడును.
7. *PMKSY* పథకానికి రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ శాఖ నోడల్ ఏజెన్సీ గా వ్యవహరిస్తుంది. జిల్లాల్లో ప్రణాళిక తయారు చేయబడి మరియు క్రోడికరించి కేంద్ర ప్రభుత్వానికి నివేధిక అందజేసే భాధ్యత కూడా వ్యవసాయ శాఖ వారిదే.

**_PMKSY_ వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమము :-**

సామార్థ్యం మేరకు దిగుబడి ఇవ్వని భూముల యొక్క ఉత్పాదకతను భూసార సంరక్షణ, పచ్చదనం అభివృద్ధి వంటి సమగ్ర చర్యలు వాటర్ షెడ్ కార్యక్రమంలో చేర్చబడతాయి. భూమిలేక భూమిపై ఆధారపడి వనరులు లేని పేద ప్రజల యొక్క జీవనోపాదులను పెంపొంధించు లక్ష్యంతో వాటర్ షెడ్లు అమలు అవుతున్నాయి.

**వాటర్ షెడ్ నిర్వచనం :-**

వాటర్ షెడ్ అంటే నీటి పరివాహక ప్రాంతం ఎత్తైన ప్రదేశములో





పడిన వర్షపు నీరు చిన్న చిన్న వాగులు, వంకల ద్వారా పల్లపు ప్రదేశానికి ప్రవహిస్తూ ఒక మార్గం ద్వారా బయటకి వెళ్ళే ప్రాంతాలన్నింటి కలిపి వాటర్ షెడ్ అంటారు.

**వాటర్ షెడ్ యొక్క ఆవశ్యకత :-**

పేదరికం నీటికొరత భూగర్భ జల మట్టాలు వేగంగా అంతరించి పోవడం, క్షీణస్థితిలో ఉన్న జీవావరణ వ్యవస్థలు, గాలి, నీరు ద్వారా నేల కోత జరుగుతూ, భూమి క్షీణతకు గురి కావడం వర్షాపాతాన్ని చాలా తక్కువ సామర్థ్యంలో వినియోగించుకోవడం అధిక జనాభా ఒత్తిడి, పశుగ్రాస కొరత తీవ్రంగా ఉండటం నీటి వినియోగ సామర్థ్యంలో అవసరమైనంత పెట్టుబడులు లేకపోవడం ఆధారపడదగిన లాభసాటి అయిన మార్కెటింగు అవకాశం లేక పోవడం మౌలిక సదుపాయాలు తగినంత లేక పోవడం మొ॥లగు సమస్యలు అధిగమించడానికి వాటర్ షెడ్ కార్యక్రమము ఎంతో అవసరము.

నేల, నీరు మరియు వృక్ష సంపద యొక్క సంరక్షణ, అభివృద్ధి పరుచుటకు వివిధ పనులు చేపట్టడంతో పాటు పేద-నిరుపేదలకు సుస్థిరమైన జీవనోపాధి అవకాశాలను కల్పించుట ద్వారా పర్యావరణ సమతుల్యము మరియు ప్రజల యొక్క ఆర్థిక, సామాజిక స్థితిగతులను పెంపొంధించు లక్ష్యంగా *PMKSY* రూపొంధించబడినది.

**వాటర్ షెడ్ ఉద్దేశ్యము :-**

- నేల, నీరు మరియు వృక్ష సంపదలను సక్రమంగా వినియోగించుట
- సమస్యలు తాము తీర్చుకోవడంలో ప్రజల సామర్థ్యాన్ని పెంపొందించడం
- పేదల వ్యక్తిగత భూములు, పశువులు, పండ్ల తోటలు, చేపల పెంపకం వంటి వాటిలో ఉత్పాదకత పెంపొందించడం
- పేదల యొక్క ప్రస్తుత జీవనోపాదులను మెరుగు పర్చుకోవడం,



కొత్త జీవనోపాధి అవకాశాలు సృష్టించి, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చడం
- పనులు, ఆస్తుల నిర్వాహణ, మరమ్మత్తులకు ప్రజలే పూర్తి బాధ్యత వహించేలా ప్రోత్సహించాలి.
- స్థానిక, సాంప్రదాయ విజ్ఞానానికి ప్రోత్సాహం

**కీలక అంశాలు :-**

- సగటున 1000-5000 హెక్టార్ల విస్తీర్ణము కలిగి యున్న కొన్ని గ్రామాల సముదాయాలను ఒక యునీట్‌గా చేపడతారు.
- పథకం అమలు మరియు పర్యవేక్షణ అధికారాలు రాష్ట్రస్థాయి నోడల్ ఏజెన్సీకి ఉంటాయి.
- రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పలు రంగాల సాంకేతిక నిపుణులతో కూడిన ప్రత్యేక సంస్థల ఏర్పాటు.
- ప్రాజెక్టు కాలవ్యవధి 4 నుండి 7 సం॥ల వరకు.
- వ్యవసాయ అధికార జీవనోపాధుల దృక్పథం
- శాస్త్రీయ పద్ధతిలో ప్రణాళిక తయారు చేయుట
- ప్రగతి సాధించిన ప్రాజెక్టును ముందుగా మూసి వేసే సౌకర్యము.
- పథకం అమలులో సంబంధం ఉన్న అబ్ధిదారులు, సంస్థలు, సిబ్బందికి శిక్షణా సామరథ్యం పెంపుదల చేపట్టుట

**వాటర్‌షెడ్లను ఎంపిక చేయదానికి ప్రామాణికాలు :-**

- తీవ్రమై త్రాగు నీటి కొరత ప్రాంతాలు
- భూగర్భ జల వనరులు అధికంగా ఉపయోగించడం
- బంజరు భూములు, క్షీణతకు గురి అయిన భూములు ఎక్కువగా ఉండటం
- పథకం క్రింద ఉన్న ప్రాంతం ఆధారపడదగిన సాగునీటి వనరులు క్రింద రాండకపోవుట
- భూమి ఉత్పాదక శక్తి, షెడ్యూల్డ్ కులాలు, తెగల నిష్పత్తి, ప్రజల భాగస్వామ్యం, పేదల యొక్క తారతమ్యము(నిష్పత్తి)

**టి.యం.కె. గాంధీ**
జె.ఆర్.పి, టి.ఎస్.ఐ.ఆర్.డి.



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో

# "బేర్‌ఫుట్ సాంకేతిక నిపుణుల వ్యవస్థ"

గత పన్నెండు సంవత్సరాలకు పైగా విజయవంతంగా నడుస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ఎన్నో కొత్త కొత్త సాంకేతిక ప్రయోగాలు,వినూత్నఆవిష్కరణలతో గత పథకాలకు భిన్నంగా, అప్రతిహతంగా కొనసాగుతున్నది. వాటిలో ముఖ్యంగా efms, e-muster, Geo tagging లాంటి సమాచార సాంకేతిక అంశాల వినియోగముతో ముందుకు సాగుతున్నది.

గ్రామ పంచాయితీలు పథకం అమలులో స్వయంగా పాల్గొని, గ్రామీణ ప్రాంతాల సుస్థిర అభివృద్ధి కోసం,పనుల గుర్తింపులో పథకము ప్రణాళికలలో, అమలులో, పర్యవేక్షణలో, ప్రజాతనిఖీలో పాల్గొని, ప్రజల అభీష్టం మేరకు వారి అవసరాలకు తగిన శాశ్వతమయిన మరియు నాణ్యమయిన ఆస్తులను నిర్మాణము చేసుకొనటమేకాక, ప్రజలకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడములో దోహదపడుతున్నాయి.

ప్రజామోదం పొందిన ఈ పథకము విజయవంతమవడానికి కారణము ప్రజల భాగస్వామ్యం. సమాచార సాంకేతిక అంశాల ప్రయోగము, పారదర్శకత మరియు జవాబుదారి తనము సామాజిక తనిఖీ లాంటి అంశాలే కీలకమని పేర్కొనవచ్చు.

**ఉపాధి హామీలో బేర్‌ఫుట్ సాంకేతికనిపుణుల సేవలు:**

- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో అమలులో మరో వినూత్న పరిచయం "బేర్‌ఫుట్ సాంకేతిక నిపుణుల సేవలు అందుబాటులోకి రావడం.
- మారు మూల గ్రామీణ ప్రాంతాలలో, పథకము అమలులో అర్హులయిన సాంకేతిక సిబ్బంది అందుబాటులో లేని సమస్య ఉత్పన్నమయినపుడు బేర్‌ఫుట్ సాంకేతిక నిపుణుల సేవలను ఉపయోగించుటకు, మరియు పథకము అమలులో పనుల నాణ్యత పరిశీలన, పర్యవేక్షణ, సాంకేతిక సేవల అవసర నిమిత్తం వీరి సేవలను వినియోగించుటకు వీలవుతుంది.
- పనులు విపరీతంగా జరుగుతున్నప్పుడు కొలతలు తీసుకోవడంలో జాప్యాన్ని నివారించడానికి సాంకేతిక అంశాలలో సుశిక్షితులయిన సిబ్బంది అందుబాటులో ఉండడానికి వీలుగా భారత ప్రభుత్వం, గ్రామీణాబివృద్ధి శాఖ "బేర్‌ఫుట్ సాంకేతిక నిపుణులు" అనే వ్యవస్థను ప్రవేశపెట్టింది.
- గ్రామీణ ఉపాధి హామీ కూలీ కుటుంబాలలోని చదువుకున్న వ్యక్తులను బేర్‌ఫుట్ సాంకేతిక నిపుణులుగా పనిచేయడానికి ఆసక్తి ఉండి,మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము మార్గదర్శక సూత్రాలకు లోబడి పనిచేయుటకు ఆసక్తివున్న అభ్యర్థుల నుండి ఎంపిక చేయడం జరుగుతుంది.
- తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ వారు ఉపాధి హామీ పథకము అమలులో మారుమూల ప్రాంతాలలో అర్హులయిన సాంకేతిక సిబ్బంది అందుబాటులో లేక సమస్య ఏర్పడినప్పుడు బేర్‌ఫుట్ సాంకేతిక నిపుణుల సేవలను ప్రోత్సహిస్తున్నారు.

- గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పనుల ద్వారా నాణ్యమయిన, దీర్ఘకాలిక, మన్నికయిన ఆస్తులు నిర్మించడానికి బేర్‌ఫుట్ సాంకేతిక నిపుణుల సేవలు తీసుకోవడానికి గ్రామీణాభివృద్ధి శాఖ సమయత్తంమవుతున్నది.
- ఉపాధి కూలీ కుటుంబంనుండి అర్హులైన చదువుకున్న యువతను గుర్తించి, అవసరమయిన సాంకేతిక శిక్షణ ఇచ్చిన తరువాత, కార్యక్రమ అమలు కోసం వీరిని నియమించడం జరుగుతుంది.
- అర్హులయిన బి.యఫ్.టిలకు తెలంగాణా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (TSIRD) లో 90 రోజుల శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది.
- ఈ శిక్షణా కార్యక్రమములో బి.యఫ్.టిలు వారి బాధ్యతలు తెలుసుకుంటారు. ఉపాధి హామీ పథకంలో అమలులో ఉన్న పనులకు సంబంధించిన లక్షణాల (స్పెసిఫికేషన్స్) గురించి అవగాహన పెంచుకుంటారు. గ్రామీణ మౌళిక సదుపాయాల కల్పనలోని సూచికల (పారామీటర్ల) గురించి తెలుసుకోవడంతో పాటు కమ్యునిటీ మొబిలైజేషన్, కమ్యునిటీతో, సంఘాలతో, ప్రజా ప్రతినిధులతో, సిబ్బందితో ఎలా సమన్వయం చేసుకోవాలి అనే విషయాల గురించి తెలుసుకుంటారు. సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన పెంచుకుంటారు. గ్రామ సభలగురించి, గ్రామసభలో చర్చించవలసిన అంశాలు, సమస్యలు, సమస్యల సాధన గురించి తెలుసుకోవడంతో పాటు, యం.జి.యన్.ఆర్. ఇ.జి.యస్ లోని ఇతర సిబ్బందితో కలిసి టీమ్ వర్క్‌గా పనిచేసే విధానం గురించి తెలుసుకుంటారు. శిక్షణలో తరగతి గది సెషన్లతో పాటు, ప్రాక్టీసు సెషన్లు, అభ్యాస సెషన్లు (Exercise Sessions), క్షేత్ర సందర్శన మరియు On Job Training మొదలగు పద్ధతుల ద్వారా శిక్షణ ఉంటుంది. జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ(యన్.ఐ.ఆర్.డి మరియు పి.ఆర్) లో శిక్షణ పొందిన మాస్టర్ శిక్షకుల చేత శిక్షణ ఇవ్వబడుతుంది.
- ఈ శిక్షణా కార్యక్రమాన్ని తెలంగాణా రాష్ట్ర గ్రామీణాబివృద్ధి సంస్థ (TSIRD) తో పాటు తెలంగాణా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ (CRD), జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయితీ రాజ్ సంస్థ (NIRD&PR),కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ (MoRD), భారత వ్యవసాయ నైపుణ్య కౌన్సిల్ (ASCI) మొదలగు సంస్థల పర్యవేక్షణలో జరుగుతుంది. శిక్షణానంతరము భారత వ్యవసాయ నైపుణ్య కౌన్సిల్ (ASCI) వారితో మూల్యాంకణము Assessment జరుగుతుంది. బి.యఫ్.టిలు భారత వ్యవసాయ నైపుణ్య కౌన్సిల్ (ASCI) వారు జరిపే Assessment పరీక్షలో ఉత్తీర్ణత సాధించాల్సి వుంటుంది.
- ఇట్టి పరిక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్ధులకు, సర్టిఫికేటుతో



పాటు,మన రాష్ట్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ వారు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము నియామక పత్రము ఇచ్చి, సంబంధిత జిల్లాలో వారిసేవలను ఉపయోగించుకోవడం జరుగుతుంది.

- ఇప్పటివరకు తెలంగాణా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (TSIRD) ద్వార 10 జిల్లాలలో 115 మంది అభ్యర్థులకు, **1.** అదిలాబాద్ 8, **2.** బద్రాద్రి కొత్తగూడెం 14, **3.** ఖమ్మం 29, **4.** మహబూబాబాద్ 12, **5.** కొమ్మరంభీం అసిఫాబాద్ 6, **6.** మంచిర్యాల 6, **7.** జోగులాంబ గద్వాల్ 4, **8.** నాగర్‌కర్నూల్ 7, **9.** వికారాబాద్ 5, **10.** వనపర్తి 24 (92 మంది పురుషులు, 23 మంది మహిళలకు) శిక్షణ ఇవ్వడం జరిగింది.
- బేర్‌ఫుట్ సాంకేతిక నిపుణుల (బి.యఫ్.టి) నియామకం తరువాత జిల్లాలలో పనుల నాణ్యతతో పాటు కూలీలకు కూలిగిట్టుబాటు అయ్యేవిధంగా మరియు గ్రామలలో శాశ్వతమైన ఆస్థులును ఏర్పాటుకు క్షేత్రస్థాయిలో కృషిచేస్తున్నారు.

**బి.యఫ్.టిల పాత్ర– బాధ్యతలు:**

- ఉపాధి కూలీలకు కూలీ రశీదులు పంచడం
- కార్యక్రమ అమలులో దీర్ఘకాలం మన్నే ఆస్తులు నిర్మించడంలో సాంకేతికంగా సహాయపడడం.
- సాంకేతిక సేవలు అందించడం.
- టీమ్ వర్క్ ద్వారా పనుల అమలులో టి.ఎ/జె.ఇ/ఇ.సి లకు సహాయ పడటం.
- రోజువారీ పనుల పర్యవేక్షణకు, సాధ్యమైనంత వరకు పని ప్రదేశంలో ఉండడం.
- పనుల అవకాశం, స్వభావం శ్రమ శక్తి సంఘాలకు శ్రమ మిత్రులకు, మేట్‌లకు, ప్రజలకు వివరించడం
- ప్రణాళికలు, అంచనాల తయారీలో టిఎ/జెఇ/ఇసి లకు సహకరించడం
- పని ప్రారంభానికి ముందు పనులకు మార్కింగ్ ఇవ్వడం
- చేపట్టిన పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం, పనులు ముగిసే వరకు రోజు వారి పర్యవేక్షణ చేయడం
- చేసిన పనులకు కొలతలు తీయడం, కొలతల పుస్తకంలో నమోదు చేయడం
- గ్రామ పంచాయితీ స్థాయి సాంకేతిక పుస్తకాలు నిర్వహించడం
- పనులను గ్రామ పంచాయితీ, శ్రమ శక్తి సంఘాలు, కమ్యునిటీని, శ్రమ మిత్రులను, సీనియర్ మేట్లను, ప్రజా ప్రతినిధులు, మరియు సంబంధిత సిబ్బంది ద్వారా గుర్తించడం
- భూమి వినియోగం, యాజమాన్యానికి సంబంధించిన మౌళిక సమాచారం సేకరించడం
- గ్రామ సభలలో పాల్గొనడం
- గ్రామ పంచాయితీ ద్వారా సంబంధించిన పనులకు అనుమతులు పొందటం,
- సర్వే నిర్వహించడంలో టిఎ/జెఇ/ఇసి లకు సహకరించడం మొదలగు బాధ్యతలు నిర్వహించవలసి యుండును.
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో ఎప్పటికప్పుడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే తాజా ఆదేశాలు, నూతన మార్పులు, విధి విధానాలు, మార్గదర్శక సూత్రాలు, సర్క్యులర్లు, సూచనలు తెలుసుకుంటూ, క్షేత్రస్థాయిలో అమలు పరచాలి.

**బి.యఫ్.టి లు కమ్యూనిటీతో మెలగ వలసిన విధానము:**

- కమ్యునిటీతో మమేకమవ్వాలి.
- స్థానిక ప్రజల ఆచార వ్యవహారాలు, వారి స్థానిక సంస్కృతీ సంప్రదాలను గౌరవించాలి.
- విసుగు, కోపం, అసహనం లేకుండా ఎల్లప్పుడూ నవ్వుతూ వుండాలి. వారు చెప్పేది సావధానంగా వినాలి.
- కమ్యునిటీ నుండి వారి అనుభవాల నుండి నేర్చుకోవాలి. కమ్యునిటీపై ఆధిపత్యం చెలాయించడం, ఆదేశాలు ఇవ్వడం చేయకూడదు. వారి అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలి.
- పని సమయంలో కూలీల పనికి ఆటంకం చేయరాదు.
- సాధ్యమైనంత వరకు కమ్యునిటీని, వారికి అనువైన సమయంలో, అనువైన ప్రదేశంలో మాత్రమే కలవాలి.
- కమ్యునిటీలోని అన్ని వర్గాలను (యస్.సి/యస్.టి /బి.సి ఇతరులు) కలుపుకుని పోవాలి.
- పేదలు, నిరుపేదలు, అణగారిన వర్గాలు, నిరాదరణకు గురైన వారు దివ్యాంగుల పట్ల గౌరవం కలిగి ఉండాలి.

**– కె. యాదయ్య**
(విభాగాధిపతి, సి.యన్.ఆర్.యమ్)
టిఎస్ఐఆర్‌డి

Published by: Pausumi Basu, IAS Chief Executive Officer, on behalf of TSIRD,Govt. of Telangana, Hyderabad.






కేరళ వరద బాధితుల సహాయార్థం టిఎస్ఐఆర్డిలో ఏర్పాటు చేసిన వస్తు సమీకరణ కేంద్రాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ శ్రీ రొనాల్డ్ రోస్ ఐఏఎస్, చిత్రంలో తయారైన “బ్యాక్ టు హోమ్” కిట్స్






కేరళ వరద బాధితుల సహాయార్థం టిఎస్ఐఆర్డిలో తయారవుతున్న “బ్యాక్ టు హోమ్” కిట్స్‌ను పర్యవేక్షిస్తున్న టిఎస్ఐఆర్డి ముఖ్యకార్యనిర్వహణాధికారి శ్రీమతి పౌసమి బసు, ఐఏఎస్




కేరళ వరద బాధితుల సహాయార్థం టిఎస్ఐఆర్డిలో తయారైన “బ్యాక్ టు హోమ్” కిట్స్‌ను లోడ్ చేయిస్తున్న దృశ్యం, పర్యవేక్షిస్తున్న టిఎస్ఐఆర్డి జాయింట్ డైరెక్టర్ శ్రీ బి. నరేంద్రనాథ్ రావు

Published on 15-09-2018 Sthanika Paalana RNI No.APTEL/27888/2009.



# వినాయక చవితి శుభాకాంక్షలు

తాజా సమాచారం కోసం www.tsird.gov.in

మరియు YouTube facebook /tsird